


visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com




శుక్రవారం | 26 జూలై 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 237


| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - శిశిర ఋతువు, ఆషాఢమాసం బహుళ పంచమి ఉ.5.56, తదుపరి షష్ఠి రా.3.27, ఉత్తరాభాద్ర రా. 7.05 వరకు వర్జ్యం ఉ.5.42 నుంచి 7.11 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.13 నుంచి 9.05 వరకు తిరిగి మ.12.32 నుంచి 1.24 వరకు





## అందరిపైనా
# కేసులే

● సభలో 80 శాతం మందిపై కేసులున్నాయి ● నాపై 17, పవన్ కళ్యాణ్‌పై 7 కేసులు పెట్టారు ● జగన్ దాష్టికానికి ఇవే నిదర్శనం ● నేర రహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చడమే కూటమి లక్ష్యం ● శాసనసభలో సీఎం చంద్రబాబు ప్రకటన ● శాంతిభద్రతలపై శ్వేతపత్రం విడుదల చేసిన చంద్రబాబు

జగన్ అక్రమార్జన కోసం కొలంబియా క్రిమినల్ పాబ్లో ఎస్కోబార్ లా వ్యవహరించాడని పోల్చిన చంద్రబాబు జీరో టాలరెన్స్ ఆన్ క్రైం అనేది తమ విధానమని ప్రకటించిన సీఎం రాష్ట్రంలో పూర్తిగా దెబ్బతిన్న శాంతి భద్రతలను మళ్లీ గాడిలో పెడతామని, నేర రహిత సమాజమే లక్ష్యంగా అడుగులు వేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఏ ప్రభుత్వమున్నా మొదట చేయాల్సింది ప్రజల ప్రాణాలు కాపాడి వారి ఆస్తులకు భరోసా ఇవ్వాలని, కానీ గడిచిన ఐదేళ్ల పాటు శాంతి భద్రతలను గాలికొదిలేశారని అన్నారు. శాసనసభలో గురువారం శాంతిభద్రతలపై శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ....దేశంలోనే ఏపీ పోలీసులకు ఒక ప్రత్యేకత్ ఉంది. సమైఖ్య రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా సమర్థవంతంగా నడిపించాం. ఒకప్పుడు రాయలసీమలో ఫ్యాక్షన్‌నిజం ఉండేది...ఫ్యాక్షన్‌ను అణచివేదయడానికి సమర్థవంతమైన అధికారులను నియమించాం. సీమలో ప్యాక్షన్ లేకుండా చేయాలన్న సంకల్పంతో పని చేశాం. రాజకీయంగా వేధిస్తున్నారన్న మాట కూడా రాకుండా ఉండేందుకు మొదట మా ఎమ్మెల్యేలను అరెస్టు చేసిన తర్వాత మిగతావారిని అరెస్టు చేశాం. తర్వాత ఆ ప్రాంతం అభివృద్ధి చెందడం ప్రారంభమైంది.

2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## బడ్జెట్‌పై రెండో రోజు చర్చల్లోనూ
# నినాదాల హోరు



● విపక్ష పార్టీల పాలిత రాష్ట్రాలకు అన్యాయం జరిగిందని ఆరోపణలు

● కేంద్రంపై ఇండియా కూటమి నిరసనలు

● రాజ్యసభలో విపక్ష ఎంపీల వాకౌట్

వివరాలు-6లో

# టీచరమ్మగా రాష్ట్రపతి



6 లో

● విద్యార్థులకు పాఠాలు బోధించిన ముర్ము ● విద్యార్థులతో ముచ్చటించిన రాష్ట్రపతి ● పర్యావరణం, నీటి ప్రాముఖ్యాన్ని తెలియజేసిన ముర్ము

## అంతా ఇంతే!




బాబు మద్దతు ఉంది కదా సార్ ఇక జాప్యం ఉండదేమో

## దస్త్రాలు తగలబెట్టిన
# కేసు విచారణ వేగవంతం

● కేసు పురోగతిపై మదనపల్లెలో ఏపీ సీఐడీ చీఫ్

● అసైన్డ్ భూముల వ్యవహారంపై సిసోదియా సమీక్ష

అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్కలెక్టర్ కార్యాలయ దహనం కేసులో దర్యాప్తు వేగంగా జరుగుతోంది. ఏపీ సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ గురువారం మదనపల్లెకు చేరుకున్నారు. సబ్ కలెక్టరేట్ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు. కేసు పురోగతిపై ఆయన సమీక్షించనున్నారు.



3 లో

## రైతుకు నష్టం జరగకుండా
# రైతు భరోసా



2 లో

● కౌలు రైతు చట్టం రద్దు ● వచ్చే ఏడాది నుంచి మంచి ఇన్సూరెన్స్ పథకం ● మంత్రి అచ్చెన్నాయుడు

## రాష్ట్ర క్యాబినెట్
# అత్యవసర భేటీ

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో కేబినెట్ సమావేశం ప్రారంభమైంది. పోలవరం ప్రాజెక్టులోని డయాఫ్రం వాల్ నిర్మాణంపై కేబినెట్లో చర్చించనున్నారు. కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణ ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలియజేయనుంది. కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం కోసం నీతి ఆయోగ్లో ఏపీ ప్రతిపాదించనుంది.



3 లో


● నీతి ఆయోగ్‌లో ప్రతిపాదనలపై చర్చ ● రేపు ఢిల్లీకి వెళ్లనున్న సీఎం చంద్రబాబు ● తాజాగా బడ్జెట్‌లో కేటాయింపులపై కేంద్రానికి అభినందనలు

# రైతుకు నష్టం జరగకుండా రైతు భరోసా

- కౌలురైతు చట్టం రద్దు
- వచ్చే ఏడాది నుంచి మంచి ఇన్సూరెన్స్ పథకం
- మంత్రి అచ్చెన్నాయుడు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రైతులకు నష్టం జరగకుండా రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. శాసన సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ... ప్రతీ రైతు భూమిని వెబ్ ల్యాండ్ లో పెడతామన్నారు. కైలు రైతు చట్టం గురించి కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. ప్రతీ రైతుకు రూ 20 వేలు ఇస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అమలు చేస్తామని చెప్పారు. వైఎస్ఆర్ రైతు భరోసా పేరును అన్నదాత సుఖీభవగా మార్చినట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో వెబ్ ల్యాండ్ పేరుతో రైతు భరోసా ఎగ్గొట్టారని.. కూటమి ప్రభుత్వం ప్రతి రైతు భూమిని వెబ్ ల్యాండ్‌లో పెడుతుందని, గత ప్రభుత్వంలో జరిగిన పొరపాట్లు జరగకుండా చేస్తామని చెప్పారు. ఇప్పుడున్న కౌలు రైతు చట్టాన్ని రద్దు చేస్తామని చెప్పారు.భీమా పథకం ఓసీ రైతులకు కూడా రైతు భరోసా ఇవ్వాలని ఎమ్మెల్సీ లక్ష్మణ రావు మండలిలో అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. కేవలం ఎస్సీ, ఎస్టీ, బీసీ కౌలు రైతులకు మాత్రమే రైతు భరోసా అందించారని ఎమ్మెల్సీ లక్ష్మణరావు చెప్పారు. 2019లో జగన్ చేసిన చేసిన చట్టాన్ని రద్దు చేసి 2016లో చేసిన చట్టాన్ని అమలు చేస్తామని పేర్కొన్నారు. ప్రతి కౌలు రైతుకు బ్యాంక్ రుణాలు,ప్రభుత్వ పరిహారం అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. వచ్చే ఏడాది రైతులకు ప్రభుత్వం మంచి ఇన్స్యూరెన్స్ పథకం అమలు చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.రైతులకు నష్టం లేకుండా ఈ ఏడాది వరకు పాత విధానంలో మాత్రమే ఇన్స్యూరెన్స్ అమలు చేస్తామన్నారు. కేంద్రం సాయంతో వచ్చే ఏడాది మంచి ఇన్స్యూరెన్స్ పథకం అమలు చేసి రైతులకు మరింత మేలు చేస్తామని హామీ ఇచ్చారు.దీనివల్ల ఖరీఫ్, రబీ సమయంలో కూడా రైతులు నష్టపోకుండా ఇన్స్యూరెన్స్ అందేలా చేస్తామన్నారు.



# అందరిపైనా కేసులే

- సభలో 80 శాతం మందిపై కేసులున్నాయి
- నాపై 17, పవన్ కళ్యాణ్‌పై 7 కేసులు పెట్టారు
- జగన్ దాష్టికానికి ఇవే నిదర్శనం
- నేర రహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చడమే కూటమి లక్ష్యం
- శాసనసభలో సీఎం చంద్రబాబు ప్రకటన
- శాంతిభద్రతలపై శ్వేతపత్రం విడుదల చేసిన చంద్రబాబు

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జగన్ అక్రమార్జన కోసం కొలంబియా క్రిమినల్ పాబ్లో ఎస్కోబార్ లా వ్యవహరించాడని పోల్చిన చంద్రబాబు జీరో టాలరెన్స్ ఆన్ క్రైం అనేది తమ విధానమని ప్రకటించిన సీఎం రాష్ట్రంలో పూర్తిగా దెబ్బతిన్న శాంతి భద్రతలను మళ్లీ గాడిలో పెడతామని, నేర రహిత సమాజమే లక్ష్యంగా అడుగులు వేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఏ ప్రభుత్వమున్నా మొదట చేయాల్సింది ప్రజల ప్రాణాలు కాపాడి వారి ఆస్తులకు భరోసా ఇవ్వాలని, కానీ గడిచిన ఐదేళ్ల పాటు శాంతి భద్రతలను గాలికొదిలేశారని అన్నారు. శాసనసభలో గురువారం శాంతిభద్రతలపై శ్వేతపత్రం విడుదల చేశారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ....దేశంలోనే ఏపీ పోలీసులకు ఒక ప్రత్యేకత్ ఉంది. సమైఖ్య రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా సమర్థవంతంగా నడిపించాం. ఒకప్పుడు రాయలసీమలో ఫ్యాక్షిజం ఉండేది...ఫ్యాక్షన్ ను అణచివేదయడానికి సమర్థవంతమైన అధికారులను నియమించాం. సీమలో ప్యాక్షన్ లేకుండా చేయాలన్న సంకల్పంతో పని చేశాం. రాజకీయంగా వేధిస్తున్నారన్న మాట కూడా రాకుండా ఉండేందుకు మొదట మా ఎమ్మెల్యేలను అరెస్టు చేసిన తర్వాత మిగతావారిని అరెస్టు చేశాం. తర్వాత ఆ ప్రాంతం అభివృాఎద్ధి చెందడం ప్రారంభమైంది. హైదరాబాద్ లో ఆరు నెలలు పాటు కర్ఫ్యూ ఉండేది. కనీసం నిత్యావ్ర్స వస్తువులు కూడా దొరకేవి కాదు. కానీ మత ఘర్షణలపై ఉక్కుపాదం మోపాం. తర్వాత పెట్టుబడులు వచ్చాయి..ఉపాధికి నెలవుగా మారింది. నక్సలిజాన్ని ఎదుర్కొనేందుకు సామాజిక, ఆర్థిక, రాజకీయ వ్యూహాలు రచించాం. నాపై బాంబు దాడి చేసినా భ్యపడలేదు. రౌడీ అనే పేరు వినబడటానికే భయపడేలా పీడీ యాక్ట్ పెట్టి అణచివేశాం. అని తెలిపారు.

**నాడు మేం తీసుకున్న చర్యలతో అదుపులో నేరాలు**

2014-19 మధ్య శాంతి భద్రతలను కాపాడటం కోసం తీసుకున్న చర్యల వల్ల హత్యలు 15 శాతం, అల్లర్లు 51 శాతం, కిడ్నాప్ లు 16 శాత తగ్గాయి. దాడులు 20 శాతం, వేధింపులు 11 శాతం, దోపిడీలు 25 శాతం తగ్గించాం. ప్రభుత్వ చర్యలతో ప్రజల భద్రతను పెంచడంతో ప్రతి ఒక్కరిలో నమ్మకం వచ్చింది. ఇవి సాధించడానికి సాంకేతికతను ఉపయోగించాం. విభజన తర్వాత మోడల్ డీజీపీ ఆఫీసును నిర్మించాం. రాష్ట్రంలో 14,770 ఆటోమేటిక్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశాం. పోలీసులకు బాడీ ఓర్న్ కెమెరాలు అమర్చి దూషణలు, పరుషంగా ఎవరు మాట్లాడినా చర్యలు తీసుకున్నాం. ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగలు పడితే వాటినుండి అలెర్ట్ చేయడానికి కెమెరాలు ఏర్పాటు చేశాం. ఆటోమేటిక్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ విధానాన్ని తీసుకొచ్చి నేరాలు తగ్గించాం. కానీ 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వం చీకటి పాలనను తలపించింది. ఎమర్జెన్సీలో కూడా లేనంతగా అందరినీ ఇబ్బందులు పెట్టారు. ప్రజాస్వామ్య వునాదులపై దాడులు చేశారు. శాసన వ్యవస్థ, కార్య నిర్వహణ వ్యవస్థ, న్యాయ వ్యవస్థనూ, మీడియాపైనా దాడులు చేశారు. ఇదే సభలో గత ప్రభుత్వంలో దూషణలు చేయడంతో పాటు సభ్యులపై దాడులకు పాల్పడ్డారు. నన్ను కూడా అవమానించడంతో సభ నుండి నిష్క్రమించి గౌరవ సభగా మార్చిన తర్వాతే వస్తానని చెప్పాను. అందుకే మళ్లీ గౌరవసభకు ముఖ్యమంత్రిగా వచ్చా. మండలికి 3 రాజధానుల బిల్లు పంపినప్పుడు ఛైర్మన్ పై మాటల దాడి చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు. ప్రభుత్వ కక్షసాధింపులకు పోలీసులను ఆయుధంగా మార్చుకున్నారు. వైసీపీ నేతలతో కుమ్మక్కైన వారికి నిబంధనలకు విరుద్ధంగా పోస్టింగులు ఇచ్చారు. వైసీపీ నేతల అక్రమాలకు సహకరించని వారిని సుధీర్ఘకాలం వీఆర్ కు పంపారు. వారి దుర్మార్గాలపై విభేదిస్తే పోస్టింగులు ఇవ్వకుండా వేధించారు. ఐదేళ్లపాటు వీఆర్ లో ఉన్న కొందరు అధికారులను గత ప్రభుత్వంలో మనం చూశాం. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థను విధ్వంసం చేశారు. అని సీఎం అన్నారు.

**ఒక్క కేసు కూడా లేని నాపై కక్షతో 17 కేసులు పెట్టారు**

ప్రజాస్వామ్యానికి వునాది రాజకీయ పార్టీలు, నాయకులు. చిన్న పార్టీని కూడా విమర్శించాలన్నా, చిన్న నాయకుడిపై దాడి చేయాలన్నా గతంలో భయపడేవారు. గత ఐదేళ్లలో నాపై 17 కేసులు పెట్టారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజల కోసం బాబ్లీ ప్రాజెక్టు వద్ద ఆందోళన చేయడానికి వెళ్లినప్పుడు తప్ప నాపై ఒక్క కేసు కూడా లేదు. అలాంటిది 2019లో అధికారంలోకి రాగానే నా ఇంటిపై డ్రోన్ ఎగురవేశారు. ఛలో ఆత్మకూరుకు పిలువునిస్తే ఇంటిగేటుకు తాళ్లు కట్టారు. పవన్ కల్యాణ్ పై 7 కేసులు పెట్టారు. నోటీసులు ఇచ్చి విశాఖపట్నం నుండి బలవంతంగా పంపేశారు. నన్ను అరెస్టు చేసిన సమమంలో రాష్ట్రానికి వస్తుంటే రానివ్వకుండా సరిహద్దులో అడ్డుకున్నారు. దీంతో ఆయన రోడ్డుపైనే పడుకుని నిరసన తెలిపారు. మాచర్లలో టీడీపీ అభ్యర్థులను నామినేషన్ వేయ్యినివ్వకుండా ఇబ్బందులు పెడుతుంటే బోండా ఉమా, బుద్ధా వెంకన్న వెళ్లారు...వారిపై దాడి చేస్తే తప్పించుకుని వచ్చారు. యువగళం పాదయాత్రలో లోకేష్ కు మైకు ఇవ్వకుండా, బెంచి ఎక్కనివ్వకుండా ఇబ్బందులు పెట్టారు. పాదయాత్ర సాగనివ్వకుండా ఉండేందుకు రాజమండ్రి వద్ద గోదావరి బ్రిడ్జి మూసేశారు. పల్లా శ్రీనివాస్ రావుకు చెందిన బిల్డింగును అక్రమంగా కూల్చేశారు. అందుకే ప్రజలు ఆదరించి పల్లా శ్రీనివాసరావుకు 95 వేల మెజారిటీ ఇచ్చారు. వ్యాపారాన్ని దెబ్బతీయడానికి ఆదిరెడ్డి అప్పారావు, శ్రీనివాస్ ల్ను అరెస్టు చేశారు. ధూళిపాళ్ల నరేంద్రపై కేసులు పెట్టి జైల్లో పెట్టారు. ప్రభుత్వ అధికారులపై దాడులు చేశారని కూన రవికుమార్ పై కేసులు పెట్టారు. గౌతు శిరీష, పంచుమర్తి అనురాధపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టారు. అని సీఎం అన్నారు.

**పల్నాడు పులి కోడెలను వేధించి ప్రాణాలు తీశారు**

పల్నాడు పులిగా పిలుచుకునే కోడెల శివప్రసాదరావుపై 18 కేసులు పెట్టి వేధించారు. ప్రభుత్వ ఫర్నిచర్ తిరిగి ఇవ్వలేదని కేసులు పెట్టారు. ఈ మాజీ సీఎంను నేను అడుగుతున్నా....నీ ఇంట్లో ఇప్పుడు కూడా ప్రభుత్వ ఫర్నిచర్ ఉంది కదా...దానికి ఏం సమాధానం చెప్తావు.? కనీస సంప్రదాయం పాటించకుండా కేసులుపై కేసుల పెట్టి వేధించడంవ్ల అవమానంతో కోడెల ఆత్మహత్య చేసుకున్నారు. దళిత మహిళ అత్యాచారానికి గురై హత్యగావించబడితే వంగలవూడి అనిత, ఎంఎస్ రాజు వులివెందుల వెళ్లి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తే వారిపైనా అట్రాసిటీ కేసు పెట్టారు. అయ్యన్నపాత్రడుపైనా రేప్ కేసు పెట్టారు. అక్రమ మైనింగ్ పై ప్రశ్నించినందుకు దేవినేని ఉమాపై కేసులు పెట్టారు. రామతీర్థంలో రాముడి తల తీశారు... దాన్ని ప్రశ్నించినందుకు అశోక్ గజపతిరాజుపై కేసులు పెట్టారు. పైల్స్ ఆపరేషన్ చేయించుకున్న అచ్చెన్నాయుడుని 600 కి.మీ తిప్పి జైల్లో పెట్టారు. ప్రశ్నాపత్రం లీక్ అంటూ అపోహలు సృాఎష్టించి మంత్రి నారాయణపైనా కేసులు పెట్టి వేధించారు. రఘురామకృాఎష్ణంరాజును అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారు. లాకప్ లో దారుణంగా కొట్టి, ఆ వీడియోలు చూసి పైశాచిక ఆనందం పొందారు. ఒక ఎంపీని ఐదేళ్ల పాటు నియోజకవర్గానికి వెళ్లకుండా చేశారు. పీఎం పాల్గొనే సభకు రైలులో వెళ్తుంటే రఘురామకృాఎష్ణంరాజు ప్రయాణించే భోగీని కూడా పెట్రోలు పోసి తగలబెట్టాలని చూశారు. పట్టాభి కాళ్లపై కొట్టారు, మాచర్లలో జూలకంటి బ్రహ్మారెడ్డి ఇంటిపై దాడి చేసి ఇల్లు తగలబెట్టి ఆయనపైనే కేసులు పెట్టారు. నా ఇంటిపైకి దాడి చేయడానికి జోగి రమేష్ వచ్చాడు. పార్టీ శ్రేణులు ప్రశ్నిస్తే నా ఇంటికి అపాయింట్మెంట్ కోసం వచ్చానని చెప్పాడు. వుంగనూరుకు చెందిన రామచంద్రయాదవ్ ఇంటిపై పెద్దిరెడ్డి మనుషులు దాడి చేసి విధ్వంసం సృాఎష్టించి ఆయ్న కార్లు అన్నీ పగలగొట్టారు. విజయవాడలో టీడీపీ నేత గాంధీపై దాడి చేసి కన్ను పోగొట్టారు. అమరావతిలో నాపై రాళ్లు, కర్రలతో దాడి చేశారు...ప్రజాస్వామ్య దేశంలో భావప్రకటన స్వేచ్ఛ హక్కు ప్రకారం నిరసన తెలిపే హక్కు ఉందని నాటి డీజీపీ గౌతమ్ సవాంగ్ అన్నారు. మంగళగిరి, గన్నవరం టీడీపీ కార్యాల్యాల్పైన, టెక్కలిలో జనసేన కార్యాలయంపైనా దాడి చేశారు. పార్టీ కార్యాలయాలపై దాడులు చేసే సంస్కృా ఎతికి గత ఐదేళ్లలో శ్రీకారం చుట్టారు. అని సీఎం అన్నారు.

**టీడీపీ కార్యకర్తలను ఊచకోత కోశారు**

తోట చంద్రయ్యను పట్టపగలే అందరూ చూస్తుండగానే పీక కోసి చంపారు. జై జగన్ అంటే వదిలేస్తామని చెప్తే జై చంద్రబాబు, జై తెలుగుదేశం అని ప్రాణాలు వదిలాడు తప్ప రాజీపడలేదు. కంచర్ల జాలయ్య, నందం సుబ్బయ్యను నరికి చంపారు. పల్నాడులో వెంకటలక్ష్మి, శేషగిరిరావు, మాణిక్యం అనే వ్యక్తులపై మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి దాడులు చేశారు. వినుకొండలో వాళ్ల పార్టీకి సంబంధించిన ఇద్దరు కార్యకర్తలు గంజాయి మత్తులో కొట్టుకుని చనిపోయారని వాళ్ల మాజీ ఎమ్మెల్యేనే చెప్పారు. కానీ దానిపై జగన్ ఢిల్లీ వెళ్లి ధర్నాలు చేశారు. టీడీపీ కార్యకర్తలను అంతమందిని హత్య చేస్తే ఏనాడైనా సమీక్ష చేసిన సందర్భాలు ఉన్నాయా.? శాంతి భద్రతలు కాపాడటం మా ప్రభుత్వ బాధ్యత. అని సీఎం హామీ ఇచ్చారు.

**టీడీపీ, జనసేన, బీజేపీ నేతలపై తప్పుడు కేసులు**

నాడు మేం ప్రతిపక్షంలో ఉన్న సమయంలో మా కార్యకలాపాలను అణచివేయడానికి జీవో-1 తీసుకొచ్చారు. ఇంట్లో నుండి బయటకు రాకుండా గృాఎహ నిర్భంధం చేశారు. టీడీపీ నేతలపై 591 కేసులు పెట్టి 162 మంది నేతలను అరెస్టు చేశారు. 1,969 కేసులను పార్టీ శ్రేణులపై పెట్టి 2,370 మంది శ్రేణులను అరెస్ట్ చేశారు. పార్టీ నేతలు, శ్రేణులపై 2560 కేసులు పెట్టారు. జనసేన నేతలపై 24 కేసులు, పార్టీ శ్రేణులపై 181 కేసులు పెట్టి 71 మందిని అరెస్టు చేశారు. బీజేపీకి చెందిన 16 మంది నేతలపై కేసులు, శ్రేణులపై 57 కేసులు పెట్టి 31 మందిని అరెస్టు చేశారు. సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, అన్ని పార్టీల వారిపై కేసులు పెట్టారు. అని సీఎం వివరించారు.

**టీడీపీ శ్రేణులపై అక్రమ కేసులు...వేధింపులు**

టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డిపై అత్యధికంగా 66 కేసులు పెట్టి 46 సార్లు అరెస్టు చేశారు. చింతమనేని ప్రభాకర్ పై 45 కేసులు పెట్టి 15 సార్లు అరెస్టు చేశారు. వులివర్తి నానిపై కేసులు పెట్టి జైల్లో పెట్టారు. ఇలా సుమారు 53 మంది నేతలపై అక్రమంగా కేసులు పెట్టి వేధించారు. పవన్ కల్యాణ్ పైనా 7 కేసులు పెట్టారు. మంత్రి నారాయణ అల్లుడు, కూతురు, భార్యపైనా కేసులు పెట్టి విచారణ పేరుతో వేధించారు. ఆఖరికి ఆయన చెల్లెలిపైనా కేసులు పెట్టారు. రాజకీయ పోరాటం చేసిన వారందరిపై కేసులు పెట్టారు... గ్త వ్రభుత్వంలో అక్లమ కేసుల్కు గురైన వారంద్రీ వ్ష ఇప్పుడు అసెంబ్లీకి పంపించారు. రాష్ట్రంలో ఎవరూ వ్యాపారాలు చేయడానికి, మాట్లాడానికి అవకాశం లేకుండా చేశారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది...అవినీతితో వాటిని పట్టించుకోలేదు. దీంతో వాటిని సందర్శించేందుకు పర్యటన చేపట్టా. అంగళ్లులో ఒక ప్రాజెక్టును పూర్తి చేయకుండా అవినీతికి పాల్పడ్డారు. దాన్ని సందర్శించడానికి వెళ్తే మాపై కర్రలు, రాళ్లతో దాడి చేసి మాపైనే కేసులు పెట్టారు. వుంగనూరులో 7, అంగళ్లులో 6 కేసులతో 490 మందిపై కేసులు పెట్టారు. ఇతరులు అని పెట్టి ఇష్టం వచ్చిన వారిని అరెస్టు చేశారు. ఆ రెండు నియోజకవర్గాల్లో వందలాది మందిపై కేసులు పెట్టి జైలుకు పంపారు. అని సీఎం బాధను వ్యక్తం చేశారు.

**ఉద్యోగులపై పెట్టిన అక్రమ కేసులు మాఫీ చేస్తాం**

కరోనా సమయంలో మాస్క్ అడిగిన డాక్టర్ సుధాకర్ ను పిచ్చివాడిగా ముద్రవేసి చంపేశారు. మాజీ జడ్జి రామకృాఎష్ణను ఇబ్బందిపెట్టారు...సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుకు పోస్టింగ్ ఇవ్వకుండా ప్దీ విరమణ చేసే రోజున ఉద్యోగంలో చేర్చుకున్నారు. బకాయిలు అడిగిన కానిస్టేబుల్ ను ఉద్యోగం నుండి తొలగించారు. సీపీఎస్ రద్దు కోసం పోరాడిన 4 వేల మందిపైన్ కేసు పెట్టారు. ఉద్యోగులపైన్ గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు అన్నీ సమీక్ష జ్రిపి ఆ కేసుల్ను మాఫీ చేస్తాం. టీచర్లను బ్రాందీ షాపుల దగ్గర కాపలా పెట్టడమేకాకుండా వాళ్ల చేత చిమ్మ్క టాయిలెట్లు కూడా కడిగించారు. అని సీఎం గుర్తు చేశారు.

**న్యాయమూర్తులనూ వదల్లేదు**

ప్రభుత్వ అప్రజాస్వామిక వైఖ్రిని ప్రశ్నించినందుకు హైకోర్టు న్యాయమూర్తులపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. పోస్టులు పెట్టిన వారిని శిక్షించేందుకు సీబీఐ విచారణకు ఆదేశాలు ఇచ్చినా కేసు ముందుకు సాగ్నివ్వేదు. మీడియాపైనా ఆంక్షలు పెట్టి మీడియా సిబ్బందిపైనా కేసులు పెట్టారు. రామోజీరావుపై సీఐడీ కేసులు పెట్టి హెలికాప్టర్ లో ఎత్తుకెళ్లాలని చూశారు. కానీ ఆయన ధర్మంగా పోరాడారు. అనేక ప్రభుత్వాలను రామోజీరావు విమర్శించి, ప్రశ్నించారు. నన్ను కూడా ప్రశ్నించి, విమర్శలు చేశారు..కానీ ఏనాడూ మేము దాడులకు ఉపక్రమించలేదు. టీవీ5, ఏబీఎన్ ప్రతినిధులపైనా కేసులు పెట్టారు. చరిత్రలో మొదటి సారిగా ఈనాడు కార్యాలయంపై పాణ్యంలో దాడులు చేశారు. రంగనాయకమ్మ అనే వృా ఎద్ధురాలు ఎల్జీ పాలిమర్స్ ఘటనపై పోస్టు పెట్టినందుకు కేసు పెట్టారు. ఆస్తులపై దాడి చేయడంతో ఆమె వాటిని అమ్ముకుని హైదరాబాద్ వెళ్లారు. ఎన్నో ఏళ్లుగా నడుపకున్న హోటలో ను మళ్లీ ఆమెకే ఇప్పించాం. తన సమస్యను చెప్పుకోనివ్వకుండా ఆరుద్ర అనే మహిళను వేధించారు...మన ప్రభుత్వం రాగానే ఆమెను ఆర్థికంగా ఆదుకున్నాం. సోష్ల్ మీడియాలో చురుగ్గా ఉండే 2,950 మందిపైన అక్మ్ర కేసులు పెట్టారు. ఎస్సీ, ఎస్టీలపైనా దాడులు చేశారు. చీరాలలో కిరణ్ అనే యువకుడు మాస్క్ పెట్టుకోలేదని కొట్టి చంపారు. రాజానగరంలో ఇసుక తవ్వకాలపై ప్రశ్నించినందుకు శిరోముండనం చేశారు. గురజాలకు చెందిన దోమతోటి విక్రమ్ అనే వ్యక్తిని హైదరాబాద్ నుండి పిలిచి మరీ చంపారు. మద్యంపై ప్రశ్నించిన వుంగనూరు యువకుడు ఓంప్రతాప్ ను చంపి ఆత్మహత్యగా చిత్రీకరించారు. దళిత డ్రైవర్ ను చంపి డోర్ డెలివరీ చేసిన అనంతబాబునైతే, ఆయ్న జైలు నుండి విడుదల కాగానే ఊరేగించారు. తన అక్కను వేధిస్తున్నారని అడిగిన అమర్నాథ్ గౌడ్ అనే బాలుడుని పెట్రోలు పోసి చంపేశారు...ఈ ఘటనలన్నింటిపై నాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. అని సీఎం అన్నారు.

**లేని దిశ చట్టంతో భ్రమలు**

కోనసీమ జిల్లాలో 12 ఏళ్ల బాలికపైన ఐదుగురు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. శ్రీకాకుళం జిల్లాలో 8 ఏళ్ల బాలికపై అత్యాచారం చేశారు. విజయవాడలో యువతిని 11 కత్తిపోట్లు పొడిచి చంపారు. మాజీ సీఎం ఇంటి సమీపంలోని సీతానగరంలో యువతిపై అత్యాచారం జరిగితే కనీసం స్పందించలేదు. దిశ చట్టం అంటూ లేని చట్టాన్ని ఉన్నట్లు ప్రచారం చేశారు. దిశ చట్టంలో లోపాలున్నాయని కేంద్రం తిరిగి పంపితే, ఇక ఆ త్రావత మళ్లీ దాని గురించి పట్టించుకోలేదు. లేని చట్టం పేరుతో పోలీస్ స్టేషన్లు పెట్టి యాప్ డౌన్లోడ్ చేయించారు. ఆడబిడ్డలపై అత్యాచారం చేస్తే దిశ చట్ట ప్రకారం ఉరిశిక్ష వేస్తామని చెప్పిన వ్యక్తి ఒక్కరికైనా వేశారా.? అని సీఎం చంద్రబాబు నిలదీశారు.

**ఐదేళ్ల పాటు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల్పై దమనకాండ**

ఐదేళ్లలో ఎస్సీ, ఎస్టీల్పై ఇష్టానుసారంగా దాడులకు తెగబడ్డారు. ఎస్సీలు 192 మంది, ఎస్టీలు 58 మంది హత్యకు గురయ్యారు. ఐదేళ్లలో 2,027 మంది మహిళలు హత్యకు గురయ్యారు. 30 వేల మంది మహిళలు అదృా ఎశ్యమ్యార్ని ప్ష క్యాణ్ ఎన్నోసార్లు చెప్పారు. మైనార్టీల్పైనా దాడులకు పాల్పడ్డారు. అబ్దుల్ సలాం కుటుంబ ఘటన కంటే ఘోరమైన సంఘటన రాష్ట్రంలో మరొకటి ఉంటుందా. దొంగతనం నెపం వేసి వేధించడంతో కుటుంబం అంతా రైలు పట్టాలపై పడుకుని ఆత్మహత్య చేసుకుంది. నరసరావుపేటలో వక్ఫ్ ఆస్తులు కాపాడాలని కోరిన ఇబ్రహీంను నడిరోడ్డుపై చంపారు. పలమనేరులో మిస్బా అనే 10వ తరగతి విద్యార్థిని బాగా చదువుతుంది. వైసీపీ నేత కూతురు కంటే చదువులో ముందంజలో ఉందని వేధించడంతో ఆత్మహత్య చేసుకుంది. మైనారిటీ ఆడబిడ్డ కష్టపడి చదువుకోవడానికి కూడా స్వేచ్ఛలేకుండా చేశారు. అమరావతి రైతుల ఆందోళనలను అణ్చివేశారు. అమ్రావ్తి రైతుల్లో 269 మందిపైన క్రిమిన్ల్ కేసులు పెట్టారు, 2,525 మంది రైతుల్ను అరెస్టు చేశారు. న్యాయస్థానం-దేవస్థానం కార్యక్రమంతో తిరుపతికి పాదయాత్రకు వెళ్తే అడ్డంకులు సృాఎష్టించి చిమ్మ్క రైతులు తినే అన్నంలో కూడా ఇసుక పోశారు. అర్సవెల్లికి పాదయాత్రగా వెళ్తుంటే అడ్డుకుని వెనక్కి పంపారు. మహిళలు స్నానాలు చేసే గదులపైన్ డ్రోన్ లు ఎగురవేశారు. అని వివరించారు.

**జగన్ పర్యటనకు వస్తే ప్రజలు, పర్యావరణానికి నరకం**

జగన్ జిల్లా పర్యటనకు వస్తే ప్రజలు, పర్యావరణానికి నరకం కనబడేది. పరదాలు కట్టడం చెట్లు నరకడం, గృాఎహ నిర్భంధాలు చేశారు. ఆడపిల్లలు నల్ల చున్నీలు వేసుకుని జగన్ సభకు వెళ్తే వారి చున్నీలు తొలగించారు. వీధుల్లో భారీకేడ్లు కట్టి షాపులన్నీ మూసేయించేవారు. మనం ప్రజలకు సేవకులుగా ఉందాం...పెత్తందారులం కాదు. మనం ఎంత సింపుల్ గా ఉంటే అంత ఆదరిస్తారు. మీ అందర్నీ కోరుతున్నా...చిన్న చెడ్డపేరు రాకుండా చూడాలి. దేవాలయాలపై రహస్య అజెండాతో దాడులు చేశారు. అంతర్వేదిలో లక్ష్మీ నరసింహస్వామి రథాన్ని తగలబెట్టారు. విజయవాడ దుర్గమ్మ గుడిలో వెండి సింహాలు మాయం చేశారు. రామతీర్థంలో రాముడి తల నరికారు. మంత్రాలయంలో నరసింహస్వామి తల ధ్వంసం చేశారు. దేవాలయాలకు, మసీదులు, చర్చిలకు అపవాదు రాకుండా చూసుకునే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది. అని సీఎం హామీ ఇచ్చారు.

**స్థానిక సంస్థల ఎన్నికల్లో హింసతో ఏకగ్రీవం**

ఎన్నికల్లో అక్రమాలు, హింస, దాడులకు పాల్పడ్డారు. తిరుపతి ఎంపీ ఉప ఎన్నికల్లో నకిలీ గుర్తింపు కార్డులు సృాఎష్టించారు. స్థానిక సంస్థల్లో అన్నింటినీ ఏకగ్రీవం చేసుకోవాలని చూశారు. గ్రామ పంచాయతీలను ఎప్పుడూ లేని విధంగా 2,179 ఏకగ్రీవం చేసుకున్నారు. మున్సిపల్ వార్డులు 577 ను, ఎంపీటీసీలు 2,333, జడ్పీటీసీలు 122 ఏకగ్రీవం చేసుకున్నారు. అన్ని చోట్ల ఇష్టానుసారంగా ఓట్లు గుద్దుకున్నారు. అందుకే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేయకుండా బహిష్కరించాం. నా రాజకీయ జీవితంలో ఇలాంటి నిర్ణయం ఎప్పుడూ తీసుకోలేదు. అని సీఎం అన్నారు.

**వివేకా హత్యలో ఊహకందని డ్రామాలు**

వివేకానందరెడ్డిని 2019 ఎన్నికల ముందు దారుణంగా హత్య చేశారు. మొదట సాక్షిలో గుండెపోటు అని ప్రచారం చేశారు. ఎంపీ అవినాష్ రెడ్డి పోలీసులకు సమాచారం ఇవ్వకుండా భారతి తండ్రి గంగిరెడ్డి ఆసుపత్రి నుండి సిబ్బందిని తీసుకొచ్చి రక్తం శుభ్రం చేసి శవానికి కుట్లు వేశారు. వులివెందులకు జగన్ సాయంత్రం వరకూ రాలేదు. ఎన్నికల సమయంలో కేసు వివరాలు బయటకు వెల్లడించొద్దని కోర్టు గ్యాగ్ ఆర్డర్ తెచ్చుకున్నారు. అధికారంలోకి రాగానే సీబీఐ విచారణ వద్దని కోర్టులో వేసిన పిటిషన్ ను వెనక్కి తీసుకున్నారు. విచారణ చేసే సీబీఐ అధికారిపైన కేసులు పెట్టారు. ఎంపీ అవినాష్ రెడ్డిని అరెస్టు చేయడానికి సీబీఐ అధికారులు కర్నూలుకు వస్తే శాంతి భద్రతలు దెబ్బతింటాయని అడ్డుకున్నారు. సొంత బాబాయి కేసులోనే ఇలా జరిగిందంటే సామాన్యులు పరిస్థితి ఏంటి. 2019 ఎన్నికల ముందు కోడికత్తి డ్రామా ఆడారు...మొన్నటి ఎన్నికల ముందు గులకరాయి డ్రామా ఆడారు. ఏదో ఒకటి చేయించుకుని సానుభూతితో అధికారంలోకి రావాలని చూశాడన్న అనుమానం కూడా నాకు వచ్చింది. దుర్మార్గులు ఆడే డ్రామాలకు ప్రజాస్వామ్యం బలైపోతుంది. ఏమీ తెలియని కుర్రాడిని కేసులు పెట్టి వేధించారు. అని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు.

**గత ప్రభుత్వంలో విచ్చలవిడిగా గంజాయి**

దేశంలో ఎక్కడ గంజాయి దొరికినా మూలాలు ఏపీలోనే ఉన్నాయి. ఏ మారుమూల గ్రామానికి వెళ్లినా గంజాయి దొరుకుతోంది. ఏదైనా కంట్రోల్ చేయొచ్చు కానీ...డ్రగ్స్ కు అలవాటు పడ్డవారిని గాడిన పెట్టడం చాలా కష్టం. గత ప్రభుత్వం ఒక్కసారైనా దీనిపై సమీక్ష చేసిందా. గంజాయిపై ఇప్పటికే కమిటీ వేశాం. గంజాయి రహిత రాష్ట్రంగా ఏపీని తయారు చేస్తాం. గంజాయి సాగు చేసే వారిని కోరుతున్నా...మీ ఆదాయం కోసం గంజాయి పండించి సమాజానికి నష్టం చేయొద్దు. గంజాయి, డ్రగ్స్ పై సదస్సులు పెట్టి ప్రజల్లో అవగాహన తీసుకొస్తాం. అని సీఎం అన్నారు.

**నేరస్తుడే ముఖ్యమంత్రిగా ఉంటే ఏం జరుగుతుందో గత ఐదేళ్లు చూశాం**

గతంలో నేరస్తులను రాజకీయ పార్టీలు, నేతలు సపోర్టు చేయాలంటే భయపడేవారు. కానీ నేరస్తుడే పార్టీ అధినేతగా ఉంటే, ఆ నేరస్తుడే ముఖ్యమంత్రి అయితే ఏం జరుగుతుందో గత ఐదేళ్లు అదే జరిగింది. మాఫియాను పెంచి పోషించారు. చరిత్రలో జగన్ లాంటి నాయకుడ్ని చూశారా.? నా జీవితంలో ఎక్కడా జగన్ లాంటి వ్యక్తిని చూడలేదు. చరిత్రలో పాబ్లో ఎస్కోబార్ అనే వ్యక్తి కొలంబియన్ డ్రగ్ లార్డ్. ఇతను నార్కో టెర్రరిస్ట్...ఇతను కూడా రాజకీయ నాయకుడు అయ్యారు. డ్రగ్స్ అమ్మడానికి ఏకంగా కారిడాన్ ఏర్పాటు చేశాడు. డ్రగ్స్ విక్రయించి 30 బిలియన్ డాలర్లు సంపాదించాడు. 1976లో ఎస్కోబార్ అరెస్టైనా 1980లో అత్యంత ధనవంతుడు అయ్యాడు. 1982లో కొలంబియా పార్లమెంట్ కు ఎంపీగా వెళ్లాడు. అమెరికా అరెస్టు చేయాలని చూస్తే నాటి కొలంబియా ప్రెసిడెంట్ తో మాట్లాడుకుని సొంత జైలు ఏర్పాటు చేసుకుని అక్కడే ఉంటానని తప్పించుని పోయాడు. తర్వాత లా మినిస్టర్ ను చంపేశాడు. 1985లో సుప్రీం కోర్టుపై దాడి చేసి 11 మంది జడ్జిలను తగలబెట్టారు. ఆ తర్వాత ఎన్నో దురాగతాల్కు పాల్పడ్డారు. అంబానీ, టాటా కంటె ఎక్కువ డబ్బులు సంపాదించాలనేది జగన్ కోరిక. రాజకీయాలు ప్రజాస్వామ్యయుతంగా, నీతిగా చేయాలి. నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం వికసిత్ భారత్- 2047 విజన్ ప్రకారం నెంబర్ -1 లేదా నెంబర్ 2 గా ఉంటుంది. అని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

**నేను శాశ్వతం కాదు...రాష్ట్రం శాశ్వతం**

నేను ముఖ్యం కాదు...ప్రజలు ముఖ్యం...నేను శాశ్వతం కాదు...రాష్ట్రం శాశ్వతం. న్నూ, మిమ్మల్నీ ఇబ్బంది పెట్టారు. జగన్ లాంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉండటానికి అనర్హులు. పోలీసు శాఖలో మార్పు తీసుకొస్తాం. కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన కల్పిస్తాం. అత్యాధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటాం. గంజాయి, మాదకద్రవ్యాలపై ప్రజల్లో అవగాహన తీసుకొస్తాం. నేరస్థుల్లో భయం రావాలి. శాంతి భద్రతలు పరిరక్షించడం ఎంత ముఖ్యమో వివరిస్తాం. మదనపల్లిలో 2 వేల ఫైళ్లు తగలెబెట్టారు. వాళ్లు చేసిన ఘోరాల నుండి తప్పించుకోవడానికి తప్పుడు పనులు చేస్తున్నారు. తన, మన అనే బేధం లేకుండా శాంతి భద్రతలు కాపాడతాం. చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలి. అని సీఎం చంద్రబాబు అన్నారు.

## అమరావతికి ఇచ్చే ఆర్థిక సాయం
# మొత్తాన్ని గ్రాంట్‌గా మార్చాలి


- పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయాలి
- పోలవరం రుణ భారాన్ని రాష్ట్రంపై మోపటం దుర్మార్గం
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం ఇచ్చే ఆర్థిక సాయం మొత్తాన్ని గ్రాంట్గా మార్చాలని, పోలవరం నిర్వాసితులకు వూర్తి స్థాయిలో న్యాయం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృాష్ణ గురువారం ఒక ప్రకటనలో కేంద్రాన్ని కోరారు. రాష్ట్ర విభజనతో ఆర్థిక ఇబ్బందులు, రాజకీయ కారణాలతో అభివృాఎద్ధికి నోచుకోని అమరావతి రాజధాని నిర్మాణం కోసం 15వేల కోట్ల రూపాయలు రుణం ఇప్పిస్తామని కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొనటాన్ని ఆక్షేపించారు. రాజధాని నిర్మాణానికి కేంద్ర బడ్జెట్లో పేర్కొన్న రూ.15వేల కోట్లు కేంద్ర గ్రాంట్గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వంలో అప్పుల్లో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్కు అమరావతి నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంకు ద్వారా మళ్లీ రుణభారం మోపటం మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందనగా ఉందన్నారు. రుణాలు ఇప్పిస్తాం అనటాన్ని రాష్ట్ర ప్రజలు దీన్ని సమర్థించరని స్పష్టం చేశారు. అలాగే పోలవరం ప్రాజెక్టు నిర్మాణ విషయంలో నిర్వాసితులకు పరిహారంపై కేంద్రం స్పష్టత ఇవ్వకపోవటంతో వారు ఆందోళనలో ఉన్నారని చెప్పారు. నిర్వాసితులకు నిర్వాసితులకు కేంద్రమే రూ.30 వేల కోట్లు గ్రాంట్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి రుణభారాన్ని రాష్ట్ర ప్రభుత్వంపై మోపటం దుర్మార్గం అన్నారు. మోదీ ప్రభుత్వం పదేళ్లుగా ఆంధ్రప్రదేశ్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి వూర్తి బాధ్యత కేంద్రం తీసుకోవాలని రామకృాష్ణ డిమాండ్ చేశారు.

## చేనేత ఎగ్జిబిషన్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

**రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత**



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వచ్చే నెల ఏడో తేదీన జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసే చేనేత ఎగ్జిబిషన్ కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, సౌకర్యాల కల్పనలో అలక్ష్యం చేయొద్దని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. చేనేత ఎగ్జిబిషన్ ఏర్పాటు సందర్భంగా... నగరంలోని మేరీస్ స్టెలా కాలేజీ, ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్ ను గురువారం ఆమె పరిశీలించారు. ముందుగా మేరీస్ స్టెల్లా కాలేజీని పరిశీలించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలను దృాఎష్టిలో పెట్టుకుని ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసే ప్రాంతంలో వాటర్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయాలని చేనేత శాఖాధికారులను మంత్రి ఆదేశించారు. అనంతరం ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్‌ను పరిశీలించారు. సీఎం చంద్రబాబునాయుడు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నిర్వహించే చేనేత ఎగ్జిబిషన్లను ప్రారంభించే అవకాశముందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సహా పలువురు మంత్రులు పాల్గొనే అవకాశముందన్నారు. ఈ నెల ఏడో తేదీ నుంచి పది రోజుల పాటు జరిగే చేనేత ఎగ్జిబిషన్లను ప్రజలు సందర్శించేలా విస్తృాఎతమైన ప్రచారం కల్పించాలన్నారు. చేనేత కార్మికుల్లో అవగాహన కల్పించి, ఈ చేనేత ఎగ్జిబిషన్ లో అత్యధిక స్టాళ్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి దిశా నిర్దేశం చేశారు. ఈ స్టాళ్లలో చీరలు, ఇతర చేనేత వస్త్రాల విక్రయాల ద్వారా చేనేత కార్మికులకు ఆర్థిక భరోసా కలిగే అవకాశముందన్నారు. ప్రస్తుతం ఎంత మంది స్టాళ్లు ఏర్పాటుకు ముందుకొచ్చారని మంత్రి ఆరా తీశారు. 80 స్టాళ్లు ఏర్పాటు చేసే అవకాశముందని, ఇందుకోసం 300ల మంది చేనేత కార్మికులు రానున్నారని మంత్రికి అధికారులు వివరించారు. దీనిపై మంత్రి స్పందిస్తూ, స్టాళ్లు ఏర్పాటుకు వచ్చే చేనేత కార్మికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎగ్జిబిషన్ లో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జగన్.. అసెంబ్లీకి వచ్చి పేర్లు చెప్పే దమ్ము లేదా?

- రాష్ట్రంలో ఇప్పటికీ తెదేపా కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయి
- అయినా ఢిల్లీ వీధుల్లో సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు
- వైకాపా అధ్యక్షుడు జగన్‌పై విరుచుకుపడ్డ ఏపీ హోంమంత్రి అనిత

అమరావతి: రాష్ట్రంలో ఇప్పటికీ తెదేపా కార్యకర్తలపై దాడులు కొనసాగుతున్నాయని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. తమ పార్టీ కార్యకర్తలపై దాడులు చేస్తూ దిల్లీ వీధుల్లో సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని వైకాపా అధ్యక్షుడు జగన్ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మంత్రి నారా లోకేశ్ రెడ్బుక్ గుర్తొస్తే ఆయనకు నిద్ర పట్టడం లేదని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో అనిత మాట్లాడారు. రాష్ట్రంలో 36 హత్యలు జరిగాయని దిల్లీలో జగన్ అబద్ధాలు చెప్పారు. హత్యకు గురైనవారి పేర్లు అడిగితే ఆయన చెప్పలేకపోయారు. అసెంబ్లీకి వచ్చి ఆ పేర్లు చెప్పే దమ్ము జగన్కు లేదా? అసెంబ్లీలో అడగకుండా దిల్లీలో మాట్లాడితే ఏం లాభం? రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా ఆయన కుట్ర చేస్తున్నారు. హోంమంత్రిగా జగన్ను అసెంబ్లీకి ఆహ్వానిస్తున్నా. హత్యల వివరాలు అందిస్తే తగిన విచారణ చేయిస్తాం.

# రాష్ట్రపతి, ప్రధానికి ఫిర్యాదు చేయకుండానే వెనక్కి వచ్చిన జగన్

**కేంద్ర పెద్దలు అపాయింట్మెంట్లు దొరకలేదంటూ గుసగుసలు**



అమరావతి : వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఢిల్లీలో దర్నా ముగించుకుని గురువారం ఉదయమే అమరావతికి తిరిగి వచ్చేశారు. మామూలుగా అయితే ఆయన గురువారం కూడా ఢిల్లీలోనే ఉండి ఏపీలో శాంతిభద్రతలపై రాష్ట్రపతి, ప్రధానమంత్రి, హోంమంత్రులకు ఫిర్యాదు చేయాల్సి ఉంది. వారి అపాయింట్మెంట్ల కోసం తీవ్రంగా ప్రయత్నించినా ప్రయోజనం లేకపోవడంతో జగన్ వెనక్కి వచ్చేసినట్లుగా తెలుస్తోంది. ప్రధానమంత్రి అపాయింట్మెంట్ జగన్ తీవ్రంగా ప్రయత్నించారని చెబుతున్నారు. గతంలో ఆయనతో ఉన్న సన్నిహిత సంబంధాల వల్ల తన ఆవేన చెప్పుకునేందుకు ఒక్క అవకాశం ఇవ్వాలని ఆయన కోరినట్లుగా తెలుస్తోంది. అయినా పీఎంవో నుంచి సమాధానం రాకపోవడంతో వెనుదిరిగి వచ్చారు.




# మహారాష్ట్రపై మోడీ ఫోకస్

- ఎన్డీయే ఎంపీలతో మోడీ సమావేశం
- సీట్ల కేటాయింపులపై నేతలతో చర్చలు
- అమిత్ షాతో భేటీలో 90 సీట్లు అడిగిన అజిత్ పవార్

న్యూఢిల్లీ: మహారాష్ట్ర అంసెబ్లీ ఎన్నికలకు మరికొద్ది నెలల్లో నగారా మోగనుంది. ఇలాంటి కీలక సమయంలో ఆ రాష్ట్రంలోని ఎన్డీయే ఎంపీలతో ప్రధాని మోడీ గురువారం న్యూఢిల్లీలో సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశంలో మహారాష్ట్ర తాజా రాజకీయ పరిస్థితులపై ప్రధాని మోడీ చర్చించినట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ హోం మంత్రి అమిత్ షాతో సమావేశమైన సందర్భంగా నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సిపి)కి దాదావు 90 సీట్లు డిమాండ్ చేసిన ఒక రోజు తర్వాత ఈ సమావేశం జరిగింది. సీట్ల సర్దుబాటు విషయంలో ఎన్నికల చివర నిమిషం వరకు కాకుండా.. ముందే ఓ స్పష్టత ఇవ్వాలని కేంద్ర మంత్రి అమిత్ షాకు అజిత్ పవార్ విజ్ఞప్తి చేశారని తెలుస్తోంది. అమిత్ షాతో తన క్లుప్త భేటీలో, అజిత్ పవార్ వీలైనంత త్వరగా సీట్ల పంపిణీని ఖరారు చేయాలని మరియు లోక్సభ ఎన్నికల మాదిరిగా చివరి నిమిషం వరకు చుట్టూ కాలక్షేపం చేయకుండా ఉండాలని పట్టుబట్టినట్లు వార్తలు వస్తున్నాయి. లోక్సభ ఎన్నికల్లో 28 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ కేవలం 9 స్థానాల్లో మాత్రమే గెలిచింది, 2019లో గెలిచిన 23 స్థానాలకు తగ్గింది. అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ కేవలం రాయగఢ్లో ఒక్క సీటును మాత్రమే గెలుచుకోగా, శరద్పవార్ వర్గం 8 సీట్లు గెలుచుకుంది. మరోవైపు ముఖ్యమంత్రి ఏక్నాథ్ షిండేకు చెందిన శివసేన వర్గం 100 స్థానాల్లో పోటీ చేయాలని కృతనిశ్చయంతో ఉండగా, బీజేపీ 160 నుంచి 170 సీట్లను లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో గత ఎన్నికల ఫలితాలు.. అనంతర పరిణామాలను ప్రస్తావిస్తూ.. ఎన్డీయే ఎంపీలతో ప్రధాని మోడీ చర్చించినట్లు సమాచారం.

**లోక్సభ వేళ దెబ్బ పడింది అందుకే..** మరోవైపు ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ చివర నిమిషంలో అజిత్ పవార్ పార్టీకి ఎంపీ సీట్లు కేటాయించింది. దాంతో సదరు ఎన్నికల్లో ఒకే ఒక్క ఎంపీ స్థానాన్ని అజిత్ పవార్ పార్టీ గెలుచుకుంది. దీంతో సీట్ల పంపకం విషయంలో ముందే స్పష్టత ఉండాలి అమిత్ షాకు ఆయన సూచించినట్లు సమాచారం.

**అజిత్ పవార్ పార్టీకి ఒకే ఒక్క స్థానం..** ఇక లోక్సభ ఎన్నికల్లో మహారాష్ట్రంలో బీజేపీ కేవలం 9 స్థానాల్లో విజయం సాధించగా.. శరద్ పవార్ సారథ్యంలోని ఎన్సీపీ 8 ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంది. ప్రధాని మోదీతో భేటీలో మహారాష్ట్రకు చెందిన కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, పీయూష్ గోయెల్ తదితరులు పాల్గొన్నారు. 288 ఎమ్మెల్యే స్థానాలున్న మహారాష్ట్ర అసెంబ్లీకి ఈ ఏడాది చివరిలో ఎన్నికలు జరగనున్నాయి.

**ఓటమి పాలైన అజిత్ పవార్ భార్య..** మరోవైపు ఇవే లోక్ సభ ఎన్నికల్లో బారమతి నుంచి లోక్సభ అభ్యర్థిగా శరద్ పవార్ కుమార్తె సుప్రియా సులే బరిలో దిగగా.. ఆమె ప్రత్యర్థిగా అజిత్ పవార్ భార్య సునేత్ర పవార్ పోటీ చేశారు. అయితే బారమతి ప్రజలు మాత్రం సుప్రియా సులేకు ఓటేశారు. దీంతో సునేత్ర పవార్ ఓటమిపాలయ్యారు. **పెద్దల సభకు సునేత్ర..** ఇంకోవైపు సునేత్రను రాజ్యసభకు పంపేందుకు అజిత్ పవార్ పావులు కదువుతున్నారు. పెద్దల సభకు పంపడడం ద్వారా.. మోదీ కేబినెట్లో తన భార్యకు చోటు కల్పించాలని అజిత్ పవార్ ఓ నిర్ణయానికి వచ్చారని సమాచారం. అజిత్ పవార్ వ్యవహారశైలితో పలువురు కీలక నేతలు ఇప్పటికే ఆ పార్టీని విడిన విషయం తెలిసిందే.

# దస్త్రాలు తగలబెట్టిన కేసు విచారణ వేగవంతం

- కేసు పురోగతిపై మదనపల్లెలో ఏపీ సీఐడీ చీఫ్
- అసైన్డ్ భూముల వ్యవహారంపై సిసోదియా సమీక్ష



మదనపల్లె: అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్కలెక్టర్ కార్యాలయ దహనం కేసులో దర్యాప్తు వేగంగా జరుగుతోంది. ఏపీ సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ గురువారం మదనపల్లెకు చేరుకున్నారు. సబ్ కలెక్టరేట్ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు. కేసు పురోగతిపై ఆయన సమీక్షించనున్నారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని కొందరు దుండగులు ఆదివారం తగలబెట్టిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో కీలక కంప్యూటర్లు, దస్త్రాలన్నీ కాలిపోయాయి. ఆదివారం రాత్రి 11.24 గంటలకు ఈ ఘటన జరిగింది. అంతకు కొన్ని నిమిషాల ముందు వరకు కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ గౌతమ్తో పాటు పలువురు సిబ్బంది అక్కడ ఉన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. సబ్ కలెక్టర్ కార్యాలయంలో పని చేసే ఆర్డీవో హరిప్రసాద్తో పాటు 37 మంది సిబ్బందిని, పూర్వ ఆర్డీవో మురళిని అదుపులో ఉంచుకుని విచారిస్తున్నారు. వారందరి సెల్ఫోన్లు స్వాధీనం చేసుకుని కాల్డేటాను పరిశీలిస్తున్నారు. అనుమానం ఉన్న సిబ్బంది ఆదివారం ఎవరికి ఫోన్ చేశారు.. ఎందుకు చేశారు అన్న వివరాలతోపాటు అటువైపు ఫోన్ స్వీకరించిన వారిని పిలిపించి విచారిస్తున్నారు.

**అసైన్డ్ భూముల వ్యవహారంపై సిసోదియా సమీక్ష :** మరోవైపు అసైన్డ్ భూముల వ్యవహారంపై రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోదియా సమీక్ష నిర్వహించారు. అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్లతో చర్చించారు. వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై ఆరా తీస్తున్నట్లు సమాచారం.

## ప్రతి జిల్లాలోనూ
# ఈ వ్యర్థాల రీసైక్లింగ్ యూనిట్‌లు

- ఏర్పాటు చేస్తామని రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటన
- దేశంలో ఈ వ్యర్థాలు అధికంగా ఉత్పత్తి చేసే తొలి 3 రాష్ట్రాల్లో ఏపీ లేదు
- ఈ వ్యర్థాలను సేకరించి రీ సైక్లింగ్ చేసేందుకు అని చర్యలు తీసుకుంటున్నాం



అమరావతి : ఏపీలో శాసనసమండలి సమావేశాలులో మండలి సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆ రాష్ట్ర మంత్రులు సమాధానమిచ్చారు. ఈ క్రమంలోనే ఏపీలో ఈ వ్యర్థాల తొలగింపునకు తీసుకున్న చర్యలపై ఎమ్మెల్సీలు ప్రశ్నలు వేశారు. వీటికి ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమాధానం ఇచ్చారు. రాబోయే రోజుల్లో ప్రతి జిల్లాలోనూ ఈ వ్యర్థాల రీ సైక్లింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తామని పవన్ తెలిపారు. ప్రైవేట్ భాగస్వామ్యంతో వీటిని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. దేశంలో ఈ వ్యర్థాలు అధికంగా ఉత్పత్తి చేసే మొదటి మూడు రాష్ట్రాల్లో ఏపీ లేదని పవన్ కల్యాణ్ తెలిపారు. వీటిని సమర్థంగా తొలగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ వ్యర్థాలను సేకరించి రీ సైక్లింగ్ చేసేందుకు అని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్లో పలు చోట్ల రీ సైకిల్ యూనిట్లు నెలకొల్పడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి జిల్లాలోనూ వీటిని ఏర్పాటు చేస్తామని పవన్ కల్యాణ్ వెల్లడించారు. మరోవైపు మోనజైట్, సిలికాన్సు ప్రైవేట్ ఏజెన్సీలకు అక్రమంగా విక్రయంపై ఎమ్మెల్సీలు ప్రశ్నలు వేశారు. వీటికి ఏపీ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సమాధానమిచ్చారు. గార, భీమిలి బీచ్లో అక్రమ తవ్వకాలు జరిగిన మాట వాస్తవమేనని కొల్లు రవీంద్ర చెప్పారు. ప్రైవేట్ ఏజెన్సీలకు కట్టబెట్టి తవ్వకాలు జరిపి దోచుకున్నారని తెలిపారు. గోపాలకృష్ణ ద్వివేది, వెంకటరెడ్డి స్వయంగా వెళ్లి ఒప్పందాలు చేసుకున్నారని ఆయన ఆరోపించారు. సీబీసీఐడీ విచారణ జరపాలని ఏపీ సీఎంను కోరాం: రాష్ట్రవ్యాప్తంగా చాలా చోట్ల అక్రమంగా గనుల తవ్వకాలు జరిగాయని కొల్లు రవీంద్ర తెలిపారు. గనుల శాఖలో మైనింగ్ ద్వారా రూ.20,000ల కోట్ల అవినీతి జరిగిందని చెప్పారు. గత అధికార పార్టీ నేతలు అక్రమ మైనింగ్ చేస్తూ దోచుకున్నారని ఆరోపించారు. ప్రస్తుతం అన్ని చోట్లా డిపార్ట్మెంటల్ విచారణ జరుగుతోందని పేర్కొన్నారు. ఇందులోని దోపిడీ తేల్చేందుకు సీబీసీఐడీ విచారణ జరపాలని ఏపీ సీఎంను కోరామని వివరించారు. ముఖ్యమంత్రి ఆదేశిస్తే సీబీసీఐడీ విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు.

## వైసీపీ ప్రభుత్వంలో
# బీమా పేరుతో దారుణమైన మోసం

- ప్రీమియం చెల్లించకుండా రైతాంగానికి అన్యాయం చేశారు
- ప్రభుత్వమే బీమా కంపెనీ పెట్టిందని మభ్యపెట్టారు
- ఎన్డీయే ప్రభుత్వంలో ఉత్తమ విధానం అమలు
- శాసన మండలిలో రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో గురువారం సభ్యులు అడిగిన ప్రశ్నలకు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖామాత్యులు కింజరావు అచ్చెన్నాయుడు సమాధానమిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం బీమా పేరుతో రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేసిందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో చర్యలు తల్చుకుంటే బాధ కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోనే ఉత్తమ విధానం 2016 నుంచి 2019 వరకు అమలు చేశామని, కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత బీమా వ్యవస్థను అస్తవ్యస్తం చేశారని అన్నారు. సకాలంలో ప్రీమియం చెల్లించి పంటలకు బీమా అమలు చేయాల్సిన గత ప్రభుత్వ నిర్లక్ష్యం ధోరణి వలన రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ప్రతిపక్షంలో ఉండగా రైతుల తరవున పోరాడామని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో ఖరీఫ్, రబీ సీజన్లలో కేవలం ఒక్క సీజన్ కు మాత్రమే బీమా ప్రీమియం చెల్లించారని, తద్వారా రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఒకసారి ప్రభుత్వమే బీమీ కంపెనీ పెట్టినట్లు ప్రకటించింది. కానీ రైతులకు బీమా అమలు కాలేదు. కొన్ని రోజుల తర్వాత కేంద్రం నుంచి ప్రభుత్వం పెట్టిన బీమా కంపెనీకి అనుమతి రాలేదని తేల్చారు. గత ప్రభుత్వం 1287 కోట్లు బీమా కంపెనీలకు చెల్లించకపోవడం వలన రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ప్రస్తుతం బడ్జెట్ లో కేటాయించాలని ఆర్థిక మంత్రి గారిని కోరామని తెలియచేశారు. ముఖ్యమంత్రి గారు వ్యవసాయ శాఖా మంత్రి, ఆర్థకి మంత్రి, పౌరసరఫరాల మంత్రులతో సబ్ కమిటీ ఏర్పాటు చేశారని, త్వరలో బీమా అమలులో ఉత్తమ విధానం ఎంపిక చేస్తామని వెల్లడించారు. ఈ ఖరీఫ్ కు పాత విధానం అమలు చేస్తామని, రబీకి నూతన విధానం అమలుకు ప్రయత్నం చేయాలని అధికారులను సూచించామని తెలిపారు.

**పవన్ కళ్యాణ్ గారికి అభినందనలు ;** రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతులకు తన సొంత ఖర్చులతో పవన్ కళ్యాణ్ గారు పరిహారం అందించారని అందుకు గాను పవన్ కళ్యాణ్ గారికి మంత్రి అచ్చెన్నాయుడు గారు అభినందనలు తెలిపారు.

**కౌలు రైతులకు న్యాయం చేస్తాం ;** గత ప్రభుత్వం కౌలు రైతులకు అన్యాయం చేసిందని, 2019 కౌలు రైతు చట్టం ద్వారా కౌలు రైతులకు ఎటువంటి ప్రయోజనాలు కలుగకుండా నివారించిందని మంత్రి గారు అన్నారు. కౌలు రైతుల్లో కూడా వ్యత్యాసాలు చూపి వారికి అన్యాయం చేశారని అన్నారు.

# రాష్ట్రం ఎమర్జెన్సీని ప్రకటించాలి

- చంద్రబాబుకు షర్మిల డిమాండ్
- వరద బాధిత రైతులకు సాయం చేయాలంటూ లేఖ



అమరావతి బ్యూరో ప్రతినిధి : రైతుల కష్టాలను రాష్ట్ర ఎమర్జెన్సీగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల సీఎం చంద్రబాబుకు లేఖ రాశారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలతో రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని లేఖలో గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం తక్షణమే స్పందించి వారిని ఆదుకోవాలని కోరారు ముఖ్యంగా, కోస్తా జిల్లాల్లో వర్షాలు, వరదలతో రైతులు తీవ్రంగా నష్పోయారని.. కాలం చెల్లిన, అస్తవ్యస్తంగా మారిన కాలువల నిర్వహణ కారణంగా పంట పొలాలు నీట మునిగాయన్నారు. ఈ కారణంగా తీవ్ర స్థాయిలో పంట నష్టం జరిగిందని షర్మిల లేఖలో తెలిపారు. రాష్ట్రాన్ని ఇటీవల కుదిపేసిన వర్షాలు, దాని వలన జరిగిన తీవ్ర పంటనష్టం, వీటిపై వెంటనే చర్యలకు ఉపక్రమించి, దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారాన్ని అందజేసే కార్యక్రమాన్ని యుద్ధప్రాతిపదిక మీద చేపట్టాలని డిమాండ్ చేస్తూ, కాంగ్రెస్ పార్టీ తరపున ఇవాళ నేను ముఖ్యమంత్రి చంద్రబాబు కు ట్యాగ్ చేసారు.. వరద ప్రభావిత ప్రాంతాల్లోని రైతుల దుస్థితి పట్ల మంత్రులు , ఎమ్మెల్యేలు, ఎంపీలు కానీ ఒక్కరు కూడా మాట్లాడకపోవడం నిరాశ కలిగించిందన్నారు. మీ ప్రభుత్వం గుప్పించిన హామీలు, వాగ్దానాలకు... మీరు వ్యవహరిస్తున్న తీరు విరుద్ధంగా ఉందన్నారు. రైతుల కష్టాలను రాష్ట్ర ఎమర్జెన్సీగా ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ తరపున మిమ్మల్ని గట్టిగా కోరుతున్నానన్నారు.

రైతులకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి, తగిన నష్టపరిహారం చెల్లించేందుకు వీలుగా వెంటనే పలు బృందాలను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయి పరిశీలనకు పంపాలని కోరారు. కాలువల నిర్వహణ సరిగా లేకపోవడం వల్లే పంట పొలాల మునకకు దారితీసిందని తన పర్యటనలో తెలిసిందన్నారు. గత ప్రభుత్వం కాలువల నిర్వహణను విస్మరించింది. కాలువల మరమ్మతులకు ఉద్దేశించిన నిధులను గత ప్రభుత్వం దారిమళ్లించింది. వెంటనే కాలువల మరమ్మతులకు నిధులు కేటాయించాలని మీ ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. గత ప్రభుత్వం రైతులకు ధాన్యం సేకరణ బకాయిలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేసింది. ఇప్పుడు వర్షాలు, వరదలతో సతమతమవుతున్న ఆ రైతులకు బకాయిలు కూడా చెల్లించాలని షర్మిల తన లేఖలో కోరారు. బుధవారం పంట పొలాల పరిశీలనకు వెళ్లిన షర్మిల నడుంలోతు నీళ్లలో దిగి.. మునిగిపోయిన పంట పొలాలను పరిశీలించారు. రైతులకు సాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తన పర్యటనలో వెల్లడైన విషయాలను వివరిస్తూ.. రైతులకు సాయం కోసం లేఖ రాశారు.

## కేంద్ర బడ్జెట్ కేటాయింపులలో
# మైనార్టీలను విస్మరించిన మోడీ

**మాజీ ప్రధాన కార్యదర్శి షేక్ సైదా**

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: కేంద్ర బడ్జెట్ కేటాయింపులలో ముస్లిం మైనార్టీలకు , ఇతర మైనార్టీ వర్గాలపై మోడీ తనసహజ సిద్ధ వైఖరితో వివక్షత చూపారని, మైనార్టీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని అనేక పథకాలకు వాతలు, కోతలు విధించి దేశంలోని 142 కోట్ల మంది జనాభాలో దాదావు 30 కోట్ల మంది మైనార్టీ ప్రజలు ను తీవ్రంగా మోసం చేశారని జనాభా దామాషా పద్ధతిలో బడ్జెట్ కేటాయింపులు జరగలేదనీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సైదా అన్నారు. దేశంలోని మైనార్టీలు అధిక సంఖ్యలో నివసించే దాదావు 1300 ప్రాంతాలలో అభివృద్ధి లోటు పూడ్చేందుకు ఉద్దేశించిన కార్యక్రమం ప్రధానమంత్రి జన వికాస్ (పీఎంజెవికె) పథకానికి బడ్జెట్ లో జరిగిన కేటాయింపులే! మైనార్టీల పట్ల వివక్షతకు దర్పణం పడుతున్నాయని, మోడీ 2014లో తన మొదటి బడ్జెట్ ,ఇప్పటి బడ్జెట్ లో మైనార్టీ మంత్రిత్వ శాఖ కు కేటాయించిన నిధుల కేటాయింవు చూసుకున్నట్లయితే దాదావు 20 శాతం కు పైగా కోతలే! విధించారని సైదా తీవ్రంగా విమర్శించారు. మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజజ్ కేంద్రబడ్జెట్ అన్ని వర్గాల కలల బడ్జెట్ గా పేర్కొనడం హాస్యాస్పదం, నైపుణ్య అభివృద్ధి, జీవనోపాధి పథకాలకు గత ఏడాది రూ. 64.4 కోట్లు తో పోలిస్తే ఈఏడాది కేవలం రూ 3.కోట్లు కు తగ్గించారని, ఇదేనా మోడీ అని కాంగ్రెస్ పార్టీ నేత షేక్ సైదా తీవ్రంగా విమర్శించారు.

## ఏం జరిగిందని జగన్ ఢిల్లీలో గగ్గోలు ?

**జగన్‌పై మండిపడ్డ బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి**

అమరావతి : ఏం జరిగిందని జగన్ ఢిల్లీలో గగ్గోలు పెడుతున్నారు? అంటూ మండిపడ్డారు బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి.. శాంతి భద్రతలకు సంబంధించిన శ్వేతపత్రం అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు.. అందులో వాస్తవాలు చూస్తే దారుణంగా ఉన్నాయి.. గత పాలనలో మాపై ఎన్ని అక్రమ కేసులు పెట్టారో ఆ శ్వేత పత్రంలో ఉన్నాయన్నారు. లోకల్ బాడీ ఎన్నికలలో చేసినట్లు 2024 ఎన్నికలలో కూడా చేద్దాం అని జగన్ పన్నాగం పన్నాడు.. కానీ, ఎన్డీయేకి మద్దతుగా ప్రజలు మంచి తీర్పు ఇచ్చారు.. అయోధ్య విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు లా ఏపీలో ప్రజలు తీర్పు ఇచ్చారు.. అరాచకం, అకృత్యాలు చేస్తే ప్రజలు సహించరు.. పిల్లవాడికి ఆకలి ఐతే పాలబుడ్డి అడిగినట్లు జగన్ రాష్ట్ర పతి పాలన అడుగుతున్నాడు అంటూ ఎద్దేవా చేశారు. నేడు అసెంబ్లీలో సీఎం చంద్రబాబు.. ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం చేశారు.. నియోజక వర్గాలలో ఎక్కడ కక్ష సాధింవులు ఉండకూడదని, ధర్మబద్ధంగా పాలన ఉండాలి ఆదేశించారన్నారు ఆదినారాయణరెడ్డి.. బాబాయ్ హత్య కేసులో ఎన్నో ప్రశ్నలు ఉన్నాయి సీబీఐ కేసు కావాలి అని ఓ సారి, వద్దు అని మరో సారి వైసీపీ పాలకులు డ్రామాలు ఆడారు.




# రాష్ట్ర మంత్రి మండలి అత్యవసర భేటీ

- నీతి ఆయోగ్‌లో ప్రతిపాదనలపై చర్చ
- రేపు ఢిల్లీకి వెళ్లనున్న సిఎం చంద్రబాబు
- తాజాగా బడ్జెట్‌లో కేటాయింపులకు కేంద్రానికి అభినందనలు

అమరావతి బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో కేబినెట్ సమావేశం ప్రారంభమైంది. పోలవరం ప్రాజెక్టులోని డయాఫ్రం వాల్ నిర్మాణంపై కేబినెట్లో చర్చించనున్నారు. కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణ ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలియజేయనుంది. కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం కోసం నీతి ఆయోగ్లో ఏపీ ప్రతిపాదించనుంది. ఢిల్లీలో ఈ నెల 27 తేదీన జరిగే నీతి ఆయోగ్ సమావేశంలో డయాఫ్రం వాల్ నిర్మాణ ప్రతిపాదనలు సీఎం పెట్టనున్నారు. నీతి ఆయోగ్లో ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తప్పనిసరి కావటంతో ప్రస్తుతం దానిపై అత్యవసర కేబినెట్ భేటీ నిర్వహిస్తున్నారు. బడ్జెట్లో ఏపీకి ప్రాధాన్యం ఇవ్వటంపైనా కేంద్రాన్ని అభినందిస్తూ కేబినెట్లో తీర్మానం పెట్టే అవకాశం ఉంది. ఏపీ రాజధాని అమరావతి నగర నిర్మాణానికి ఆర్థిక సాయంతో పాటు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసే బాధ్యత తమదే అని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఈ నెల 23న ప్రవేశ పెట్టిన బడ్జెట్లో పలు అంశాలను వెల్లడించింది. ఆర్థిక సాయంతో పాటు బ్యాంకు గ్యారెంటీలకు భరోసా ఇచ్చింది. ముమ్ముందు మరింత సహాయ సహకారాలు అందిస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటు సాక్షిగా ప్రకటించారు. ఇదిలా ఉండగా త్వరలో నీతి అయోగ్ సమావేశ కానున్న నేపథ్యంలో మరిన్ని ప్రతిపాదనలు కేంద్రం ముందుంచాలని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రథమ ప్రాధాన్య అంశంగా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడంపై దృష్టి సారించిన సీఎం చంద్రబాబు.. పోలవరం ప్రాజెక్టును స్వయంగా పరిశీలించిన ఆయన గడిచిన ఐదేళ్లలో దెబ్బతిన్న డయాఫ్రం వాల్ నాణ్యతపై ఆరా తీశారు. ప్రాజెక్టు నిర్మాణ పనులను తిరిగి ఎక్కడినుంచి ప్రారంభించాలన్న అంశమై అధికారులు, కాంట్రాక్టు సంస్థ బాధ్యులతో చర్చించారు. చివరికి నాణ్యత పరిశీలనకు అంతర్జాతీయ నిపుణులను రప్పించారు. తాజాగా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసే బాధ్యతను భుజానికెత్తుకున్న కేంద్రం... డయాఫ్రం వాల్ పునర్నిర్మాణానికి సిద్ధమైంది. ఈ క్రమంలో పోలవరం అంశాన్ని కేంద్రం పెద్దల ఎదుట ప్రస్తావించనున్నారు. కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి చర్చలు జరగనున్నాయి. ప్రాజెక్టు ఎత్తు తగ్గించకుండా గతంలో నిర్దేశించిన మేరకే కట్టుబడి ఉండాలని ఇవాళ ఏపీ కేబినెట్ సమావేశంలో తీర్మానించిన అంశాన్ని కూడా ఆయన కేంద్రానికి వివరించనున్నట్లు సమాచారం. ఈ విషయంపై చర్చించి కొత్త ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలియజేసింది. ప్రతిపాదనలను ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 27 డిల్లీలో జరగనున్న నీతి ఆయోగ్ సమావేశం ముందుంచనున్నారు. నీతి ఆయోగ్ సమావేశం ముగిసిన అనంతరం అదే రోజు సాయంత్రం సీఎం చంద్రబాబు విజయవాడకు తిరిగి రానున్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంస్థల్లో
# డ్రగ్స్‌ను అరికట్టేందుకు ప్రహరీ క్లబ్‌లు ఏర్పాటు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో, కళాశాలల్లో మరియు వసతి గృహాల్లో డ్రగ్స్ వినియోగం, విక్రయంని పూర్తి స్థాయిలో అరికట్టేందుకు ప్రహరీ క్లబ్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు మరియు విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ ఏం.ఆర్ .ప్రసన్న కుమార్ తెలిపారు. ఈ రోజు రాష్ట్రం లోని అన్ని జిల్లాల విద్యాశాఖ అధికారులు, రీజినల్ జాయింట్ డైరెక్టర్ లు మరియు విద్యాశాఖ సిబ్బంది తో విద్యాసంస్థలు లో ప్రహరీ క్లబ్ లు ఏర్పాటు గురుంచి జూమ్ మీటింగ్ ఏర్పాటు చేసి చేపడుతున్న కార్యక్రమాలు గురుంచి చర్చించడం జరిగింది. విద్యా సంస్థల్లో మాదక ద్రవ్యాల వాడకాన్ని నిరోధించేందుకు ఉన్నత పాఠశాలల్లో ప్రహరీ క్లబ్‌లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. డ్రగ్స్ వినియోగం, అమ్మకాలపై ప్రభుత్వం దూకుడుగా వ్యవహరిస్తుందనీ, అక్రమంగా డ్రగ్స్ సరఫరా చేసే వారిపై ఉక్కు పాదం మోపి కఠిన చర్యలకు ఉపక్రమిస్తుందనీ తెలిపారు. మత్తుపదార్థాలను,మాదక ద్రవ్యాలు , పొగ త్రాగడం ,ఆల్కహాల్ తీసుకోవడం వలన విద్యార్థులు ,యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అందులో భాగంగా స్కూల్, కాలేజీల్లో డ్రగ్స్ వినియోగంపై రాష్ట్రంలో అన్ని శాఖల అధికారులు సమన్వయం తో అవగాహన కల్పించడం,ప్రచారం చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు డ్రగ్స్ సరఫరా చేసే వ్యక్తులపై శాఖాపరమైన చర్యలుకు ప్రభుత్వం వెనకాడటం లేదనీ,తాజాగా స్కూల్ పిల్లలు డ్రగ్స్ బారిన పడకుండా ఉండేందుకు కొత్త తరహా ప్రణాళికలు అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందనీ తెలిపారు.

డ్రగ్స్ ను వినియోగించకుండా, వాటిని పాఠశాల చుట్టుపక్కల ఎవరూ విక్రయించకుండా ఈ ప్రహరీ క్లబ్‌లు పటిష్ఠ చర్యలు తీసుకోనున్నాయనీ. డ్రగ్స్‌పై విద్యార్థుల్లో అవగాహన పెంచడంతోపాటు నిరంతరం నిఘా వేసి పర్యవేక్షణ లో ఉంచుతాయని తెలిపారు. ప్రహరీ క్లబ్‌లు పనిచేసే విధానంపై జాతీయ బాలల హక్కుల కమిషన్ వారు ఆదేశాలు, మార్గదర్శకాలతో మరింత బలోపేతం చేస్తున్నట్లు వ విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు వాసిరెడ్డి విజయ దుర్గ, ఏ.సుహాసిని పాల్గొన్నారు.

# వ్యూహాత్మకంగా అడుగులు

- నాటి టీడీపీ పరిస్థితులను ఆలంబనగా తీసుకోని ఔన్నత్యం
- సర్దుబాటు, సంయమనమే ఆయుధం
- ప్రభుత్వ ఏర్పాటు నుంచి బడ్జెట్ వరకు
- కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ పెరుగుతున్న పరపతి

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతిధి: 21 సీట్లకు టీడీపీ ముందు సాగిల పడిన పవన్..కులాన్ని తాకట్టు పెట్టిన పవన్. ఇవి సార్వత్రిక ఎన్నికలకు ముందు జనసేనాని పవన్ కళ్యాణ్ కి వివిధ రాజకీయ పార్టీలు, కావు సామాజికవర్గంలోని కొందరు నేతలు ఇచ్చిన బిరుదులు. వైసీపీ నాయకులైతే ఆయన్ను వ్యక్తిగతంగా కించ పరిచారు. అంతటితో ఆగకుండా ఆయన తల్లిపైనా విమర్శలు చేశారు. ఇన్ని రకాలుగా అవమానాలు, అవహేళనలు చేసిన నాయకులు, రాజకీయ పార్టీలకు ఇప్పుడు ఆయన సత్తా ఏమిటో తెలిసి వస్తోంది. ఎన్నికలో ఘోరపరాజయాన్ని చవి చూసిన నాయకుల్లో కొందరు తమను జనసేనలో చేర్చుకోవాలని అర్థిస్తున్నారు. అక్కడ కుదరకపోతే బీజేపీలో చేరడానికి సిఫారసు చేయాలని కోరుతున్నారు. వీటన్నింటి కంటే కేంద్ర బడ్జెట్ లో ఏపీకి అధిక నిధుల కేటాయింవు జరిగిన తరువాత కూటమి ప్రభుత్వానికి కేంద్రం వద్ద ఉన్న పలుకుబడి ఏమిటో తెలిసింది. పవన్ కారణంగా ఏపీలో టీడీపీ, జనసేన, బిజేపీలు కూటమిగా ఏర్పడ్డాయని, అవి కూటమిగా ఏర్పాటైన తరువాతనే ఎన్నికల్లో తాము ఘోరంగా పరాజితులయ్యామని వైసీపీ నేతలు భావిస్తున్నారు. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో టీడీపీ బీజేపీ జనసేన కూటమి విజయం సాధించడం వెనుక పవన్ కళ్యాణ్ కష్టం ఎంతో ఉందని వారంతా గుర్తిస్తున్నారు. ఎవరు ఔనన్నా కాదన్నా ఇది నిజం. పవన్ కళ్యాణ్ లేకుంటే అసలు కూటమి సెట్ అయ్యేదే కాదన్నది బహిరంగ రహస్యం. జగన్ ప్రభుత్వం టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడిని అరెస్టు చేసి రోడ్డు మార్గంలో రాజమండ్రికి తరలించారు. అప్పటి ప్రభుత్వ చర్యలకు బయపడి టీడీపీలోని ముఖ్య నాయకులు సైతం చంద్రబాబుకు బహిరంగంగా మద్దతు పలకలేకపోయారు. జైలులో ఉన్న బాబును పరామర్శించేందుకు కూడా వెళ్లిని నాయకులు లేకపోలేదు. ఆ పరిస్థితులకు బయపడకుండా పవన్ రాజమండ్రి సెంట్రల్ జైలులో చంద్రబాబును కలిశారు. అప్పటి టీడీపీ పరిస్థితులను ఆలంబనగా చేసుకోకుండా బేషరతుగా మద్దతు ప్రకటించారు. టీడీపీతో జనసేన కలిసి నడుస్తుందంటూ ప్రకటించారు. అప్పటి నుంచి ఎన్నికల వరకు, మంత్రి వర్గ విస్తరణ వరకు పవన్ వ్యూహాత్మకంగానే వ్యవహరిస్తున్నారు. కనీసం 50 నుంచి 60 స్థానాలు ఇవ్వకుంటే పొత్తు వద్దని కుల పెద్దలు హెచ్చరించినా పవన్ కళ్యాణ్ వారిని పట్టించుకోలేదు. జనసేన– టీడీపీలకు బీజేపీ అండ కావాలనే ఉద్దేశంతో కూటమిలోకి ఆ పార్టీని ఎలాగైనా తీసుకురావాలని కంకణం కట్టుకున్నారు. మోదితో తనకున్నవ్యక్తిగత పరిచయంతో టీడీపీతో బిజేపీ జత కలిసే విధంగా చేశారు. సామాజిక పరిస్థుతలకు అనుగుణంగా సీట్లను కేటాయించాల్సిన పరిస్థితి టీడీపీ, బిజేపీలకు ఏర్పడిన పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని తనకు కేటాయించిన సీట్లను సైతం వదలుకున్నారు. ఆపై కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా సుడిగాలి పర్యటనలు చేశారు. తన అభిమానులు, కావు సామాజికవర్గం ఓట్లను గంపగుత్తగా కూటమికి తరలించడంలో పవన్ సక్సెస్ అయ్యారు. పవన్ అనే వ్యక్తి లేకుంటే వార్ వన్ సైడ్ అయ్యేది కాదని, జగన్ ఇంత ఘోరంగా ఓడిపోయేవారు కాదన్నది అందరూ అంగీకరించే విషయం. తాను పిఠాపురంలో ఎమ్మెల్యేగా గెలవడంతో పాటు పదేళ్లుగా సరైన ప్రాతినిథ్యం లేని జనసేనను సగర్వంగా అసెంబ్లీలో అడుగుపెట్టేలా చేయగలిగారు. ఆంధ్రప్రదేశ్‌లో, కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడటంలో పవన్ కీలకపాత్ర పోషించారు.

ఈ నేపథ్యంలో జనసేనానిపై ఇంటా బయటా ప్రశంసల వర్షం కురుస్తోంది. స్వయంగా ప్రధాని నరేంద్ర మోడీ పవన్‌ను "తుఫాన్" అని వ్యాఖ్యానించారంటే జనసేనాని సత్తా ఏంటో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం మోడీ, చంద్రబాబుల వద్ద పవన్ మాటకు ఎదురులేదు. తన పలుకుబడిని రాష్ట్ర ప్రయోజనాల కోసమే వాడతానని పవన్ ఎన్నోసార్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టాక .. జగన్ పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునాదుల నుంచి గాడిలో పెట్టాలని ఆయన భావిస్తున్నారు. విభజన హామీలపై దృష్టి సారించిన పవన్ కళ్యాణ్.. ఏపీకి బీపీసీఎల్ ఆయిల్ రిఫైనరీ రావాల్సిన విషయమై జనసేన ఎంపీ వల్లభనేని బాలశౌరి ద్వారా కేంద్రంపై ఒత్తిడి చేయించారు. పోలవరం, అమరావతి నిర్మాణాలకు పెద్ద ఎత్తున నిధుల అవసరాన్ని టీడీపీ అధినేత చంద్రబాబు వివరించడంతోపాటు పవన్ కూడా తన వంతుగా పని చేయడంతో బడ్జెట్ లో కేటాయింపులు అధికంగా జరిగాయి. కేంద్రం నుంచి అధిక నిధుల కేటాయింపునకు చంద్రబాబు వ్యూహంతోపాటు పవన్ సహకారం ఉందనే విషయాన్ని ఎవరూ కాదనలేరు.

# తెలంగాణకు మళ్లీ గాడిద గుడ్డే

- తెలంగాణకు కేంద్రం మరోసారి గాడిద గుడ్డు ఇచ్చిందిలి
- ఇద్దరు కేంద్ర మంత్రులు..8 మంది బీజేపీ ఎంపీలున్నా బడ్జెట్ లో అన్యాయంలి
- ఏపీ కే పునర్విభజన చట్టం ఫలాలు..తెలంగాణకు దక్కని చోటులి
- బీజేపీకి తెలంగాణలో ఓట్లు సీట్లు మాత్రమే కావాలిలి
- ప్రజల హామీలు.. ఆకాంక్షలను పట్టించుకోలేదులి
- తెలంగాణ ఏర్పాటును.. అస్తిత్వాన్ని అంగీకరించని మోదీలి

**జంగిటి వెంకటేష్**
**9052889696**

రాష్ట్ర విభజన చట్టంలో ఏపితోపాటు తెలంగాణకూ నిధులు.. ప్రాజెక్టులు..ప్యాకేజీలు ఇవ్వాలని ఉన్నా.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును మొదటి నుండి వ్యతిరేకిస్తూ వచ్చిన ప్రధాని మోదీ... కేంద్ర బడ్జెట్ లో ఒక్కసారి కూడా న్యాయం చేయలేదు. తెలంగాణ నుంచి 8మందిని బీజేపీ ఎంపీలుగా గెలిపించినా రాష్ట్రానికి నరేంద్ర మోదీ ప్రభుత్వం ఈసారి కూడా గాడిద గుడ్డునే ఇచ్చింది. వికసిత్ భారత్ పేరిట మోదీ ప్రభుత్వం ప్రచార ఢంకా మోగించడమే తప్ప. వికసిత్ భారత్ లో తెలంగాణను చేర్చకపోవడం విశేషం. తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే అంటూ చంకలు గుద్దుకునే ఇద్దరు కేంద్ర మంత్రులతో సహా మిగిలిన ఆరుగురు ఎంపీలు రాష్ట్రానికి సాధించిపెట్టింది సీఎం రేవంత్ రెడ్డి అన్నట్లుగా గాడిద గుడ్డు మాత్రమే. మొన్నటి పార్లమెంటు ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు గాడిద గుడ్డు తప్ప ఏమీ ఇవ్వలేదని ప్రచారం చేసినా మోదీకి.. ఇక్కడి కేంద్ర మంత్రులకు చీమ కుట్టినట్లు కూడా లేనట్లుంది. ఒక్కటంటే ఒక్క ప్రాజెక్టును.. ప్రత్యేక ప్యాకేజీనీ సాధించని బీజేపీ ఎంపీలు..కేంద్ర మంత్రులు ప్రజలకు ఏం సమాధానం చెప్తారు?. వివరాల్లోకి వెళ్తే.. కేంద్ర బడ్జెట్ లో ఏపీ పునర్విభజన చట్టంను ప్రత్యేకంగా ప్రస్తావించించడం జరిగింది. కానీ ఆ చట్టం పరిధిలోకి వచ్చే తెలంగాణ ను పట్టించుకోకపోవడం కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ పట్ల ఉన్న వ్యతిరేకతను స్పష్టం చేస్తోంది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లోక్సభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్లో ఎక్కడా తెలంగాణ పేరు రాకుండా జాగ్రత్త పడ్డారు. మోదీ 3.0 ప్రభుత్వాన్ని నిలబెట్టిన జేడీయూ, టీడీపీ పాలిత రాష్ట్రాలైన బిహార్, ఏపీకే అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఏపీ రీ ఆర్గనైజేషన్ యాక్ట్ లో భాగంగా ఏపీకి ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రాధాన్యత ఇస్తున్నామని బడ్జెట్ లో వెల్లడించారు. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అందజేస్తామని, రాబోయే సంవత్సరాల్లో మరింత ఆర్థిక సాయం చేస్తామని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఆ ప్రాజెక్టు ఏపీకి లైఫ్ లైన్ అని, దేశానికి ఆహార భద్రత కల్పించే ప్రాజెక్టు అని కీర్తించారు. రీ ఆర్గనైజేషన్ యాక్ట్ ప్రకారం ఏపీలో పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటునందిస్తామన్నారు. విశాఖపట్నం – చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కు తోడ్పాటునందిస్తామని పేర్కొన్నారు. కొప్పర్తి – ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్ కు అవసరమైన మౌలిక వసతులన్నీ కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఆర్థిక ప్రగతికి దోహదం చేసే పారిశ్రామిక కారిడార్లకు ఈ ఆర్థిక సంవత్సరంలో అదనపు నిధులు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఏపీకి నిధులు..ప్రాజెక్టులు కేటాయించడాన్ని తప్పు పట్టం లేము కానీ.. తెలంగాణ కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉండె. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు సంబంధించిన ఏకైక అంశం హైదరాబాద్ – బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్. ఈ కారిడార్ కు ఆర్థిక తోడ్పాటునందిస్తామని బడ్జెట్ లో పేర్కొనడం పెద్ద ఊరటేమీ కాదు. వెనుకడిన ప్రాంతాలైన రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర కోస్టల్ ఏరియాకు బ్యాక్ రీజియన్ గ్రాంట్స్ అందించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు ఇదే కోటాలో నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినా కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా పట్టించుకోలేదనిపిస్తోంది. తెలంగాణలోని ఏ ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుకు కనీసం ఆర్థిక సాయం ప్రకటించలేదు. రేవంత్ రెడ్డి సీఎం అయిన కొత్తలో పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కోరినా ఆ ప్రాజెక్టును కనీసం ఏఐబీపీ స్కీంలో కూడా పరిగణలోకి తీసుకోలేదు. తెలంగాణకు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం ఒక్క కొత్త ప్రాజెక్టు ప్రకటించలేదు. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు.. బీజేపీకి మొత్తం 8మంది ఎంపిలు ఉండి కూడా సాధించింది ఏమీ లేదు. సిరిసిల్ల కు మెగా పవర్ లూమ్ క్లస్టర్, వరంగల్ టెక్స్ టైల్ పార్కు ఆర్థిక సాయం, తెలంగాణలోని ఇండస్ట్రియల్ కారిడార్లకు ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఊసు లేదు. మెట్రోరైల్ ప్రాజెక్టు విస్తరణ కోసం నిధులు కేటాయించాలన్న సూచననూ పట్టించుకోలేదు. ఏపీ రీ ఆర్గనైజేషన్ యాక్ట్ లోనే హామీ ఇచ్చిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ప్రస్తావనే లేదు. ములుగు ట్రైబల్ యూనివర్సిటీకి అదనపు నిధుల అంశం లేదు. తెలంగాణకు జాతీయ విద్యా సంస్థల కేటాయింపు ముచ్చటే లేదు. కేంద్రంలో మూడోసారి మోడీ 3.0 ప్రభుత్వం ఏర్పడటానికి జేడీయూ, టీడీపీలు ఎంత ముఖ్యమో తెలంగాణ కూడా అంతే ముఖ్యం. కేంద్రానికి ఎనిమిది మంది ఎంపీలను అందించింది. గత ఎన్నికల్లో నలుగురు ఎంపీలను



గెలిపిస్తే రాష్ట్రానికి ఎలాంటి నిధులు ఇవ్వలేదు. కనీసం విభజన చట్టంలో తెలంగాణకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రయత్నం చేయలేదు. రాష్ట్ర ఆవిర్భావం నుంచి తెలంగాణలోని ఒక సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని పదేళ్లుగా అడిగినా మోడీ ప్రభుత్వం పట్టించుకోలేదు. కేంద్రంలోని కాషాయ పార్టీకి తెలంగాణలో ఓట్లు కావాలి. సీట్లు కావాలి. కానీ ఇక్కడి ప్రజలకు ఇచ్చిన హామీలు.. ఆకాంక్షలను నెరవేర్చడానికి మాత్రం ఆపార్టీకి ఎన్నడూ మనసు రాదు. దీనికి కారణం తెలంగాణ అస్తిత్వాన్ని అంగీకరించడం మోడీకి ఇష్టం లేదు. అందుకే అనేక సందర్భాల్లో ఆయన పార్లమెంటులో బయట తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణ అనే పదాన్ని పలకడానికి కూడా ఇష్టపడలేదు. ఎనిమిది మంది ఎంపీలను అందించిన రాష్ట్ర ప్రజలకు బడ్జెట్లో సీఎం రేవంత్ రెడ్డి అన్నట్లుగా పదేళ్ల కాలంలో మాదిరిగానే ఈసారి కూడా గాడిద గుడ్డే లభించింది. కేబినెట్ మంత్రిగా ఉన్న కిషన్రెడ్డి, సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ మోడీని విభజన చట్టంలో పేర్కొన్న బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజిపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలను కూడా సాధించుకోలేకపోవడం వారి నిర్లక్ష్యానికి తార్కాణం. తెలంగాణ ప్రజలు గాడిద గుడ్డు ఇచ్చిన కేంద్ర సర్కారుకు..కేంద్ర మంత్రులకు..బీజేపీ ఎంపీలకు ఎటువంటి గిఫ్ట్ ఇస్తారో మరి.

# నిర్మలమ్మ కేటాయింపులకు మిశ్రమ స్పందన !

- నవ ప్రాధాన్యాలతో వికసిత్ భారత్
- స్వపక్షానికి మోదం, విపక్షానికి ఖేదం
- "ఇదో అంకెల గారడి" , "పేదల వ్యతిరేక బడ్జెట్" అంటూ విపక్ష నేతల విమర్శలు
- కేంద్ర ప్రభుత్వ కేటాయింపులలో సవతి తల్లి ప్రేమను తలపిస్తోందని ఆగ్రహం
- "ఈ బడ్జెట్ నిరుపేదల పక్షపాతి"గా అభివర్ణిస్తున్న స్వపక్ష నాయకులు

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏట ప్రవేశపెట్టే బడ్జెట్ వివరాలను, వరాలను తెలుసు కోవడానికి పౌర సమాజం వేయి కళ్ళతో ఎదురుచూడడం, చాలా సందర్భాల్లో నిరాశ పడడం జరుగుతూనే ఉన్నది. ఏ బడ్జెట్ అయినా అన్ని వర్గాలకు ఆమోదయోగ్య కేటాయింపులు చేయడం ఎన్నిటికీ వీలు కాదు. ప్రభుత్వం ఎంచుకునే ప్రాధాన్యాలను బట్టి పౌర సమాజ విశ్లేషణలు, అభిప్రాయాలు ఆధారపడి ఉంటాయి. బడ్జెట్ ప్రవేశ పెట్టగానే విధిగా ప్రతిపక్షాలు "ఇదో అంకెల గారడి" అని, "పేదల వ్యతిరేక బడ్జెట్" అని మైకుల ముందు పెదవి విరుపులతో విమర్శలు కుమ్మరిస్తారు. అదే క్రమంలో స్వపక్ష నాయకులు "ఈ బడ్జెట్ నిరుపేదల పక్షపాతి"గా ఉందని, "అన్ని రంగాల అభివృద్ధికి ఊతం ఇస్తుందని" సంతోషంగా ఊదరగొడతారు. పార్టీలు, ప్రభుత్వాల్లో అధికార, ప్రతిపక్షాలంటూ ఉండడం సహజం. కాని ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలున్న రాష్ట్రాల్లో ప్రజలు మాత్రంగా ఏ పక్షం కాదని తెలుసు కోవాలి. సామాన్యుడి మనసు తృప్తి పడే విధంగా అన్ని రాష్ట్రాలకు దాదాపు సమాన కేటాయింపులు ఉండడం అసాధ్యంగానే తోస్తున్నది. తెలుగింటి కోడలు నిర్మలమ్మ ప్రవేశ పెట్టిన బడ్జెట్లో స్వపక్ష ఏపీ/బీహారు పల్లెంలో పంచభక్ష్య పరమాన్నాలు వడ్డించి, తెలంగాణ లాంటి విపక్ష ప్రభుత్వ రాష్ట్రాలకు పచ్చడి మెతుకులు కూడా వడ్డించలేదని సర్వత్ర చర్చ జరుగుతున్నది. కేంద్ర ప్రభుత్వం పక్షపాత ధోరణిని మానేసి అన్ని రాష్ట్రాల ప్రజల శ్రేయస్సుకు ఉపకరించే విధంగా సమానంగా బడ్జెట్ కేటాయింపులు చేయడం జరగాల్సిన స్థానంలో అశ్రిత పక్షపాతంతో వ్యవహరించడం కేంద్ర ప్రభుత్వం పెద్దన్నలకు ఈ మధ్య సర్వసాధారణం అయ్యింది.

**నవ ప్రాధాన్యాలతో వికసిత్ భారత్:**

స్వాతంత్ర్య భారత శతాబ్ది ఉత్సవాల నాటికి, అనగా 2047 నాటికి ప్రపంచ దేశాల్లో భారత్ సూపర్ పవర్లా అగ్ర భాగాన నిలువడానికి ఉపకరించే నవ రత్నాల్లాంటి "నవ ప్రాధాన్యాలను" నిర్ణయించి తదనుగుణంగా నిధులు కేటాయించడం సముచితంగానే ఉన్నది. రానున్న ఐదేళ్ళలో వికసితో భారత్ స్వప్నం సాకారం చేయడానికి మోదీ 3.0 ప్రభుత్వం ఎంచుకున్న 9 ప్రాధాన్యాలలో దేశానికి వెన్నెముక అయిన వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేయడం, మధ్య తరగతి వర్గాన్ని పెంచి పోషించడం సముచితంగా ఉన్నది. వ్యవసాయ ఉత్పాదకత, ఉద్యోగ ఉపాధుల పెంపుకు యువతలో నైపుణ్యాల వృద్ధి, సామాజిక న్యాయంతో మానవ వనరుల అభివృద్ధి, తయారీ – సేవా రంగాల ఉన్నతి, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక సదుపాయాల కల్పన, ఆవిష్కరణ – పరిశోధనాభివృద్ధి, భవిష్యత్తు తరం ఉన్నతి అనే 9 ముఖ్య అంశాలను గుర్తించి కేటాయింపులు చేయడం ఆహ్వానించదగిన పరిణామమే. రానున్న ఐదేళ్ళలో ఏడాదికి దాదాపు 80 లక్షల చొప్పున 4 కోట్ల ఉద్యోగాలు కల్పించ తలపెట్టడం యువభారతాని ఆశాజనకంగా ఉన్నది. వేతన జీవులకు కొంత ఊరట, నిరుద్యోగులకు పథకాలు, విద్యార్థులకు రుణాల కల్పన, పట్టణ పేదలకు 3 కోట్ల గృహ నిర్మాణాలు, 2.66 లక్షల కోట్లతో గ్రామాలకు పట్టం కట్టడం, నైపుణ్యాభివృద్ధికి 2 లక్షల కోట్లు కేటాయించడం సబబుగా, సహేతుకంగా ఉన్నది. సెల్ఫోన్లు, బంగారం/వెండి, క్యాన్సర్ ఔషధాలు, వైద్య పరికరాలు, తోలు ఉత్పత్తులు, ఉక్కు/జౌళు, మత్స్య పరిశ్రమల ధరలు తగ్గడం కొంత ఊరటను ఇస్తున్నది. పివిసీ ఫ్లెక్సీ బ్యానర్లు, అమోనియం నైట్రేట్, జీవవిచ్ఛిన్నం కాని ప్లాస్టిక్ల ధరలు పెంచడం కూడా పర్యావరణ హిత చర్యగా కనిపిస్తున్నది.

**స్వపక్షానికి మోదం, విపక్షానికి ఖేదం:**

భాజపా నేతృత్వపు ఎన్డిఏ స్వపక్ష పార్టీల ప్రభుత్వాలున్న ఆంధ్రప్రదేశ్, బీహార్కు అధిక కేటాయింపులు చేయడం మంచిదే కావచ్చు కాని తెలంగాణ, పశ్చిమ బెంగాల్ లాంటి విపక్ష పార్టీల ప్రభుత్వాలు కొలువైన రాష్ట్రాలకు మొండి చేయి చూపడం విమర్శలకు ఊతం ఇస్తున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వాటి నుంచి నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వాలు విపక్షానికి చెందినవనే కారణంగా కేంద్ర ప్రభుత్వ కేటాయింపులు ఈ రాష్ట్రానికి సవతి తల్లి ప్రేమను తలపించే విధంగా పలుచబడడం కొనసాగుతున్నది. కేసిఆర్ కాలంలో ప్రధానమంత్రి, గవర్నర్, కేంద్ర మంత్రులను చులకనగా చూడడంతో మనం బాధ పడ్డాం, మనకు కేటాయింపుల్లో కోతలు కనిపించగా చూసి విచారించాం. నేడు తెలంగాణ సిఎం పలు మార్లు పిఎంను, కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర అవసరాలను వివరించి కేటాయింపులు కావాలని కోరారు. నాడు అడగక పోయినా, నేడు అడిగినా తెలంగాణకు మొండి చేయి మాత్రమే కనిపిస్తున్నదన్న ప్రతిపక్షాల విమర్శల్లో వాస్తవం కొంత కనిపిస్తున్నది. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు ఇచ్చిన హామీలు అలాగే అనాథలుగా మిగిలి పోయాయి. ఇప్పటికైనా ఏపికి ఇచ్చిన విభజన హామీలకు నిధులు కేటాయించడం సముచితంగానే ఉన్నప్పటికీ



అదే తరహాలో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన విభజన హామీల ఊసెత్తక పోవడం విస్మయాన్ని కలిగిస్తున్నది. ప్రజలు అనాదిగా ఎదురు చూస్తున్న గిరిజన యూనివర్సిటీ, ఐఐఎం, రైల్వే కోచ్ పరిశ్రమ, ఉక్కు కర్మాగారం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా లాంటి కనీస విభజన హామీలను దశాబ్ద కాలంగా పాతరేయడం కొనసాగుతున్నది. కమలం ఇస్తున్నది, హస్తం స్వీకరిస్తున్నదనే భావన పోయి, అందరూ సమానమనే ఆలోచనలు మొలవాలి. కేంద్రం నిధులు తెలంగాణ రాష్ట్ర ప్రజల అభ్యున్నతికని ఆలోచించడం మరిచి పోతున్నది. కేంద్ర ప్రభుత్వంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న స్వపక్షాన్ని ఆకర్షించడం, విపక్షాన్ని వికర్షించడం కొనసాగుతున్నది. నేటి ఎన్డిఏ ప్రభుత్వం ఏపీ, బీహార్ ఎంపీల మీద ఆధారపడడంతో ఈ రాష్ట్రాలను భాజపా పెద్దన్న పాత్రలో సంకన ఎత్తు కోవడం అనివార్యం అవుతున్నది. నాయుడు, నితీశ్లను సంతోష పెట్టడడమే భాజపా ముందున్న ప్రస్తుత కర్తవ్యంగా తోస్తున్నది. తెలంగాణ నుండి ఎనిమిది మంది భాజపా ఎంపీలు ఎన్నికై, ఇద్దరు కేంద్ర మంత్రులుగా సేవలు అందిస్తున్నప్పటికీ రాష్ట్రానికి కేటాయింపుల్లో కొంత అన్యాయం జరిగినట్లు కనిపిస్తున్నందున ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన అభిప్రాయాలను సవరించుకొని కనీసం విభజన హామీలకు నిధులు కేటాయించాలని మోదీ 3.0 ప్రభుత్వాన్ని సగటు తెలంగాణ ప్రజలు కోరుతున్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలను సమానంగా చూస్తూ పెద్దన్న పాత్రను పోషిస్తేతేనే దేశం సామాజిక న్యాయంతో కూడిన సమ్మిళిత అభివృద్ధి దిశగా పటిష్ట అడుగులు పడతాయని, దాని ఫలితంగా అసమానతలు తగ్గుతూ సమగ్రాభివృద్ధి జరుగుతుందని తెలుసుకోవలసిన సమయం ఆసన్నమైంది. కమలం, హస్తం, సైకిల్, కారు ప్రధానం కాదని తెలుసుకొంటూ సామాన్యుడి బతుకు బండి సజావుగా సాగడానికి ఇంధనం అందించే దిశగా ప్రభుత్వాలు ప్రజాస్వామ్య విలువకు పట్టం కట్టి సమ న్యాయం చేయాలని ఆశిద్దాం.

డెభ్భై ఐదు సంవత్సరాల స్వాతంత్ర్య భారతంలో అణు పరీక్షలు, చంద్రయాన్,మంగళయాన్ వంటి ప్రయోగాల ఫలితాలతో శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందిన అగ్రదేశాలకు దీటుగా మనమంతా ఎదిగాం.త్వరలోనే గగనయాన్ ప్రయోగంతో నూతన చరిత్రకు శ్రీకారం చుట్టబోతున్నాం.క్రికెట్ ఆటతో, విన్నూతనమైన సినిమాలతో విశ్వ వేదికలపై మన సత్తాను చాటాం.కానీ మనమంతా ఆందోళన చెందుతూ ఆలోచించాల్సిన విషయం ఏమిటంటే 145 కోట్ల జనాభా కలిగిన అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో మనం సాధించిన నోబెల్ బహుమతులు, ఒలింపిక్ పతకాల సంఖ్య గురించి.దీనికై మేధావులు,ప్రభుత్వాలు,నేటి యువతరం లోతుగా అధ్యయనం చేస్తూ సమగ్రమైన చర్చలతో మన సమస్యలకు పరిష్కారం వెతకాల్సిందే.ఆచరణకై అడుగులు వేయాల్సిందే.జూలై 26 నుంచి ఆగస్టు 11 వరకు త్వరలో పారిస్

## విశ్వ క్రీడల్లో మనవారు సత్తా చాటాలి..!

లో జరగనున్న విశ్వ క్రీడా సంగ్రామం ఒలింపిక్స్ పోటీలకు ఈ సారి మన దేశం నుంచి 117 మంది అథ్లెట్లు మనదేశ త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించడానికి మనందరి ఆశలు, బాధ్యతను మోస్తున్నారు.టోక్యో ఒలింపిక్స్ లో ఏడు పతకాలు సాధించిన మనం ఈసారి డబుల్ డిజిట్ పతకాలపైనే ఆశలు పెట్టుకున్నాం.ఈ ఒలింపిక్స్ పతాక దారులుగా పి.వి సింధు మరియు శరత్ కమల్,చెఫ్ ది మిషన్ గా గగన్ నారంగ్ ముందు నడవనున్నారు.మన దేశ ప్రభుత్వం కూడా ఈ సారి ఈ ఒలింపిక్స్ కోసం "టార్గెట్ ఒలింపిక్ పోడియం" పేరుతో ప్రత్యేక పథకం ప్రారంభించి నైపుణ్యం ,ప్రతిభ గల యువక్రీడాకారులను ప్రోత్సహిస్తూ అంతర్జాతీయ స్థాయిలో మన ఆటగాళ్ళకు శిక్షణ ఇప్పించారు.విశ్వసమరానికి సిద్ధం చేశారు.ఒకసారి మన ఒలింపిక్స్ పోటీలకు సంబంధించిన చరిత్రను గమనిస్తే అరకొర వసతులతో,ఆకలి బాధలతో వున్న బ్రిటిష్ వారి పరిపాలన కాలంలోనే మన జాతీయ క్రీడ హాకీ లో స్వర్ణయుగం చూశాం.ప్రముఖ దిగ్గజ ఆటగాడు ధ్యాన్ చంద్ హయాంలో వరుసగా 1928,1932,1936 ఒలింపిక్స్ లో మన హాకీ టీం మూడు స్వర్ణాలు గెలిచింది.తర్వాత రాను రాను హాకీ లో మనస్థాయి తగ్గింది. చివరి సారి మళ్ళీ టోక్యో ఒలింపిక్స్ లో హాకీలో కాంస్య పతకం సాధించాం.2008 బీజింగ్ ఒలింపిక్స్ లో షూటింగ్ విభాగంలో అభినవ్ బింద్రా స్వర్ణ పతకపు మెరుపులతో స్ఫూర్తిగా నిలిచాడు.టోక్యో ఒలింపిక్స్ లో జావెలిన్ త్రో విభాగంలో నీరజ్ చోప్రా అథ్లెటిక్స్ చరిత్రలో తొలి పసిడి పతకాన్ని సాధించి నేటి ఆధునిక భారతయువతరానికి ఆదర్శమయ్యాడు.మన తెలుగు అమ్మాయి పి.వి.సింధు బ్యాడ్మింటన్ లో రెండు పతకాలు గెలిచి నేడు స్వర్ణ పతకమే లక్ష్యంగా పారిస్ లో అడుగుపెట్టనుంది. కేవలం లక్షల సంఖ్యలో జనాభా కలిగి,సరైన వసతులు లేకున్నా,ఆకలి,నిరుద్యోగం, నిరక్షరాస్యత వంటి మహమ్మారులతో పోరాడుతున్న ప్రపంచ పటంలో చిన్న చిన్న దేశాల ఆటగాళ్ళు స్వర్ణాలు గెలుస్తున్నారు.జమైకా దేశం తరపున ఉస్సేన్ బోల్ట్ పరుగుపందెంలో పసిడి కాంతులతో చూపిన ప్రతిభ యావత్ ప్రపంచాన్నే ఆశ్చర్యపరిచింది.మన విద్యా వ్యవస్థలో ఆటలు అంతర్భాగం అయినప్పటికీ సరైన మైదానాలు,వసతులు లేక ,సరైన ప్రోత్సాహం అందక కాగితాలకే పరిమితం అయ్యాయి.యువతరం కూడా "ఆటలు మనకు అన్నం పెట్టవు కదా..!"అనే ధోరణిలో బ్రతుకాటలో ఉద్యోగవేటలో జీవితాలను నెట్టుకొస్తున్నారు.ఇక ప్రతిభ, నైపుణ్యాలను కలిగి వున్న యువతను ప్రోత్సాహించాల్సిన ప్రభుత్వాలు రాజకీయంతో ఆటలు ఆడిస్తున్నారు.రెజ్లింగ్ సంఘంలో తలెత్తిన వివాదాలు మనం చూశాం.ఏదేమైనా ఆటల్లో మనదేశం రాణించాలంటే మన ఆలోచనలు,విద్యా సంస్థల దృక్పథాలు,ప్రభుత్వాల విధానాలు ఇలాంటివి చాలా మారాల్సిందే.మనమంతా మార్చుకోవాల్సిందే .ప్రతిభానైపుణ్యాలు కలిగిన ఆటగాళ్ళకు అవార్డులతో పాటు, ఆర్థికసాయం అందించి జీవన భరోసా కలుగజేస్తే అప్పుడే మళ్ళీ మనం ఒలింపిక్స్ లాంటి పోటీల్లో అగ్రదేశాలకు దీటుగా ఎదగగలం.ఎన్ని సమస్యలు, సవాళ్లు మన ముందు వున్న ఇప్పుడు మన దేశం నుంచి పారిస్ కు వెళ్తున్న క్రీడాకారులకు మనమంతా నైతిక మద్దతు, ప్రోత్సాహం అందిద్దాం.రెజ్లింగ్,హాకీ, షూటింగ్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, బాక్సింగ్, టేబుల్ టెన్నిస్, గుర్రపుస్వారీ,గోల్ఫ్ విభాగాల్లో ఈసారి మనం పతకాల రేసులో వున్నాం.పి.వి.సింధు, మీరాబాయి చాను,నీరజ్ చోప్రా తదితరులు మళ్ళీ మన ఆశలకు సజీవ ప్రాణం పోస్తారు.ఈ ఒలింపిక్స్ లో మన తెలుగు రాష్ట్రాల నుంచి 8 మంది క్రీడాకారులు పాల్గొననున్నారు.నిఖిత్ జరీన్,ఆకుల శ్రీజ,ఇషా సింగ్ , పి.వి సింధు,సాత్విక్,జ్యోతియర్రాజు,దండిజ్యోతికశ్రీ, బొమ్మ దేవర ధీరజ్ లు ఒత్తిడి అధిగమిస్తూ చివరివరకు పోరాడి తమ పతకాల వెలుగుతో మన త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించాలని మనమంతా ఆశిద్దాం.విఖ్యాత భారతీయ తత్వవేత్త స్వామి వివేకానంద అన్నట్లు ,"శారీరక మానసిక ధృడత్వం గల భారతాన్ని విద్యాలయాల్లో,మైదానాల్లో నిర్మించగలం"పుట్ బాల్ వంటి ఆటల్లో త్వరలోనే మనం పురోగతి సాదిద్దాం.రంగం ఏదైనా ఈ ప్రపంచానికి భారతదేశం దిక్సూచి కావాలి.

చక్ దే ఇండియా.ఆల్ ది బెస్ట్ .

# కమ్యూనిస్టులకు అండ త్రోంగ్

వియత్నం కమ్యూనిస్ట్ నెత గత శుక్రవారం అనగా 19 వ తేదీ అస్తమించడం కమ్యూనిస్ట్ పార్టీకి, దేశానికి తీరని లోటు. ఈ సందర్భంగా వియత్నం దేశం గురించి టూకిగా. ఇది ఆగ్నేయ ఆసియాలో ఉన్న దేశం. పూర్తిగా పర్వతాలతో నిండిన దేశం. రాజధాని హనోయి. మాట్లాడే భాష వియత్నామిస్. మతం బౌద్ధమతం, టావో యి జం. వియత్నాం ప్రధానంగా వ్యవసాయిక దేశం. వరి విస్తారంగా పండుతుంది. మరియు చెరకు, రబ్బరు, కాఫీ పంటలు కూడ పండిస్తారు. వియత్నం, చైనా కు అనుకూలమైన దేశం. కమ్యూనిస్ట్ ప్రభావం ఎక్కువగా ఉన్న వియత్నం లో సోషలిజం ఉంది. దోపిడీ వ్యవస్థ లేదు. ప్రజలు పంటలను ఆధునాతన పద్ధతులలో పండిస్తారు. వియత్నం కు ప్రధానంగా, కమ్యూనిస్ట్ పార్టీ కి జవ సత్వాలను అందించిన నాయకుడు న్యూ గెన్ పు త్రోంగ్. అతని హయాంలో దేశం కోసం మధ్యతరగతి, శ్రామికుల, కర్షకుల సంక్షేమం కోసం పోరాటం చేశాడు. కమ్యూనిస్ట్ భావాలు మిక్కు టంగా ఉన్న వ్యక్తి. అదే చైనాతో బలమైన పునాది ఏర్పడింది. అతని మరణం కమ్యూనిస్ట్ పార్టీకి తీ రని లోటు అని జిన్ పింగ్ వ్యాఖ్యానించడం గమనార్హం. సోషలిజమ్ ప్రోత్సాహం ఇచ్చిన వ్యక్తి. త్రోంగ్ తో తమకు సాన్ని హిత్యం ఎక్కువ అని, రెండు దేశాలు మంచి పటిష్ట సంబంధాలు తో ముందుకు సాగుతున్నాయని ఈ దిశలో త్రోంగ్ మరణం తమ దేశానికి కూడ నష్టమే నని పింగ్ చెప్పాడు. పింగ్ మాట్లాడుతూ త్రోంగ్ వియత్నం కోసం, కమ్యూనిస్ట్ పార్టీ కోసం జీవితాన్ని త్యాగం చేసిన వ్యక్తి అని కొనియాడాడు. భవిష్యత్ లో రెండు దేశాలు సహకరించుకుని ముందుకు సాగుతాయని, వియత్నం కు అన్ని విధాలా అండగా ఉంటామని పింగ్ పేర్కొన్నారు. ఆయన మరణం పుడ్చలేనిది. అందు నిమిత్తం ఈ నెల 25,26 తేదీలు అనగా రెండు రోజులు సంతాప దినాలుగా ఏర్పాటు చేస్తున్నామని వియత్నం ప్రకటించింది. రాజధాని హనోయ్ లో అంతిమ సంస్కారాలు జరుగుతాయని కమ్యూనిస్ట్ పార్టీ ప్రకటించింది. ఇక్కడే కాక ఆయన స్వస్థలం లో డోంగ్ హెయ్ కమ్యూన్ లోను కూడ సంతాప కార్యక్రమాలు నిర్వహిస్తారు.చైనా కు అత్యంత ప్రాముఖ్య దేశం వియత్నం. ఎందుకంటే రెండు దేశాలలో కూడ కమ్యూనిస్ట్ భావ జాలాలు ఎక్కువగా ఉన్నాయి. అనేక విపత్కర సమయాలలో కూడ చైనా సహాయ, సహకారాలు వియత్నం కు ఉన్నాయి. ముఖ్యంగా త్రోంగ్ బాటలో జిన్ పింగ్ నడవడం, ఆయన ఆశయాలు ముందుకు తీసుకు పోవడం, వియత్నం ను ఓ బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టాలి అన్న తలంపు ఉంది. అందుకే ముందు ముందు రెండు దేశాల మధ్య సుస్థిర అభివృద్ధి, వ్యూహాత్మక భాగస్వామ్యం, పటిష్ట సంబంధాలు కొనసాగాలని జిన్ పింగ్ పేర్కొన్నారు.అసలు త్రోంగ్ అంటేనే సోషలిజమ్ నాయకుడని, అంతర్జాతీయంగా సోషలిజం కు త్రోంగ్ అందించిన సహకారం మరువలేనిది అని జిన్ పింగ్ వ్యాఖ్యణించారు. చైనా అన్ని విధాలుగా, పలు రంగాలలో వియత్నం కు సహాయం చేస్తూనే ఉంటుందని జిన్ పింగ్ చెప్పడం ఆ దేశం పట్ల, త్రోంగ్ పట్ల ఉన్న అభిమానానికి నిదర్శనం.

**కనుమ ఎల్లారెడ్డి,**
**93915 23027.**

# ఏపీ ఆర్థిక ప్రగతికి జవసత్వాలు



కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ రాష్ట్రానికి ప్రత్యేక ఆర్థిక సహకారం అందించనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ ప్రకటించటం ద్వారా తీవ్ర ఆర్థిక లోటులో వున్న రాష్ట్రానికి కొత్త జవసత్వాలు సంతరిం చుకున్నాయి. ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధికి ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.15వేల కోట్ల రూపాయిల నిధులు కేటాయిస్తూ రానున్న సంవత్సరాల్లో కూడా మరిన్ని నిధులు విడుదల చేస్తామని ప్రకటించటం హర్షణీయం . ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి , పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రత్యేక రాయితీలు కల్పించేందుకు , విశాఖ-చెన్నై ఇండస్ట్రీయల్ కారిడర్ అభివృద్ధికి నిధులు విడుదల చేస్తామని ప్రకటించటం ద్వారా రాష్ట్రాభివృధికి బాటలు వేశారు. కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి అత్యంత ప్రాధాన్యత కల్పించేలా నిధులు కేటాయించడం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవ చూపి కూటమి ప్రభుత్వం పై ప్రజలలో విశ్వాసం కలిగించటం లో తొలి విజయం సాధించారు.

**అప్పన్న గొనప 9440733620**

# బాల్యాన్ని హరిస్తున్న బడులు ! బంధీఖానా చదువులు !!

రేపటి పౌరుల గూర్చి నేడు ఆలోచించడమెందుకనే కాబోలు బాలుల అంతటా వివక్షకు గురవుతున్నారు ఆడ మగ ఉన్నవారు లేనివారు లాగానే పిల్లలను ఒక వర్గంగా ప్రత్యేకంగా చెప్పడం సమంజసంగా వుంటుందీమో! బహుశా వివక్షకు గురికాని పిల్లలు ఏ సమాజంలోనూ ఎస్థాయిలోనూ వుండరంటే అతిశయోక్తి కాదేమా ! కనీసం విద్యకు నోచుకోకుండా బాలకార్మికులుగ అనేక రంగాలలో పనిచేస్తున్న బాలల వ్యధలను గాధలను వింటూనే వున్నాం అయితే వీరంతా చదువుకోవాలని బాగుపడాలని అందరం అనుకుంటున్నాం కాని చదువుకుంటున్న బాలల పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో పాఠశాలలకు పోయే పిల్లల్ని చూసినా పాఠశాలల్లో వారు చదువుకుంటున్న స్థితులను చూసిన తెలుస్తుంది. వీపుమోత పుస్తకాలతో రెండు చేతుల్లో నీళ్ల డబ్బా టిఫిన్ బాక్స్ లతో గాడిద మోత మోస్తూ ఊపిరాడని ఆటోల్లో రిక్షాలల్లో బస్సుల్లో ఉదయాన్నే కర్మాగారాలకు వెళ్లే కార్మికుల్లాగా వెళ్లడాన్ని రోజూ చూస్తున్నదే ! ఇదే గ్రామీణ ప్రాంతాల్లో కిలోమీటర్ల కొద్దీ దూరాన్ని నడిచిపోవడం మామూలైంది ! ఇంత చేస్తేాఠశాల పరిస్థితులు వాతావరణం ఉపాధ్యాయుల తీరుఎంతో ఇబ్బందికరంగా వుంటుంది బాగా పెట్టుబడి పెట్టిన కార్పోరేటు స్థాయి పాఠశాలల స్థితి బాగున్నా ఈ పాఠశాలల విద్యార్థులు కూడా సొంతంగా తమ నీటిని తామే స్వంతంగా తీసుకొని పోవాలి మిగిలిన ప్రైవేటు పాఠశాల స్థితి ప్రభుత్వ పాఠశాలల స్థితి ప్రభుత్వ పాఠశాలల కన్నా దారుణంగా వుంటుంది జైల్ సెల్స్ లాంటి గదులు కనీస వైశాల్యం గాని కిటికీలు గాని వుండక తరగతికి తరగతికి మధ్యన కొంత మేరకే గోడలు ఒక తరగతిలో బోదిస్తే ప్రక్క తరగతులకు వినిపించడం ఆ తరగతుల బోధనకు ఆంతరాయం కలగడం బెంచికి బెంచ్ కి మధ్యన కనీస దూరం లేక పిల్లలు కదలకుండా కూర్చునే స్థితి. పైన రేకులతో ఉపిరాడకపోవడం మైదానం కాదు కదా ప్రార్థన చేసుకోవడానికి స్థలం లేక కుటుంబాల నివాసం కోసం కట్టిన కొంపల్లో పాఠశాలలు నడపడం విద్యార్థుల పాలిట శాపంగా మారింది. పట్టణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలు కూడా అన్నీ ఈ కోవలోకే వస్తాయి ఇప్పటికి నేలమీద కూర్చొని చదువుకునే ప్రభుత్వ పాఠశాలలు ఎన్నో వున్నాయి. పనికిరాని అనేక పథకాలను చేపట్టే ప్రభుత్వం కనీసం ఫర్నిచర్ కోసం ఆలోచించలేక పోతున్నది.ఇక్కడ చదువు విషయం ఎంత చెప్పుకున్నా తక్కువే! స్థాయికి మించిన పాఠశాల పుస్తకాల భారం విపరీతమైన ఇంటిపని విద్యార్థులకి శారీరక శ్రమతో పాటు మానసిక వత్తిడిని కలిగిస్తూన్నాయి దీనికితోడు ఉపాధ్యాయులు రకరకాల శిక్షలతో విద్యార్థులను నిత్యంక్రుంగదీస్తున్నారు దీనితో విద్యార్థుల సృజనశక్తి పెరగకపోగా మరింతగా దెబ్బతింటున్నది ఇక ప్రైవేటు పాఠశాలల్లోనయితే పరీక్షలు విద్యార్థులకు శాపంగా మారాయి స్లిప్ టెస్ట్ లని వారాంత పరీక్షలని అసైన్మెంటులని ఉన్న పరీక్షలకు అదనంగా నిర్వహిస్తూ విద్యార్థులకు ఊపిరిసలుపుకోకుండా చేస్తున్నారు సంవత్సరమంతా జరగాల్సిన బోధనను కుదించి డిసెంబర్ కే ముగించడం జనవరి నుంచి రివిజన్ చేయించి విద్యార్థిని స్వతహాగా ఆలోచించకుండా చేయడం జరుగుతోంది ఇదే విధానం సరైందని భావిస్తూ ప్రభుత్వ పాఠశాలలు కూడా డిసెంబర్ కే సిలబస్ పూర్తిచేయాలని అధికారులు ఆదేశంచడం అశాస్త్రియమే! ఈ విధంగా సిలబస్ పూర్తిచేయడం పరీక్షలు నిర్వహించడం రిజల్టును టార్గెట్ గా పెట్టడం ఇతర పాఠశాలలతో పోటీ పడాలనే మార్కెటుతత్వం ఉపాధ్యాయులపై విపరీతమైన వత్తిడిని కలిగించడంలో ఉపాధ్యాయుల విద్యార్థుల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి విద్యార్థులు ఉత్పత్తి వస్తువుగా చూడబడటం మొదలైంది ఆ ఉత్పత్తి వస్తువు నాణ్యతతో ఉంటే మార్కెటింగ్ బాగా జరిగి లాభాలు వస్తాయనే విధంగా విద్యార్థులును పోటీకి తయారుచేయటం పోటీకి తట్టుకోలేకపోతే నిలబడకపోతే శిక్షించడం కూడా జరుగుతున్నది ఈ శిక్షలస్థాయి ఫలితాలను కార్పోరేట్ కాలేజీల్లో ఆత్మహత్యం రూపంలో చూస్తునే వున్నాం పాఠశాలల్లో ఎలాంటి శిక్షలు వేయవద్దని ఆదేశాలు వచ్చినా అవి ఆచరణలో ఎక్కడా కనపడడం లేదు మెజారిటీ ఉపాధ్యాయుల చేతిల్లో కట్టే లేకుండా తరగతి గదికి పోనేలేరు దాదాపు ఓ పోలీసు పాత్రను ఉపాధ్యాయులు పాఠశాలలో పోషిస్తున్నారు చదువులో తెలివితేటలున్న విద్యార్థులకు తప్ప బలహీనంగా ఉన్న విద్యార్థులకు రోజు పాఠశాల ఓ పోలీసు ఠణనే ఇంట్లో తల్లిదండ్రులు పాఠశాలలో ఉపాధ్యాయులు ఏదోరకమైన శిక్షలు వేస్తూనే వుంటారు తను గోడును ఎవరికి చెప్పుకోవాలో విద్యార్థులకు తెలియనిస్థితి ఈ శిక్షలు కూడా ఎలా వుంటాయంటే తోటీ విద్యార్తుల ముందే ఇబ్బందులకు గురిచేయడం అవమానించడం జరుగుతోంది తల్లిదండ్రులు కూడా వీటిని సమర్థిచడం జరుగుతున్నది కొట్టుతేనైనా పిల్లలకు చదువు రావాలని తల్లితండ్రులు కోరుకోవడం ఎక్కువెంది దిన్ని అసరాగా తీసుకొని ఉపాధ్యాయులు విద్యార్థుల్ని కొట్టడం ఓ హక్కుగా భావించటం జరుగుతున్నది దీన్న నివారించడం కాదు ఆలోచించడమే, ఓ అసమాజ విషయంగా భావించే సమాజం వచ్చింది ఇది నిజంగా పిల్లల దౌర్భాగ్యమే గత రెండు దశాబ్దాకాలంగా చదువుల్లో పోటీతత్తం పెరగడంతో ఆటపాటలు పాఠశాలల్లో కనుమరుగయ్యాయి పాఠశాలల్లో పి.ఇ.టి పోస్టు అలంకారప్రాయంగా మారింది ఎవరైనా ఆడిస్తే చదువు కుంటుపడుతుదని భావించే స్థితికి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు రావడం జరిగింది పాఠశాల సమయం ఇంటిదగ్గరా పూర్తిగా చదువుకే కేటాయించడతో ఆటపాటలకు విద్యార్థిలు దూరమయ్యారు గతంలో విహారయాత్రలని స్కూల్ డే లని జరిగేవి ఇప్పుడు వూసే లేదు పాఠశాల తెరిచింది మొదలు వేసవి దాక బోధనే బోధన !

**బి. ప్రవీణ్ 8142460664**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## ఐదో రోజూ నష్టాలే

**దేశీయ స్టాక్ మార్కెట్ ఇబ్బందుల్లో సూచీలు**

**సెన్సెక్స్ 109 పాయింట్లు, నిఫ్టీ 7 పాయింట్లు నష్టం.**

ముంబయి స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, మూలధన లాభాలపై బడ్జెట్లో పన్ను ప్రతిపాదించడం వంటి కారణాలతో గురువారం ఉదయం భారీ నష్టాలతో సూచీలు ట్రేడింగ్ను ఆరంభించాయి. యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్లో అమ్మకాలు సూచీలను పడేయగా.. టాటా మోటార్స్, ఎల్అండ్టీ స్టాక్స్ దన్నుగా నిలిచాయి. దీంతో భారీ నష్టాల నుంచి సూచీలు గట్టెక్కాయి. నిఫ్టీ 24,400 స్థాయిని నిలుపుకొంది. సెన్సెక్స్ ఈ గురువారం 79,542.11 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,148.88) నష్టాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం నష్టాల్లో కొనసాగినప్పటికీ.. నష్టాలు క్రమంగా తగ్గుతూ వచ్చాయి. చివరికి 109.08 పాయింట్ల నష్టంతో సెన్సెక్స్ 80,039 వద్ద వద్ద స్థిరపడింది. నిఫ్టీ 7.40 పాయింట్ల నష్టంతో 24,406.10 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.17గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, ఎల్అండ్టీ, సన్ఫార్మా, కోటక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. యాక్సిస్ బ్యాంక్, నెస్లే ఇండియా, టైటాన్, ఐసీఐసీఐ బ్యాంక్, టాటా స్టీల్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 80.22 డాలర్లు వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయంగా బంగారం ధర కాస్త తగ్గుముఖం పట్టింది. ఇన్నాళ్లూ ఔన్సు బంగారం ధర 2400 డాలర్లపైన ట్రేడవుతూ రాగా.. ప్రస్తుతం 2371 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. దేశీయంగా కస్టమ్స్ సుంకం తగ్గించడంతో బంగారం ధరలు దిగివచ్చాయి. దీంతో బంగారం దుకాణాలు కిటకిటలాడుతున్నాయి.



## ఎన్జె వెల్త్ విజయ కథనాలు

మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్ పాటిల్ తన సేల్స్ టీమ్ ని వారి వీక్లీ మీటింగ్ కోసం సమీకరించడంతో బెంగళూరులో సోమవారం ఉదయం సందడిగా ఉంటుంది. దాదాపు రూ.345 కోట్ల విలువైన ఆకట్టుకునే ఏయూఎం (నిర్వహణలో ఉన్న ఆస్తులు), రూ.3.80 కోట్లకు పైగా నెలవారీ మ్యూచువల్ ఫండ్ సిప్ బుక్ తో పాటిల్ కు 4,000 మందికి పైగా ఇన్వెస్టర్ల భారీ కస్టమర్ బేస్ ను నిర్వహించడంలో ఈ దినచర్య కీలక పాత్ర పోషించింది.పాటిల్ కథ వినయపూర్వకమైన ప్రారంభాలు మరియు గణనీయమైన ఎదుగుదలలో ఒకటి. ఏరోనాటికల్ ఇంజనీర్, ఎంబీఏ (ఫైనాన్స్) గ్రాడ్యుయేట్ అయిన ఆయన 2008లో సొంతంగా మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూషన్ వ్యాపారాన్ని ప్రారంభించడానికి ఫైనాన్షియల్ అనలిస్టా తన సౌకర్యవంతమైన ఉద్యోగాన్ని వదులుకున్నారు. నేడు ఇండస్ట్రీలో తనకంటూ ఓ గౌరవప్రదమైన పేరు సంపాదించుకున్నాడు.అదేవిధంగా గుజరాత్ లోని కొల్హాపూర్ లో వినోద్ దాదాపు 1,000 మంది ఇన్వెస్టర్ల నుంచి రూ.113 కోట్ల ఏయూఎంతో మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూషన్ వ్యాపారాన్ని ప్రారంభించారు. ఆయన మాటల్లోనే చెప్పాలంటే వినోద్ తన ప్రయాణాన్ని ప్రారంభించినప్పుడు సాధించిన విజయం ఒకప్పుడు అసాధ్యమైన కల.భారతదేశంలో అతిపెద్ద మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్లలో ఒకటైన ఎన్జె వెల్త్ తో పాటిల్ మరియు వినోద్ ల అనుబంధం. ఎన్జే వెల్త్కు దేశవ్యాప్తంగా దాదాపు 175 ప్రాంతాల్లో 32,000 యాక్టివ్ ఎన్జే వెల్త్ పార్టనర్స్ లేదా మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారు. 2003లో ఏర్పాటైన ఎన్జే వెల్త్ నేడు సుమారు రూ.1.39 లక్షల కోట్ల ఏయూఎంను నిర్వహిస్తూ 26.4 లక్షల మంది ఇన్వెస్టర్లకు సేవలు అందిస్తోందిఎన్జె వెల్త్ ప్రయాణం నిజంగా స్ఫూర్తిదాయకం. సూరత్, నవ్సారిలకు చెందిన ఇద్దరు స్నేహితులు నీరజ్ చోక్సీ, జిగ్నేష్ దేశాయ్ స్థాపించిన ఈ కంపెనీ పెట్టుబడిదారులకు ఆర్థిక ఉత్పత్తులను పంపిణీ చేయాలనే ఉద్దేశంతో 1994లో ప్రారంభమైంది. మ్యూచువల్ ఫండ్స్ సామర్థ్యాన్ని గుర్తించిన వీరిద్దరూ ఈ విభాగంపై పూర్తిగా దృష్టి సారించాలని నిర్ణయించి ఎన్జే వెల్త్ ప్లాట్ఫామ్ ఏర్పాటుకు మార్గం సుగమం చేశారు.

## వీట్ బ్రాండ్ అంబాసిడర్ సారా అలీ ఖాన్



కేశాల ఉత్పత్తులలో నాయకునిగా కొనసాగుతున్న వీట్, తమ సాటిలేని కొత్త శ్రేణి, వీట్ ప్యూర్ ను ఈరోజు ముంబయిలో జరిగిన ప్రత్యేకమైన కార్యక్రమంలో విడుదల చేసింది. కార్యక్రమానికి బాలీవుడ్ లో పేరు గాంచిన మరియు వీట్ బ్రాండ్ అంబాసిడర్, సారా అలీ ఖాన్ హాజరయ్యారు మరియు సౌందర్య ఔత్సాహికులు మరియు ఔత్సాహిక ప్రేక్షక ప్రభావితదారుల సమక్షంలో ఉత్పత్తిని విడుదల చేసారు నటి మరియు బ్రాండ్ అంబాసిడర్ సారా అలీ ఖాన్ ఉత్పత్తి విడుదల చేసిన సమయంలో తమ ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ , " నేను ఎప్పుడూ వీట్ కుటుంబంలో అంతర్భాగంగా ఉన్నాను మరియు ఆధునిక మహిళల అవసరాలకు ఇది ఏ విధంగా ఎల్లప్పుడూ సేవలు అందించిందో నేను చూసాను. అనవసరమైన జుత్తు తొలగింపు పని అనేది ప్రతిసారీ సమయాన్ని వృధా చేసే సెలూన్ అప్పాయింట్మెంట్స్ ను తీసుకోవడానికి మనకు సమయం ఉండని విషయం. చర్మంపై సున్నితంగా పని చేసే సులభమైన మరియు ప్రభావవంతమైన హెయిర్ రిమూవల్ పరిష్కారాన్ని కోరుకునే మహిళల కోసం వీట్ ప్యూర్ ఒక అపురూపమైన బహుమతి." అన్నారు.

### సమగ్ర శిక్ష తెలంగాణతో

## ఉద్యమ్ లెర్నింగ్ భాగస్వామ్యం




హైదరాబాద్ : 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి గ్రేడ్ 11 విద్యార్థుల కోసం అంకురం బిజినెస్ ఇన్నోవేటర్స్ ప్రోగ్రామ్ మరియు గ్రేడ్ 9 విద్యార్థుల కోసం అంకురం ఎంట్రప్రెన్యూరియల్ మైండ్సెట్ ప్రోగ్రామ్ను హైదరాబాద్లోని టి-హబ్లోని అంకురం ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమం తెలంగాణలోని 33 జిల్లాల్లోని 409 పాఠశాలల్లోని గ్రేడ్ 11 మరియు గ్రేడ్ 9 విద్యార్థులలో వ్యవస్థాపక ఆలోచనలను పెంపొందించడంతోపాటు 21వ శతాబ్దపు నైపుణ్యాలను అభివృద్ధి చేస్తుంది.గత సంవత్సరం 35 పాఠశాలల నుండి 2,800 మంది విద్యార్థులు పాల్గొనటం తో కార్యక్రమం విజయవంతమైందని వెల్లడించారు. గ్రేడ్ 11 కు చెందిన విద్యార్థుల టాప్ 20 వ్యాపార ఆలోచనలు ప్రదర్శించబడ్డాయి, సమగ్ర శిక్షా తెలంగాణ నుండి 995 మంది విద్యార్థులు సీడ్ మనీని అందుకున్నారు. ఉద్యమ్ లెర్నింగ్ ఫౌండేషన్, ఇంక్విలాబ్ ఫౌండేషన్, వై-హబ్ మరియు ఓక్నార్త్ భాగస్వామ్యంతో సమగ్ర శిక్షా తెలంగాణా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి 200 మందికి పైగా హాజరయ్యారు.ఉద్యమ్ లెర్నింగ్ ఫౌండేషన్ యొక్క సీఈఓ %డ% వ్యవస్థాపకులు మేకిన్ మహేశ్వరి మాట్లాడుతూ, "తెలంగాణలోని 35 ప్రభుత్వ పాఠశాలల్లో పైలట్ ప్రాజెక్ట్ గా ప్రారంభించబడిన కార్యక్రమం ఇప్పుడు మొత్తం 33 జిల్లాల్లో 409 పాఠశాలల్లో 9 మరియు 11వ తరగతులు కు చెందిన దాదాపు 50,000 మంది విద్యార్థులను చేరుకునేందుకు సిద్ధంగా ఉంది. భారతదేశం అంతటా వ్యవస్థాపక ఆలోచనా ధోరణి నిర్మాణం లో ఉద్యమ్ యొక్క అనుభవాన్ని , తెలంగాణా పరంగా ఇంక్విలాబ్స్ యొక్క బలమైన అవగాహన మరియు వై -హబ్ యొక్క తెలంగాణ ఇన్నోవేషన్ మరియు స్టార్టప్ ఎకోసిస్టమ్తో అనుసంధానంతో దీన్ని వ్యాప్తి చేయటం ద్వారా మేము పాఠశాలలో వ్యాపార పర్యావరణ వ్యవస్థ ను సైతం అభివృద్ధి చేస్తున్నాము" అని అన్నారు.
ఇంక్వి-ల్యాబ్ కో-ఫౌండర్, వివేక్ పిద్దెంపల్లి మాట్లాడుతూ యువ పారిశ్రామికవేత్తల జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకురావాలని మేము భావిస్తున్నామన్నారు. ఓక్నార్త్కు చెందిన సిఎస్ఆర్ హెడ్ తారా చంద్ మాట్లాడుతూ "యువకులలో వ్యవస్థాపకత మరియు ఆవిష్కరణలను పెంపొందించడానికి కట్టుబడి ఉన్నామన్నారు.

## ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్స్ నూతన వ్యాపార ప్రీమియం రూ. 7,033 కోట్లు



దేశంలోని ప్రముఖ జీవిత బీమా సంస్థల్లో ఒకటైన ఎస్ బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, జూన్ 30, 2024తో ముగిసిన కాలానికి నూతన వ్యాపార ప్రీమియం రూ. 7,033 కోట్లు నమోదు చేసింది. జూన్ 30, 2023తో ముగిసిన కాలానికి ఇది రూ. 6,207 కోట్లు గా వుంది. రెగ్యులర్ ప్రీమియం జూన్ 30, 2023తో ముగిసిన కాలం తో పోలిస్తే 19% పెరిగింది. రక్షణపై స్పష్టమైన దృష్టిని ఏర్పరుచుకున్న, ఎస్ బిఐ లైఫ్ ప్రొటెక్షన్ నూతన వ్యాపార ప్రీమియం జూన్ 30, 2024తో ముగిసిన కాలానికి రూ. 720 కోట్లు నమోదు చేసింది. ప్రొటెక్షన్ ఇండివిడ్యువల్ నూతన వ్యాపార ప్రీమియం జూన్ 30, 2024తో ముగిసిన కాలానికి రూ. 150 కోట్లు గా వుంది. ఇండివిడ్యువల్ నూతన వ్యాపార ప్రీమియం జూన్ 30, 2023తో ముగిసిన సంబంధిత కాలంతో పోలిస్తే 17% వృద్ధితో రూ. 4,749 కోట్లు గా నిలిచింది. ఎస్ బిఐ లైఫ్ యొక్క పన్ను తర్వాత లాభం జూన్ 30, 2024తో ముగిసిన కాలానికి రూ. 520 కోట్లు. కంపెనీ యొక్క సాల్వెన్సీ రేషియో జూన్ 30, 2024 నాటికి రెగ్యులేటరీ అవసరాలైన 1.50కి బదులుగా 2.01 వద్ద పటిష్టంగా కొనసాగుతోంది.ఎస్ బిఐ లైఫ్ యొక్క ఏయుఎం కూడా డెట్-ఈక్విటీ మిశ్రమం 62:38 తో జూన్ 30, 2023 నాటికి 3,28,283 కోట్లు నుంచి 26% వృద్ధితో రూ. 4,14,772 కోట్లు గా జూన్ 30, 2024 నాటికి నిలిచింది. . డేబ్ట్ పెట్టుబడులలో 95% పైగా ఏఏఏ మరియు సావరిన్ ఇన్స్ట్రుమెంట్స్ లో ఉన్నాయి.

## వెస్టరెన్ డిజిటల్ సిసిటివికి అదనపు స్టోరేజ్




ట్రాఫిక్ సిగ్నల్స్ నుంచి షాపింగ్ సెంటర్స్, స్కూల్స్ మరియు ఇల్లు ఇలా అన్ని చోట్ల సి సి టి వి లు ఎక్కువగా ఉంటున్నందువల్ల సరైన స్టోరేజ్ పరిషకారాన్ని ఎంచుకోవడం అనేది చాలా ముఖ్యంగా మారింది. అన్ని స్టోరేజ్ డ్రైవ్లను సృష్టించడం సమానంగా జరగదు, తనిఖీ కోసం నిర్దిష్టంగా ఎంచుకున్న వాటి యొక్క పనితీరు సి సి టి వి సిస్టమ్ కి నమ్మకంగా ఉంటుంది మరియు అది పనితీరు ని మెరుగుపరుస్తుంది. డబ్ల్యూ డి పర్పుల్ ప్రో డ్రైవ్ లు 22 టిబి స్మామర్థ్యం తో అందుబాటులో ఉంటాయి. వాటిని 24/7 వీడియో స్ట్రీమింగ్ కోసం తయారు చేయబడ్డాయి ,అరియు అవి సుమారు సంవత్సరానికి 550 టిబి మద్దతు ని అందిస్తాయి. ఈ డ్రైవ్స్ మెరుగైన మన్నిక ని మరియు సామర్థ్యాన్ని అందిస్తాయి. అవి విశ్రుతమైన వీడియో సమాచారాన్నిక్లిష్ట పరిస్థితులలో కూడా నిల్వ చేస్తాయి మరియు రికార్డ్ చేస్తాయి. వాటి యొక్క కనిష్ట శక్తి కరెంట్ వాడుక ని మరియు వేడి ఉత్పన్నత ని తగ్గిస్తాయి. అవి చక్కగా పని చేస్తాయి మరియు సమాచారాన్ని పరిరక్షించి సిస్టమ్ విఫలత ని తగ్గిస్తాయి. ఆల్ ఫ్రేమ్ ౼తో ఏ ఐ టెక్నాలజీ ఈ డ్రైవ్స్ ని ఏ టి ఏ స్ట్రీమింగ్ కి మెరుగుపరుస్తుంది, ఫ్రేమ్ విఫలత ని తగ్గిస్తుంది మరియు డీప్ లెర్నింగ్ యనలిటిక్స్ కోసం 32 ఏ ఐ స్ట్రీమ్స్ కి మద్దతును ఇస్తుంది. ఈ హార్డ్ డిస్క్ లు మాత్రమే కాకుండా డబ్ల్యూ డి పర్పుల్ ఎస్ సి క్యు డి 101 అల్ట్రా ఎన్యురెన్స్ మైక్రో ఎస్ డి కార్డ్ లు ఆయన కెమెరా స్టోరేజ్ సమర్థ్యాల తో పాటు సుమారు 1 టి బి స్టోరేజ్ సామర్థ్యాన్ని కూడా అందిస్తాయి. ఇవి సర్విలెన్స్ సిస్టమ్స్ యొక్క సవాళ్ల కోసం తయారు చేయబడ్డాయి. ఈ మయిరకో ఎస్ డి కార్డ్లు ఎక్కడా చూడని పనితీరు ని, మన్నిక ని అన్ని పర్యావరణాల్లో అందిస్తాయి. అల ఎలాంటి కెమెరా ప్లేస్మెంట్ లను అయినా చక్కగా అందిస్తుంది. "వెస్టరెన్ డిజిటల్ డబల్యు డి పర్పుల్ పోర్ట్ఫోలియో అనేది సి సి టి వి సెట్ అప్ ల అవసరాలకు అనుగుణంగా డిజైన్ చేయబడినది", అని వెస్టరెన్ డిజిటల్ ఇండియా యొక్క సీనియర్ డైరెక్టర్ ఖాలిద్ వని అన్నారు. "డబ్ల్యూ డి పర్పుల్ ప్రో స్మార్ట్ వీడియో హెచ్ డి డి లు 22 టి బి సమర్థ్యం తో 24/7 అందుబాటు తో వస్తాయి, అదే డబ్ల్యూ డి పర్పుల్ మైక్రో ఎస్ డి కార్డ్లు ఎక్కడా చూడని పనితీరు ని అందిస్తాయి. ఈ పరిష్కారాలు ఎలాంటి అంతరాయం లేని వీడియో ప్లే బ్యాక్ ని మరయు మెరుగైన యనలిటిక్స్ ని అందిస్తాయి. అల అది ఆధునిక సర్విలెన్స్ సిస్టమ్స్ కి తగ్గట్టు తయారు చేస్తుంది."ఒక్క ముక్కలో చెప్పాలి అంటే వెస్టరెన్ డిజిటల్ సర్విలెన్స్ యొక్క గ్రేడ్ చేసిన స్టోరేజ్ పరిష్కారాలతో పాటు డబల్యు డి పర్పుల్ ప్రొ హెచ్ డి డి లు మరియు డబల్యు డి పర్పుల్ ఎస్ సి క్యు డి 101 మైక్రో ఎస్ డి కార్డ్ లు కూడా సి సి టి వి సిస్టమ్ లను మెరుగైన విధంగా నడపడానికి చాలా అవసరం. ఇవి ఏ పర్యావరణంలో అయినా చాలా ముఖ్యమైన వీడియో సమాచారాన్ని కపడతాయి.

## 2.7 మిలియన్ల కస్టమర్లతో 9 వసంతంలోకి నెక్సా




న్యూఢిల్లీ : 'కొత్త' కోరుకునే వారికి అందించాలనే తత్వశాస్త్రంతో 2015లో ప్రారంభించబడిన నెక్సా భారతదేశంలో విజయవంతమైన తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ ప్రీమియం రీటైల్ ఛానెల్ వినియోగదారులకు ప్రపంచ ఆటోమోటివ్ రిటైల్ అనుభవాన్ని అందించడానికి ఉద్దేశించబడింది, ఇది వినూత్న సాంకేతికత, సాటిలేని ఆతిథ్యం మరియు కనికరంలేని కస్టమర్-కేంద్రీకృతం. 2.7 మిలియన్ల కస్టమర్లకు మొబిలిటీ ఆనందాన్ని పంచుతూ, దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న కార్ రిటైల్ బ్రాండ్లలో నెక్సా ఒకటిగా నిలిచింది. దీనికి అదనంగా, నెక్సా మారుతి సుజుకికి కీలకమైన వృద్ధి డ్రైవర్గా ఉంది, కార్మేకర్ యొక్క మొత్తం ప్యాసింజర్ వాహన విక్రయాలలో 31.88% వాటాను కలిగి ఉంది. మారుతి సుజుకి విజయంలో నెక్సా పోషించిన కీలక పాత్రను ఇది నొక్కి చెబుతుంది.ఈ సందర్భంగా మారుతీ సుజుకి ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ %డ% సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మిస్టర్ పార్థో బెనర్జీ మాట్లాడుతూ ""క్రియేట్' యొక్క తత్వశాస్త్రం ద్వారా నడపబడింది. ఇన్స్పైర్', నెక్సా అనేది మాకు కేవలం రిటైల్ ఛానెల్ మాత్రమే కాదు. 2.7 మిలియన్ల కంటే ఎక్కువ మంది కస్టమర్లకు మొబిలిటీ ఆనందాన్ని పంచడంలో ఇది అత్యుత్తమంగా ఉంది. దేశవ్యాప్తంగా 498 రిటైల్ ఛానెల్లతో, ప్రీమియం ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్ను చూస్తున్న పట్టణేతర కేంద్రాలలో కూడా వినియోగదారులను ఆకర్షించడంలో నెక్సా విజయవంతమైంది. నెక్సా పోర్ట్ఫోలియోలోని ప్రతి మోడల్ ఆధునిక ఫీచర్లు మరియు సాంకేతికతను విశ్వసనీయతతో మిళితం చేసే వాహనాలను కోరుకునే నేటి వివేకం గల వినియోగదారుల యొక్క డైనమిక్ జీవనశైలి మరియు ప్రాధాన్యతలతో ప్రతిధ్వనించేలా సూక్ష్మంగా రూపొందించబడింది. గ్రాండ్ విటారా, ఫ్రాంక్స్, జిమ్నీ మరియు ఇన్విక్టో వంటి మోడళ్ల జోడింపు మా లైనప్ను మరింత సుసంపన్నం చేసింది, వినియోగదారులకు డబ్బుకు అద్భుతమైన విలువను అందించే మరిన్ని ఎంపికలను అందిస్తుంది.

## నగదు చిల్లర లావాదేవీలను ఏకం చేసే కొత్త క్రెడ్

శ్రీమంతులకు అత్యంత రివార్డులు అందించే చెల్లింపుల ప్లాట్ఫారం క్రెడ్ , ఇప్పుడు నగదు నిర్వహణ అనుభవంలో మార్పులు తీసుకువచ్చేలా తీర్చిదిద్దారు. వ్యక్తిగతంగా నగదు నిర్వహణను భయపెట్టేలా కాకుండా, స్ఫూర్తిదాయకంగా క్రెడ్ చేస్తుంది. ఆర్థిక పురోగతికి విశ్వసనీయ, తెలివైన మరియు సహాయక మార్గదర్శిగా ఇది నిలుస్తుంది.నగదు నిర్వహణకు పరిపాలనాపరమైన పర్యవేక్షణ సమయం మరియు సంపదతో విపరీతంగా పెరుగుతుంది. కాలక్రమేణా, లావాదేవీలు పలు ఖాతాలుగా విడిపోతాయి: ఇక్కడ వార్తాపత్రిక సభ్యత్వం, మరోచోట ఎస్ఐపి చెల్లింపు, ఇతర అంశాలకు అనుగుణంగా ఆందోళన రెట్టింపు అవుతుంది. తక్కువ విశ్వాసంతో కూడిన ఆర్థిక నిర్ణయాలు - సగటు వినియోగదారుడు ప్రతి నెలా ది200 తీసుకుంటాడు- ఇది కాంపౌండింగ్ను దెబ్బతీస్తుంది మరియు వారి లక్ష్యాల నుంచి దృష్టి మరల్చుతుంది. భారతదేశంలోని 10 మంది సంపన్నులలో దాదాపు 7 మంది పలు బ్యాంక్ ఖాతాలు, వాలెట్లు మరియు యూపీఐ ఐడీ లలో వివిధ రకాల ఆర్థిక సదుపాయాలను అందుకుంటున్నారు. క్రెడ్ మనీ బ్యాంకు ఖాతాల వ్యాప్తంగా బ్యాలెన్సు, లావాదేవీలు మరియు ప్యాటర్న్ల ఏకీకృత వీక్షణతో ఆర్థిక నిర్ణయం తీసుకోవడంలో ఘర్షణను తొలగిస్తుంది. ప్రతి డేటా పాయింట్ను కార్యాచరణ ఇన్పుట్లుగా మార్చే అధునాతన డేటా సైన్స్తో సభ్యులు ప్రయోజనం పొందుతూ, దానితో వారు తమ జీవితాలను మరింత మెరుగ్గా ప్లాన్ చేసుకోవచ్చు. ప్రతిసారీ సమయానికి చెల్లింపులు పునరావృత చెల్లింపులు %-% సిప్ల లు, ఈఎంఐ లు, అద్దె, సిబ్బంది జీతాలు లేదా బీమా ప్రీమియంలు - సంపద పెరుగుతున్న కొద్దీ విస్తరిస్తాయి. క్రెడ్ మనీ రిమైండర్లు, అప్డేట్లను పంపుతుంది. క్రెడ్ యూపీఐ తో నేరుగా పని చేసేందుకు సులభమైన మార్గాలను అందిస్తుంది. కనుక, సభ్యులు ఇకపై వారి తలపై తేదీలు, మొత్తాలు లేదా ఖాతాలతో తలమునకలు అవ్వవలసిన అవసరం లేదు. క్రెడ్ మనీతో, ప్రతి చెల్లింపు - కేవలం క్రెడిట్ కార్డ్ బిల్లులే కాదు - అధిక ఆర్థిక విశ్వాసం కోసం ఇన్పుట్ అందిస్తుంది.

### 2024 ఒలింపిక్ క్రీడలకు అధికారిక కాఫీ భాగస్వామిగా

## కోస్టా కాఫీ-ఇండియన్ బారిస్టాస్




కోస్టా కాఫీ పారిస్ 2024 ఒలింపిక్ గేమ్స్కు అధికారిక కాఫీ భాగస్వామి అయినందుకు చాలా ఉత్సాహంగా ఉంది, కాఫీ సంస్కృతిని ప్రోత్సహించడంలో మరియు ప్రపంచవ్యాప్తంగా భారతీయ బారిస్టాలకు ఒక కేంద్ర వేదికను అందించడంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా చెప్పుకోవచ్చు. ఆరు దేశాలకు చెందిన 130 కోస్టా కాఫీ టీమ్ సభ్యులు ఆరు కియోస్క్లు మరియు 110 కంటే ఎక్కువ సెల్ఫ్-సర్వ్ పాక్టో మెషీన్లను ఉపయోగించి ప్యారిస్ అంతటా ఏడు ప్రదేశాలలో ప్రేక్షకులు మరియు ఆటగాళ్లకు అత్యుత్తమ వేడి మరియు చల్లటి పానీయాల అనుభవాలను అందిస్తారు. ఈ భాగస్వామ్యంలో భాగంగా, కోస్టా కాఫీ మూడు అద్భుతమైన భారతీయ బారిస్టాలు: అమీర్ ఫయాజ్, మల్లికా త్రిపుర మరియు అభిషేక్ కుమార్ ను పరిచయం చేసింది. ఈ ప్రతిభావంతులైన వ్యక్తులు తమ నైపుణ్యాలను మెరుగుపర్చడానికి మరియు కోస్టా కాఫీ యొక్క టీమ్వర్క్ మరియు ఎక్సలెన్స్ విలువలను అందించచడానికి కఠినమైన శిక్షణ పొందారు. టీమ్ సభ్యులు ఈ సైట్ సజావుగా కొనసాగేట్లు చూస్తారు. అథ్లెట్లు మరియు ప్రేక్షకుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన కాఫీ మాస్టర్క్లాస్లను హోస్ట్ చేస్తారు. కోస్టా కాఫీ టీమ్లోని ఎంపిక చేసిన సభ్యులు ఒలింపిక్ క్రీడల సమయంలో టార్చ్ని తీసుకెళ్లే అద్భుతమైన అవకాశాన్ని కలిగి ఉంటారు, ఇది గేమ్ల చుట్టూ ఉన్న ఉత్సాహాన్ని మరింత పెంచుతుంది. వినయ్ నాయర్, జనరల్ మేనేజర్, ఇండియా %డ% ఎమర్జింగ్ ఇంటర్నేషనల్. కోస్టా కాఫీ, కోకా-కోలా ఇలా వ్యాఖ్యానించారు, పారిస్ 2024 ఒలింపిక్ క్రీడలకు అధికారిక కాఫీ భాగస్వామిగా ఉంటున్నందుకు మేము చాలా గర్విస్తున్నాము. ఈ అవకాశం ప్రతిష్టాత్మక అంతర్జాతీయ వేదికపై మన భారతీయ బారిస్టాస్ నైపుణ్యాలు మరియు సృజనాత్మకతను ప్రదర్శించడమే కాకుండా, మా ప్రతిబావంతులైన జట్టు సభ్యుల పట్ల మా అంకితభావాన్ని కూడా ప్రదర్శిస్తుంది. శ్రేష్ఠత పట్ల వారి నిబద్ధతకు మేము రివారును అందజేస్తున్నాము, సమగ్రమైన సంస్కృతిని పెంపొందించాము మరియు ఈ అద్భుతమైన అవకాశాన్ని వారికి ఇవ్వడం ద్వారా వారి పురోగతిలో పెట్టుబడి పెట్టాము."

### కేబీసీ గ్లోబల్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీఈఓగా

## ముత్తుసుబ్రమణియన్ హరిహరన్

కేబీసీ గ్లోబల్ లిమిటెడ్ (గతంలో కర్దా కన్స్ట్రక్షన్ లిమిటెడ్ అని పిలిచేవారు) బీఎస్ఈ - 541161, నిర్మాణ, రియల్ ఎస్టేట్ అభివృద్ధి రంగంలో ప్రముఖ సంస్థ, ముత్తుసుబ్రమణియన్ హరిహరన్ ను కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు సిఇఒగా నియమించడానికి, జూలై 08, 2024 న జరిగిన డైరెక్టర్ల బోర్డు సమావేశంలో ఆయన నియామకాన్ని ధృవీకరించారు. ఈ నియామకం 09 జూలై 2024 నుండి అమలులోకి వచ్చింది, వచ్చే సర్వసభ్య సమావేశం తేదీ వరకు ఆయన పదవిలో కొనసాగుతారు ముత్తుసుబ్రమణియన్ హరిహరన్ కంపెనీ నిర్దేశించిన గ్లోబల్ బిజినెస్ డెవలప్ మెంట్ కు నాయకత్వం వహించడం మరియు కంపెనీ యొక్క వ్యూహాత్మక ప్రణాళికను అమలు చేయడం మరియు సంస్థ యొక్క దార్శనికత, మిషన్ మరియు వ్యూహాత్మక లక్ష్యాలను అభివృద్ధి చేయడం మరియు కమ్యూనికేట్ చేయడం బాధ్యత వహిస్తారు.వ్యాపార విస్తరణకు కొత్త అవకాశాలను అన్వేషించాలనే ఉద్దేశంతో, కంపెనీ ముంబైలో కాస్మోస్ బ్యాంక్ ఎదురుగా ఉన్న మైత్రియా బిజినెస్ పార్క్, హనుమాన్ రోడ్, విలే పార్లేలో కార్పొరేట్ కార్యాలయాన్ని ప్రారంభించింది.

### సైఫ్ జోన్ అధికారులతో

## అసోచామ్ ప్రత్యేక సమావేశం



హైదరాబాద్ : అసోసియేటెడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా (అసోచామ్ ), షార్జా, యూఏఈ ప్రభుత్వం సహకారంతో మరియు తెలంగాణా ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ మద్దతుతో, ఐటిసి కాకతీయ హోటల్లో జూలై 22-23, 2024న "యూఏఈ ద్వారా ప్రపంచవ్యాప్తంగా మీ వ్యాపారాన్ని విస్తరించడం" అనే శీర్షికతో బి2బి సమావేశాల శ్రేణిని విజయవంతంగా నిర్వహించింది. యూఏఈ లోని షార్జా ఎయిర్పోర్ట్ ఇంటర్నేషనల్ ఫ్రీ (సైఫ్ ) జోన్ అందించే లాభదాయకమైన అవకాశాలను అన్వేషించడానికి ఆసక్తిగా ఉన్న 85 కంటే ఎక్కువ కంపెనీల భాగస్వామ్యంతో ఈ ఈవెంట్కు అద్భుతమైన స్పందన లభించింది. ఈ సమావేశాలలో యూఏఈ మరియు ఇతర మధ్యప్రాచ్య దేశాలలో అందుబాటులో ఉన్న విభిన్న వ్యాపార మరియు పెట్టుబడి అవకాశాలపై పరిజ్ఞానం అందించటంతో పాటుగా అక్కడ వ్యాపారాలను చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు, విదేశీ కంపెనీలకు అందిస్తున్న ప్రోత్సాహకాలు గురించి వెల్లడించారు. అలాగే, భారతీయ కంపెనీలు తమ మార్కెట్ పరిధిని ఎలా సమర్థవంతంగా విస్తరించుకోవచ్చో నిపుణులు తెలిపారు.అసోచామ్ ఆంధ్రప్రదేశ్ %డ% తెలంగాణ డెవలప్మెంట్ కౌన్సిల్ చైర్మన్ మరియు యాక్సిస్ ఎనర్జీ గ్రూప్ సిఎండి రవి కుమార్ రెడ్డి కటారు మాట్లాడుతూ " ఈ బి2బి సమావేశాలు భారతీయ వ్యాపారాలు నేరుగా అధికారులతో నిమగ్నమవ్వడానికి ఒక ప్రత్యేక వేదికను అందించాయి. 85కి పైగా కంపెనీల నుండి ఉత్సాహభరితమైన భాగస్వామ్యం అంతర్జాతీయ మార్కెట్లకు యూఏఈని ఒక గేట్వేగా మార్చడానికి పెరుగుతున్న ఆసక్తిని నొక్కి చెబుతుంది" అని అన్నారు.

## తనిష్క్ లో 'ఫెస్టివల్ ఆఫ్ డైమండ్స్'

టాటా గ్రూప్ కు చెందిన భారతదేశపు అతిపెద్ద నగల రిటైల్ బ్రాండ్ అయిన తనిష్క్, మిమ్మల్ని మీరు మరియు జీవితంలోని అత్యంత ప్రియమైన క్షణాలను ఆకర్షణీయమైన ఫెస్టివల్ ఆఫ్ డైమండ్స్తో వేడుక జరుపుకోవడానికి ఆహ్వానిస్తోంది. సహజ వజ్రాల అద్భుతాన్ని ఆలింగనం చేసుకోండి మరియు వాటి కాలాతీత అందంతో మిమ్మల్ని మీరు అలంకరించుకోండి. ప్రత్యేక సందర్భాల కోసం వేచి ఉండడాన్ని ఇక మర్చిపోండి బీ మీ అంతర్గత మెరుపు మరియు ఆనందాన్ని స్వీకరించడానికి తనిష్క్ మీకు శక్తినిస్తుంది, ఇది సున్నితమైన వజ్రాల ప్రకాశంతో మరింతగా విస్తరించింది.తనిష్క్ 'ఫెస్టివల్ ఆఫ్ డైమండ్స్'లో, ప్రతి ఒక్కరి అభిరుచి మరియు సందర్భానికి అనుగుణంగా 10,000 కంటే ఎక్కువ సహజమైన వజ్రాల ఆభరణాల డిజైన్లను అన్వేషించండి. సహజ సిద్ధమైన అందం యొక్క సారాంశాన్ని సంగ్రహించే కాలాతీత సాలిటైర్ల నుండి అసాధారణమైన పనితనంను ప్రదర్శించే క్లిష్టమైన మల్టీ -స్టోన్ డిజైన్ల వరకు, ప్రతి ఆభరణం వజ్రాల సహజ సౌందర్యం మరియు ప్రకాశాన్ని హైలైట్ చేయడానికి ఉన్నతంగా క్యూరేట్ చేయబడింది. మీరు మినిమలిస్ట్ డిజైన్ల యొక్క అంతర్లీన ఆకర్షణను చూపాలనుకున్నా లేదా స్టేట్మెంట్ ఆభరణాల గొప్పతనాన్ని కోరుకున్నా, తనిష్క్ అద్భుతమైన కట్లు, కెరెట్లు మరియు సెట్టింగ్ల శ్రేణిని అందిస్తుంది, మీ క్షణాన్ని మీ వ్యక్తిగత శైలితో నిజంగా ప్రతిధ్వనించే డైమండ్తో మీరు గుర్తించగలరని నిర్ధారిస్తుంది.

### శాంసంగ్ గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6

## జెడ్ ఫ్లిప్ 6 అద్భుత స్పందన




గురుగ్రామ్ - భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన శాంసంగ్ , తమ ఆరవ తరం ఫోల్డబుల్ స్మార్ట్ఫోన్లు - గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6 మరియు గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 6 కోసం రికార్డ్ స్థాయిలో ముందస్తు బుకింగ్ లను దుకున్నట్లు ప్రకటించింది. మొదటి 24 గంటల్లో, గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6 మరియు జెడ్ ఫ్లిప్ 6 ప్రీ-ఆర్డర్లు మునుపటి తరం ఫోల్డబుల్లతో పోలిస్తే 40% అధికంగా జరిగాయి , తద్వారా కొత్త జెడ్ సిరీస్ భారతదేశంలో అత్యంత విజయవంతమైనదిగా నిలిచింది.గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6 మరియు జెడ్ ఫ్లిప్ 6 ప్రీ-ఆర్డర్లు ప్రపంచంలోని ఇతర దేశాలతో పాటు భారతదేశంలో జూలై 10న ప్రారంభించబడ్డాయి. కొత్త స్మార్ట్ఫోన్లు, ఇటీవల విడుదల చేయబడిన ఎకోసిస్టమ్ పరికరాలతో పాటు %-% గెలాక్సీ వాచ్ అల్ట్రా , గెలాక్సీ వాచ్ 7, గెలాక్సీ బడ్స్ 3 ప్రో మరియు గెలాక్సీ బడ్స్ 3 %-% జూలై 24, 2024 నుండి భారతదేశంలో విక్రయించబడతాయి."భారతదేశంలో మా కొత్త ఫోల్డబుల్స్ - గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6 మరియు గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 6 కోసం వినియోగదారుల ప్రతిస్పందనతో మేము సంతోషిస్తున్నాము. కొత్త ఫోల్డబుల్ స్మార్ట్ఫోన్ల కోసం ప్రీ-ఆర్డర్లలో 1.4 ఎక్స్ పెరుగుదల కనిపించింది. కొత్త టెక్నాలజీని అత్యంత వేగంగా స్వీకరించేవారిలో భారతీయ వినియోగదారులు ఉన్నారని ఇది చూపిస్తుంది. మా కొత్త ఫోల్డబుల్ స్మార్ట్ఫోన్లు, ఇప్పుడు వాటి ఆరవ తరంలో ఉన్నాయి, గెలాక్సీ ఏఐ యొక్క తదుపరి అధ్యాయాన్ని తెరిచి, వినియోగదారు అనుభవాన్ని కొత్త శిఖరాలకు తీసుకువెళ్తాయి , కమ్యూనికేషన్లు, ఉత్పాదకత మరియు సృజనాత్మకత అంతటా ప్రత్యేకమైన మొబైల్ అనుభవాలను అందిస్తాయి. గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6 మరియు గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 6 విజయం భారతదేశంలో మా ప్రీమియం సెగ్మెంట్ నాయకత్వాన్ని ఏకీకృతం చేయడంలో మాకు సహాయం చేస్తుంది" అని శాంసంగ్ ఇండియా ఎంఎక్స్ బిజినెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాజు పుల్లన్ అన్నారు.



# టీచర్‌గా మారిన రాష్ట్రపతి ముర్ము

## విద్యార్థులకు పాఠాలు బోధన

న్యూఢిల్లీ: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము టీచర్ అవతారమెత్తారు. విద్యార్థులకు పలు అంశాలపై పాఠాలు చెప్పారు. ముర్ము ప్రెసిడెంట్గా బాధ్యతలు స్వీకరించి గురువారం నాటికి రెండేళ్లు పూర్తైంది. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో గడిపి ఈరోజును ప్రత్యేకంగా సెలబ్రేట్ చేసుకున్నారు. ఢిల్లీలోని ప్రెసిడెంట్ ఎస్టేట్లోని డా.రాజేంద్ర ప్రసాద్ కేంద్రీయ విద్యాలయంలోకి వెళ్లి స్టూడెంట్స్తో మాట్లాడారు. తొమ్మిదో తరగతిలోకి వెళ్లి గ్లోబల్ వార్మింగ్, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై విద్యార్థులతో చర్చించారు.వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన చర్యలను వారికి వివరించారు. ప్రతి విద్యార్థి తమ పుట్టిన రోజున మొక్కలు నాటాలని తెలిపారు. అలాగే నీటి వృథాను అరికట్టాలని, వర్షపు నీటిని సంరక్షించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమంపై కూడా విద్యార్థులతో డిస్కస్ చేశారు.కాగా, ఒడిశా రాష్ట్రానికి చెందిన ద్రౌపది ముర్ము 2022 జూలై 25న దేశ 15వ రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేశారు.

### ఎన్డీఏ ఇండియా కూటమి

## బడ్జెట్‌పై రెండో రోజు చర్చల్లోనూ

# నినాదాల హోరు



● విపక్ష పార్టీల పాలిత రాష్ట్రాలకు అన్యాయం జరిగిందని ఆరోపణలు

న్యూఢిల్లీ: పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్పై రెండో రోజు చర్చలు కొద్ది ప్రారంభం అయ్యాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్లో విపక్ష పార్టీలు రాష్ట్రాలకు అన్యాయం జరిగిందని ఆరోపించాయి. దీనిపై పార్లమెంట్లో కేంద్రంపై ఇండియా కూటమి నిరసనలు తెలిపింది. లోక్సభలో ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా విపక్ష సభ్యులు నివాదాలతో హోరెత్తించారు. రాజ్యసభలో విపక్ష ఎంపీలు వాకౌట్ చేశారు. గురువారం కూడా అదే అంశాన్ని లేవనెత్తేందుకు ఇండియా కూటమి లేవనెత్తింది.

**విమాన టికెట్ ధరల ఆకస్మిక పెంపుపై ఎంపీల ఫిర్యాదు.. స్పందించిన కేంద్రమంత్రి :** విమాన టికెట్ ధరల ఆకస్మిక పెంపుపై పలువురు ఎంపీలు చేసిన ఫిర్యాదులపై విచారణ చేస్తామని కేంద్రమంత్రి కింజరావు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. దేశీయ విమానయాన సంస్థ ఎయిర్ విస్తారాలో టికెట్ ధరలు ఆకస్మికంగా పెరుగుతున్నాయంటూ లోక్సభలో కొందరు ఎంపీలు ఫిర్యాదు చేశారు. స్పీకర్ ఓం బిర్లా కూడా దీనిపై ఆందోళన వ్యక్తం చేయడంతో కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరావు రామ్మోహన్ నాయుడు స్పందించారు. లోక్ సభ ప్రశ్నోత్తరాల గంట సమయంలో డీఎంకే ఎంపీ దయానిధి మారన్ ఈ సమస్యను లేవనెత్తారు. ఎయిర్ విస్తారాలో చెన్నై నుంచి ఢిల్లీకి తాను టికెట్ బుక్ చేసుకునేందుకు ధర చూడగా తొలుత రూ.25వేలు చూపించిందని తెలిపారు. బుకింగ్ ప్రాసెస్ పూర్తయ్యాక పేమెంట్ చేసేటప్పుడు మాత్రం ఆ ధర రెండు నుంచి మూడు రెట్లు పెరుగుతోందని అన్నారు. దీనిపై వెంటనే ఓం బిర్లా స్పందిస్తూ.. ఇతర ఎంపీల నుంచి కూడా తనకు ఇలాంటి ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. దీనిపై సమగ్ర దర్యాప్తు జరపాల్సిన అవసరం ఉందని సభాపతి అభిప్రాయపడ్డారు. దీనికి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు బదులిస్తూ.. ఈ అంశంపై దర్యాప్తు చేపడుతామని తెలిపారు. సామాన్య పౌరులకు కూడా విమాన ప్రయాణం అందుబాటు ధరల్లో ఉండేలా చూస్తామన్నారు. వినియోగదారుడే దేవుడు. మాకు వారే ప్రథమ ప్రాధాన్యం. చౌక విమానయానం కోసం సాధ్యమైనంత మేర ప్రయత్నాలు చేస్తాం. అంతర్జాతీయ మార్గాల్లోనూ హాలిడే సీజన్లలో టికెట్ ధరలు అధికంగా ఉంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపైనా దర్యాప్తు జరుపుతాం. అయితే, ప్రస్తుత నిబంధనల ప్రకారం.. విమాన టికెట్ ధరలను ప్రభుత్వం నియంత్రించలేదు. రద్దీ, సెలవులు, విమాన ఇంధన ధర, పోటీ వంటి అంశాలపై ఈ ధరలు ఆధారపడి ఉంటాయి అని కేంద్రమంత్రి వివరించారు.

# అమెరికాను పాలించే అర్హత ఆమెకు లేదు

## కమలా హారిస్‌పై ట్రంప్ ఇంటెన్స్ అటాక్



వాషింగ్టన్: అమెరికాను పాలించే అర్హత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్కు లేదని రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నార్త్ కరోలినాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రసంగించిన ట్రంప్, కమలా హారిస్ తీవ్రమైన వామపక్ష ఉన్మాది అంటూ ఘాటు విమర్శలు చేశారు. మూడున్నర ఏళ్లుగా అధ్యక్షుడు బైడెన్, ప్రతీ వైఫల్యం వెనక కమలా హారిస్ ఉన్నారని ఆరోపించారు. ఆమె ఒక తీవ్రమైన వామపక్ష ఉన్మాది అని, ఆమె అధికారంలోకి వస్తే అమెరికాను సర్వనాశనం చేస్తారని ఆరోపించారు. కానీ, దాన్ని తాము జరగనివ్వబోమని ట్రంప్ వెల్లడించారు. మూడున్నరేళ్లలో వారు దేశానికి ఏం చేశారని ప్రశ్నించారు. తాను అధికారంలోకి వస్తే మొదటి దఫాలో చేసినకంటే అద్భుతమైన పనులు చేసి చూపిస్తానని ట్రంప్ హామీ ఇచ్చారు. తన ప్రసంగంలో కమలా హారిస్ హారిస్ పేరును ట్రంప్ దాదావు 45 సార్లు ప్రస్తావించడం గమనార్హం.

# ఇదో డొల్ల బడ్జెట్

● అన్ని వర్గాలను మోసం చేసింది
● రైతులను పొగిడినట్లే పొగిడి వెన్నుపోటు పొడిచారు
● ఎన్నికల వాగ్దానాలు అమలు చేసే వరకు వదిలిపెట్టం
● కాంగ్రెస్ సర్కార్‌ను చీల్చి చెండాడుతాం: కేసీఆర్



హైదరాబాద్: తెలంగాణ బడ్జెట్లో వ్యవసాయ, పారిశ్రామిక, ఐటీ పాలసీలపై నిర్దిష్టమైన విధానం లేదని బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నేత కేసీఆర్ విమర్శించారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో మేం రెండు పంటలకు రైతుబంధు ఇచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని ఎగ్గొడతామని చెబుతోంది. మేం రైతులకిచ్చిన డబ్బును దుర్వినియోగం చేసినట్లు ఆరోపిస్తున్నారు. ఇది పూర్తిగా రైతు శత్రు ప్రభుత్వమని తెలుస్తోంది. ధాన్యం కొనుగోలు చేయలేదు. విద్యుత్, నీటి సరఫరా, గొర్రెల పంపిణీ లేదు. రైతు భరోసా గురించి ప్రస్తావనే లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, వృత్తి కార్మికులను వంచించింది. ఇది పేదల, రైతు బడ్జెట్ కాదు బడ్జెట్ అన్ని వర్గాలను మోసం చేసింది. అందరినీ వెన్నుపోటు పొడిచిందని విమర్శించారు. రైతులను పొగిడినట్లే పొగిడి వెన్నుపోటు పొడిచారు. కథ చెప్పినట్లే ఉంది తప్పా.. బడ్జెట్ పెట్టినట్లు లేదు.కాంగ్రెస్ సర్కార్ ఏర్పడ్డాక సమయమివ్వాలని 6 నెలలపాటు అసెంబ్లీకి రాలేదు. రూ.2 లక్షల రైతు రుణమాఫీ పేరుతో కొత్త నాటకానికి తెరలేపారు. ఏ ఒక్క పాలసీని రూపొందించలేదు. ఒక్క ఇండస్ట్రీ పేరు చెప్పలేదు. ఏ ఒక్క దానిపైనా క్లారిటీ లేదు. మహిళలకూ ఇచ్చిందేమి లేదు. రాష్ట్రంలో విద్యుత్ సరఫరా సరిగ్గా లేదు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ శ్రేణులు పోరడతారు. కాంగ్రెస్ మోసపూరిత ఎన్నికల వాగ్ధానాలు అమలు చేసే వరకు వదిలిపెట్టేది లేదు అని కేసీఆర్ స్పష్టం చేశారు.

**తొలిసారి ప్రతిపక్ష నేతగా..** మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ అసెంబ్లీకి వచ్చారు. గురువారం ఉదయం అసెంబ్లీకి వచ్చిన ఆయనకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పూలబొకే ఇచ్చి స్వాగతం పలికారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా తొలిసారి అసెంబ్లీకి కేసీఆర్ హాజరయ్యారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ గత ఎన్నికల్లో ఓటిమిని చవిచూసింది. అనూహ్యంగా కాంగ్రెస్ గెలుపొందడం, రేవంత్ రెడ్డి సీఎంగా బాధ్యతలు స్వీకరించడం త్వరత్వరగా జరిగిపోయాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన తొలి అసెంబ్లీ సమావేశాలకు ప్రధాన ప్రతిపక్ష నేత అయిన కేసీఆర్ గైర్హాజరయ్యారు. అయితే ఫలితాల తర్వాత ఫామ్హౌస్లోని బాత్రూమ్ కాలు జారిపడటంతో కేసీఆర్ తుంటి ఎముకకు శస్త్ర చికిత్స జరిగింది. దీంతో ఆయన కొంతకాలం విశ్రాంతి తీసుకున్నారు. ఈ కారణంగానే ఆయన సమావేశాలకు హాజరుకావడం లేదని బీఆర్ఎస్ నేతలు చెప్పుకుంటూ వచ్చారు. ఇక కొద్దిగా కోలుకున్న తర్వాత ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసేందుకు కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. అయితే ఈ నెల 23 నుంచి మొదలైన అసెంబ్లీ సమావేశాలకు కూడా కేసీఆర్ గైర్హాజరయ్యారు. కానీ రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టే రోజు కావడంతో కేసీఆర్ ఖచ్చితంగా వస్తారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు. అసలు కేసీఆర్ సమావేశాలకు హాజరు అవుతారా?.... లేదా? అనే దానిపై నిన్న మొన్నటి వరకు సందిగ్ధత నెలకొంది. చివరకు అనుకున్న విధంగానే కేసీఆర్ నేడు అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. తరువాత సభకు దూరంగా ఉండనన్నట్లు సమాచారం. మరి మరికొద్దిరోజుల పాటు జరిగే సమావేశాల్లో మాజీ ముఖ్యమంత్రి పాల్గొంటారా?.. లేరా..? అనేది వేచి చూడాలి.

# కేసీఆర్‌వి గాలి మాటలు

● గత ప్రభుత్వం వ్యవసాయానికి 26వేల కోట్లు ఇస్తే
● కాంగ్రెస్ ప్రభుత్వం 72వేల కోట్లు కేటాయించింది
● డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక పాలసీ లేదు.. విధానం లేదు..కొత్త ప్రభుత్వానికి 6 నెలలు టైం ఇద్దామని ఇన్నాళ్లు ఆగామని.. ఇకపై కాంగ్రెస్ను చీల్చి చెండాడుతామంటూ కేసీఆర్ చేసిన కామెంట్స్ కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీలో గురువారం ఆయన మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించిన సందర్భంగా భట్టి మాట్లా డుతూ.. కేసీఆర్ ఎవరని చీల్చుతాడు.. ఏం చెండాడుతాడని ఫైర్ అయ్యారు. మాజీ సీఎం అయిన కేసీఆర్ అడ్డగోలు మాటలు మాట్లా డితే ఎలా అని.. పదేళ్లు మహిళలకు రుణాలు ఇవ్వలేని కేసీఆర్ ఇప్పుడు గాలి మాటలు మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం వ్యవసాయానికి రూ.26 వేల కోట్లు కేటాయిస్తే.. మేం రైతుల సంక్షేమమే లక్ష్యంగా రూ.72 వేల కోట్లు పెట్టామని భట్టి వెల్లడించారు.

# కేసీఆర్‌కు సీతక్క స్ట్రాంగ్ కౌంటర్



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర బడ్జెట్పై మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్ చాట్లో మంత్రి మాట్లాడారు. కేంద్ర బడ్జెట్ పై స్పందించని కేసీఆర్, రాష్ట్ర బడ్జెట్ మీద మాట్లాడటం విడ్డూరంగా వుందన్నారు.

తెలంగాణకు ద్రోహం చేసిన కేంద్ర బడ్జెట్ను నిరసిస్తూ అసెంబ్లీ తీర్మానం చేస్తే కేసీఆర్ ఎందుకు రాలేదని సీతక్క ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్పై నోరు మెదపని కేసీఆర్ రాష్ట్ర బడ్జెట్ను విమర్శించడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాం అన్నారు. బీజేపీతో ఒప్పందంలో భాగంగానే అసెంబ్లీకి వచ్చిన మొదటి రోజే రాష్ట్ర ప్రభుత్వాన్ని కేసీఆర్ టార్గెట్ చేస్తున్నాడని మండిపడ్డారు. బీజేపీ మెప్పుకోసమే కేసీఆర్ రాష్ట్ర బడ్జెట్ను విమర్శిస్తున్నారన్నారు. ఆరు నెలల తర్వాత అసెంబ్లీ సమావేశాలకు రావడమే అందుకు నిదర్శనం అన్నారు.

## రాష్ట్రపతి భవన్‌లో దర్బార్,

# అశోక్ హాల్‌కు కొత్త పేర్లు



● బ్రిటీష్ కాలం నాటి పదాలు తొలగింపు ● దర్బార్ హాల్ పేరు గణతంత్ర మండప్
● అశోక్ హాల్ పేరు అశోక్ మండప్‌గా మార్పు ● కొత్త పేర్లతో ఉత్తర్వులు జారీ చేసిన మోడీ సర్కారు

న్యూఢిల్లీ: రాష్ట్రపతి భవనంలోని దర్బార్ హాల్, అశోక్ హాల్ పేర్లను మారుస్తూ కేంద్రం కీలక ప్రకటన చేసింది. ఇకపై దర్బార్ హాల్ని గణతంత్ర మండప్గా, అశోక్ హాల్ని అశోక్ మండప్గా పిలవనున్నారు. దర్బార్ హాల్లో నేషనల్ అవార్డుల ప్రదాన కార్యక్రమం నిర్వహిస్తూ ఉంటారు. అశోక్ హాల్ని పార్టీల సమయంలో విందు కోసం వినియోగిస్తారు. బ్రిటీష్ కాలం నాటి దర్బార్ పదాన్ని తొలగిస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఒకప్పుడు భారత్ని పరిపాలించిన వాళ్లు ఈ పేరు పెట్టుకున్నారని, ఇప్పుడు భారత్ గణతంత్ర దేశంగా మారిపోయిందని తేల్చి చెప్పింది. అందుకే దర్బార్ అనే పదాన్ని తొలగించి ఆ స్థానంలో గణతంత్ర అనే పదాన్ని చేర్చినట్టు ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ ఉత్తర్వులు జారీ చేసింది. దర్బార్ అనే పదం భారత్ని పరాయివాళ్లెవరో పరిపాలించినప్పటి నాటిది. ఈ పదానికి కాలం చెల్లిపోయింది. ఇప్పుడు భారత్ గణతంత్ర దేశం. పైగా గణతంత్ర అనే పదానికి భారత్కి విడదీయలేని బంధం ఉంది. అందుకే దర్బార్ హాల్కి గణతంత్ర మండప్ పేరు పెడుతున్నాం. ఈ పేరే సరైందని మేం భావిస్తున్నాం. అశోక చక్రవర్తికి గౌరవ సూచకంగా ఓ హాల్కి అశోక మండప్ అనే పేరు పెట్టాం. అశోక అనే పదానికి భారత దేశ సంస్కృతికి సంబంధం ఉంది. అని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇక అశోక్ హాల్ని పేరుని అశోక్ మండప్గా మార్చింది కేంద్రం. అశోక్ అంటే ఎలాంటి బాధలూ లేకపోవడం అని అర్థం. పైగా అశోక చక్రవర్తిని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. శాంతియుత జీవనం, ఐకమత్యానికి ప్రతీకగా నిలిచిన అశోక చక్రవర్తికి గౌరవంగా ఈ పేరు పెట్టున్నట్టు వెల్లడించింది కేంద్రం.

# కేసీఆర్‌కు కనువిప్పు కలిగించే బడ్జెట్

● ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం
● రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్, తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రజాపాలనకు అద్దం పట్టేలా బడ్జెట్ ఉంది. రాష్ట్ర ప్రజలు ఏదైతే కావాలని కోరుకున్నారో, ఏదైతే ఆశించారో వారి అభిలాషకు అనుగుణంగా బడ్జెట్ ఉంది. పదేళ్లు నియంతలా ప్రజలను పట్టించుకోని కేసీఆర్ కు కనువిప్పు కలిగించే బడ్జెట్ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ విధానాలను విశ్వసించి అధికారం అప్పగించిన ప్రజల నమ్మకాన్ని చూరగొనే విధంగా, వారి విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా నడుచుకుంటామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిస్థాయిలో తొలిసారి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉందన్నారు. ఎవరూ ప్రవేశపెట్టలేని, ఎవరూ అమలు చేయలేని పథకాలను ఈ ప్రభుత్వం చొరవ తీసుకొని అమలుపరుస్తుందన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. తమ సీఎం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన హామీలను, ముఖ్యంగా ఆరు గ్యారెంటీలను అమలు చేసే విధంగా బడ్జెట్ రూపొందించి నిధులు కేటాయించిందన్నారు.

బడ్జెట్ ను చీల్చి చెండాడుతామని ప్రతిపక్ష నేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ బడ్జెట్ గత పది సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ కు ఒక కనువిప్పుగా ఉందన్నారు. తొలిసారి అసెంబ్లీ సమావేశాలకు హాజరైన ప్రతిపక్ష నేత కేసీఆర్ ఈ బడ్జెట్ ను విమర్శించడానికి కూడా ఏమి లేదు. మొదటిసారి వచ్చారని, ఏదో ఒకటి మాట్లాడాలని తన సహజ ధోరణిలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. ఈ రాష్ట్రాన్ని వారు ఆర్థికంగా ఎంతో చిన్నాభిన్నం చేసి, తెలంగాణ సమాజం కోలుకోలేని దెబ్బ తీశారు. ముఖ్యమంత్రిగా చీల్చి చెండాడి ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేశారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు మళ్ళీ అదే ధోరణిలో మాట్లాడడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు ఎనిమిది నెలల క్రితమే చీల్చి చెండాడి ప్రతిపక్షంలో కూర్చోబెట్టారు. ఎన్నో అన్యాయాలతో, అక్రమాలతో అవినీతితో ఖాళీ ఖజానాను మా ప్రభుత్వానికి అప్పగించారన్నారు. ఎంతో సమర్థవంతంగా ప్రజాభిష్టానికి అనుగుణంగా ప్రతిపక్షంలోని కొంత మంది పెద్దలు నోరు మెదపడానికి కూడా రాని విధంగా బడ్జెట్ ను ప్రవేశపెడితే, ఇటువంటి ప్రజారంజక బడ్జెట్ ను చీల్చి చెండాడుతారా అని ప్రశ్నించారు.

# విద్యపై ఆశల వృక్తీకరణ లేని రాష్ట్ర బడ్జెట్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మాటలేతప్ప చేతలు లేవన్నట్టుగా విద్యారంగం పట్ల రాష్ట్ర బడ్జెట్ లో కేటాయింపులు గత ప్రభుత్వ విధానాన్నే కొనసాగించింది . 2,91,159 కోట్లలో 7.31 శాతం నిధులు కేటాయింపులు చేశారు. గత సంవత్సరం 6.56 శాతం కేటాయిస్తే , ఇప్పుడు 21,292 కోట్లు కేటాయించడం , విశ్వవిద్యాలయాలకు గత ప్రభుత్వం ఇచ్చిన విధంగానే 500 కోట్లు కేటాయించడం చూస్తే విద్య పట్ల ఈ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వ విధానాన్నే కొనసాగించనున్నదని తేటతెల్లమైంది.

విద్యారంగంలో వినూత్న మార్పులు చేస్తామని, ఇంటర్నేషనల్ స్కూల్స్, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నెలకొల్పుతామని తెలిపారు. కాని అందుకు తగిన విదంగా బడ్జెట్ కేటాయింపులు చేయలేక గత ప్రభుత్వ బాటలోనే ప్రస్తుత ప్రభుత్వం కొనసాగుతుంది.నిధుల కేటాయింపు పెంచకపోవడంతో విద్యను ప్రైవేటురంగానికి వదిలివేసే కుట్రగా భావించాల్సివస్తోంది. అరకొర నిధులతో అందరికీ ప్రమాణాలతో కూడిన విద్య అందని ద్రాక్ష కానున్నది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో వాగ్దానం చేసినవిధంగా 15% కేటాయిస్తే కనీసం 44.6 వేలకోట్ల నిధులు వచ్చేవి. కాని 21,292 కే పరిమితమైంది. తక్కువ నిధులతో అందరికీ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్య అందించడం సాధ్యం కాదని టి పి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వై.అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి పి.నాగిరెడ్డి తెలిపారు.

# కాంగ్రెస్ + రాష్ట్ర బడ్జెట్ = గాడిద గుడ్డేనా?

● ఇండియా ప్రభుత్వం తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చిందని ప్రచారాన్ని తిప్పికొడుతూ స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ● అసలు ఆరు గ్యారంటీలు అమలు చేస్తారా? ● 12000 పోస్టులు మాత్రమే ఇచ్చి 31,000 ప్రచారం చేసుకుంటారా? ● రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రుల మధ్య సఖ్యత లేదు ● ట్రిబుల్ ఆర్‌లో కేంద్ర నిధులు లేవనడం హాస్యాస్పదం ● రాష్ట్ర బడ్జెట్‌పై బండి సంజయ్ కుమార్ సెటైర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్ర బడ్జెట్ పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందిస్తూ.. కాంగ్రెస్ + రాష్ట్ర బడ్జెట్ = గాడిద గుడ్డేనా? అని వ్యంగ్యస్త్రాలు సంధించారు. 6 గ్యారంటీలు + రాష్ట్ర బడ్జెట్ = గాడిద గుడ్డేనా? అని, గాడిద గుడ్డు పెట్టడం ఎంత నిజమో కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడం అంతే నిజమనే దానికి బడ్జెట్ నిదర్శనమని ఆయన విమర్శలు గుప్పించారు. భట్టి విక్రమార్క గారు మీరు చదివింది ఆర్థిక బడ్జెట్టా లేక అప్పుల పత్రమా..? అని ఆయన ప్రశ్నించారు. అప్పులున్నందున హామీలను అమలు చేయలేమని చేతులెత్తేస్తున్నారా? అప్పులున్న విషయం ముందు మీకు తెలిసి కూడా 6 గ్యారంటీలిచ్చిన మీరు వాటన్నింటికీ బడ్జెట్ లో నిధులెందుకు కేటాయించలేదు? 6 గ్యారంటీలుసహా హామీల అమలుపై చర్చ జరగకుండా ఉండేందుకే కేంద్రాన్ని బదనాం చేయాలనుకుంటున్నారా? అని బండి సంజయ్ అన్నారు. బడ్జెట్ కేటాయింపులకు సరిపడ ఆదాయం ఎక్కడి నుండి సమకూర్చుకుంటారో బడ్జెట్ లో లెక్కా పత్రం చూపకపోవడం విడ్డూరమని, సర్కారీ భూములన్నీ అడ్డికి పావుశేరు అమ్మాలనుకుంటున్నారా? అని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా.. ఔను హామీలను అమలు చేయడం చేతకాని కాంగ్రెస్ కు మాటలెక్కువని బడ్జెట్ చూస్తే అర్థమవుతోంది. 12 వేల పోస్టులకే నోటిఫికేషన్ ఇచ్చిన మీరు 31 వేలకుపైగా ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పడం నిరుద్యోగులను మోసం చేయడమే. రూ.లక్షన్నర కోట్లతో నిర్మిస్తామన్న మూసీ రివర్ ఫ్రంట్ కు బడ్జెట్ లో పైసా కేటాయించని మీరా కేంద్రంపై విమర్శలు చేసేది? రంజాన్ వేడుకలకు రూ.33 కోట్లు కేటాయించిన ప్రభుత్వం హిందువుల పండుగలకు నయాపైసా కేటాయించకపోవడం మతతత్వం కాదా? ఒక వర్గం ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ మెజారిటీ హిందూ ప్రజలకు తీవ్రమైన నష్టం చేయడమేనా మైనారిటీ డిక్లరేషన్ అంటే? రుణమాఫీవల్ల రైతులకు లాభం కంటే నష్టమే జరిగిందని ప్రభుత్వమే ఒప్పుకుంది. రైతులకు జరిగిన నష్టాన్ని పూడ్చి డిఫాల్టర్ల జాబితా నుండి తొలగిస్తారా? లేదా? చెప్పాలి. ఏడాదిపాటు నష్టపోయిన రైతు భరోసా, రూ.500 బోనస్, పంట నష్ట పరిహారం నిధులను కూడా ఈ ఏడాది చెల్లిస్తారా? లేదా? జాతీయ వృద్ధి రేటు కంటే తెలంగాణ వృద్ధి రేటు తక్కువ నమోదు కావడమే 10 ఏళ్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనకు అద్ధం పడుతుంది. కేబినెట్ మంత్రుల మధ్యే సఖ్యత లేదు తెలంగాణలో సమసమాజం స్థాపిస్తామనడం శతాబ్దం జోక్. ఇప్పటికైనా పీఎం ఫసల్ బీమాలో చేరాలని నిర్ణయించడం సంతోషం. 90 లక్షల తెల్ల రేషన్ కార్డులుంటే 39 లక్షల మందికే గ్యాస్ సబ్సిడీ ఇచ్చి గొప్పలు చెప్పుకోవడం దారుణం. 50 లక్షల మంది అర్హులకు రూ.500 సబ్సిడీని ఎగ్గొట్టి మహిళల్లో వెలుగులు నింపామని చెప్పుకోవడం సిగ్గు చేటు. ఇందిరమ్మ ఇండ్లు, ట్రిపుల్ ఆర్ నిర్మాణంలో కేంద్ర నిధులున్నాయని బడ్జెట్ లో ప్రస్తావించకపోవడం విడ్డూరం. బడ్జెట్ లోని చివరి పేజీలో ప్రస్తావించిన మహాత్ముడి వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు ఆత్మపరిశీలన చేసుకోవాలి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పులకు మీరిచ్చిన అలవి కాని హామీలకు మధ్య ఉన్న అంతరాన్ని గ్రహించండి. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను రాబోయే ఐదేళ్లలో కూడా అమలు చేయడం అసాధ్యమని బడ్జెట్ లోనే తేలింది. బడ్జెట్ లో ఏ ఒక్క నియోజకవర్గం ఊసే లేదు సీఎంసహా మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలంతా రాజీనామా చేస్తారా?. కేంద్ర బడ్జెట్ ప్రసంగంలో తెలంగాణ పేరు రాలేదని రాష్ట్రానికి కేటాయింపులే లేవన్నట్లు ప్రజలను రెచ్చగొట్టిన కాంగ్రెస్ నేతలు రాష్ట్ర బడ్జెట్ లో ఏ ఒక్క జిల్లా, నియోజకవర్గం ప్రస్తావన చేయలేదు కదా దీనికేం సమాధానం చెబుతారు?. బడ్జెట్ లో పేరు ప్రస్తావించకపోయినంత మాత్రాన ఆ ప్రాంతాలకు అన్యాయం చేసినట్లా? రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తారా? అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.



కామారెడ్డి ఎమ్మెల్యే హాట్ కామెంట్స్

# అసెంబ్లీలో భజన బ్యాచ్ ఎక్కువైపోయింది

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: అసెంబ్లీలో భజన బ్యాచ్ ఎక్కువైపోయిందన్నారు కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న తీరు బాధాకరంగా ఉందన్నారు. ఒకరిని ఒకరు లోపల తిట్టుకుని.. బయట కలిసి తిరుగుతున్నారన్నారు. తాను జిల్లా పరిషత్తు ఛైర్మన్గా పనిచేశానని.. సభలో ఎలా ఉండాలో తనకు తెలుసన్నారు. గతంలో అసెంబ్లీ మీదుగా వెళ్లేటప్పుడు ఎప్పుడు అసెంబ్లీకి వెళ్తామా అని అనుకునేవాడినన్నారు. చట్టసభలకు వచ్చే ఎమ్మెల్యేలు ప్రజలకు మంచి చేస్తారని భావించేవాడినని వెంకటరమణారెడ్డి తెలిపారు. జీతాలు తీసుకుంటున్న ఎమ్మెల్యేలుమ అసెంబ్లీ రావడంలేదన్నారు. కొందరు ఎమ్మెల్యేలు బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇద్దరు నాయకులు మాట్లాడితే మిగతా 60 మంది భజన చేస్తున్నారని అసెంబ్లీలో ప్రజల గురించి మాట్లాడే నేతలే లేరని వెంకటరమణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకుడికి నిబద్ధత ఎంతో అవసరమన్నారు. అసెంబ్లీలో ప్రజల సమస్యల గురించి ప్రస్తావించాలనే కనీస ఆలోచన, అవగాహన ఏ నేతలకు లేదన్నారు. ఎమ్మెల్యేగా అనవసరంగా గెలిచి అసెంబ్లీకి వచ్చానని తనకు బాధగా ఉందన్నారు.

**ఎమ్మెల్యేల తీరుపై ఆగ్రహం :** తెలంగాణ శాసనసభలో కొందరు ఎమ్మెల్యేల తీరు ఎంతో బాధ కలిగిస్తోందన్నారు. ప్రజల ఘోష నేతలకు వినపడటం లేదని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. తాను సత్యహరిచంద్రుడిని కాదని అన్నారు. ఎమ్మెల్యేల పనితీరు ఏమి బాగోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వం గత 9 ఏళ్లలో తెలంగాణకు ఏమి ఇచ్చిందో జీవోలతో సహా చెప్పేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. గత కేసీఆర్ హయాంలో బీఆర్ఎస్కు 12 మంది ఎంపీలు ఉన్నా కేంద్రం నుంచి ఏ మేరకు నిధులు తీసుకొచ్చారో కేటీఆర్ వెల్లడించాలన్నారు. సభలో ఎమ్మెల్యేలు ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకుని.. తర్వాత మిత్రులుగా చెట్టాపట్టాల్ వేసుకుని తిరుగుతున్నారని వెంకటరమణారెడ్డి విమర్శించారు. ఎమ్మెల్యేలు అంతా మిత్రులు అయితే.. ప్రజలే శత్రువులా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వానికి చేతకాక రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టలేదని.. ఇప్పుడున్న సీఎం ఏం చేస్తున్నారని వెంకటరమణారెడ్డి ప్రశ్నించారు.

**స్మితాసబర్వాల్ క్షమాపణ చెప్పాలి :** అసెంబ్లీ సమావేశాల జరుగుతున్న తీరుపై ప్రధానంగా కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం జరిగిందంటూ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో చర్చకు పెట్టడం.. ఈ సందర్భంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకోవడంతో పాటు బీజేపీపై సీఎం రేవంత్ తీవ్రస్థాయిలో మండిపడిన నేపథ్యంలో బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది.



# బీజేపీ చెప్పడంతోనే కేసీఆర్ హడావుడి

హైదరాబాద్‌: బడ్జెట్ పై కేసీఆర్ చేసిన విమర్శలకు మంత్రి శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చారు. బడ్జెట్ ప్రసంగం పూర్తయ్యే వరకు కూడా అసెంబ్లీలో ఉండకుండా హడావుడిగా బయటకు వెళ్లి మీడియా పాయింట్ వద్ద ప్రెస్ మీట్ పెడితే ఎలా అని ప్రశ్నించారు. బడ్జెట్ ప్రసంగం పూర్తిగా విని ఉంటే ఈ ప్రభుత్వం ఏం చేస్తుందో కేసీఆర్ కు అర్థమయ్యేదన్నారు. కేంద్రంలోని బీజేపీ నాయకులు చెప్పడంతో హడావుడిగా కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారని, అంతే హడావుడిగా ప్రెస్ మీట్ పెట్టి ప్రభుత్వంపై విమర్శలు చేశారని ధ్వజమెత్తారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన నిధుల కోసం నిన్న అసెంబ్లీలో పెట్టిన చర్చకు ఇంత హడావుడిగా కేసీఆర్ వస్తే బాగుండేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కు రెస్ట్ తీసుకోమని ప్రజలు సమయం ఇచ్చారని సెటైర్ వేశారు. భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్యుల ఫ్రెండ్లీ బడ్జెట్ అని అన్ని రంగాలకు, అన్ని వర్గాలకు ఈ బడ్జెట్లో ప్రాధాన్యత దక్కిందన్నారు.



# రైతులకు గుడ్ న్యూస్

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి బడ్జెట్‌లో భారీ కేటాయింపులు**

తెలంగాణ బ్యూరో‌ప్రతినిధి: వార్షిక బడ్జెట్ను రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. పేద ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గత ప్రభుత్వ చర్యల కారణంగా రాష్ట్రం ఎంతో నష్టపోయిందని చెప్పారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకెళ్తోందని చెప్పారు. గత ప్రభుత్వ నిర్లయాలతో తెలంగాణ రైతాంగం ఎంతో నష్టపోయిందని.. రైతు సాధికారత దిశగా తమ ప్రభుత్వం కృాషి చేస్తోందన్నారు. తెలంగాణ సమగ్ర అభివృాద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. తమది మాటల ప్రభుత్వం కాదని.. చేతల ప్రభుత్వమని తక్కువ కాలంలోనే నిరూపించామని భట్టి విక్రమార్క తన ప్రసంగంలో తెలిపారు. వివిధ రంగాలకు కేటాయింపులను ఆయన సభలో వివరించారు. మొత్తంగా రూ.2, 91, 191 కోట్లతో బడ్జెట్ను ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్లో రైతులకు గుడ్ న్యూస్ చెప్పింది. ఉద్యానవన పంటలకు ప్రోత్సహం ఇవ్వనున్నట్లు ప్రకటించింది. హార్టికల్చర్ కోసం ఈ బడ్జెట్లో రూ.737 కోట్లను ప్రతిపాదిస్తున్నట్లు ఆర్థిక మంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో నకిలీ విత్తనాల కారణంగా రైతాంగం నష్టపోయిందని.. తమ ప్రభుత్వం నకిలీ విత్తనాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటుందని భట్టి విక్రమార్క సభలో ప్రకటించారు. నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామని చెప్పారు. రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వ్యవసాయానికి సాంకేతికతను జోడించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. సన్నవడ్లు పండించే రైతులకు క్వింటాలకు రూ.500 బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. శాస్త్రీయ పద్ధతుల ద్వారా రైతు దిగుబడిని పెంచుకునేందుకు వీలుగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. టెక్నాలజీని వ్యవసాయానికి అనుసంధానించడం తమ ప్రభుత్వ ప్రాధాన్యతగా పెట్టుకున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్ల పేరుతో పేద ప్రజలను మోసం చేసిందని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. పూటగడవని నిరుపేదలకు గూడు సమకూర్చడం ప్రభుత్వ కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం నిరుపేదలకు ఎన్నో ఆశలు కల్పించి.. ఇళ్లు కేటాయించకుండా దగా చేసిందన్నారు. పేద ప్రజల సొంతింటి కళను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించామన్నారు. పేద ప్రజలు ఇళ్లు కట్టుకోవడానికి రూ.5లక్షల ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రూ.6లక్షల సాయం అందించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇళ్ల చొప్పున మొత్తం రాష్ట్రంలో 4లక్షల 50 వేల గృాహాల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని భట్టి విక్రమార్క తెలిపారు.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

**ఢిల్లీలో కాంగ్రెస్ ఎంపీల ధర్నా..**

తెలంగాణ బ్యూరో‌ప్రతినిధి: కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఢిల్లీ వేదికగా కాంగ్రెస్ ఎంపీలు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో నాగర్ కర్నూల్ ఎంపీ డా. మల్లు రవి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ పాల్గొన్నారు. తెలంగాణ కు బడ్జెట్ లో జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ ప్రధాని, కేంద్ర ఆర్థికశాఖ మంత్రికి లేఖలు రాస్తున్నామని నాగర్ కర్నూల్ ఎంపీ డా. మల్లు రవి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కు కేటాయింపులను మేము వ్యతిరేకించడం లేదన్నారు. తెలంగాణకు కేటాయింపులు జరపమని కోరుతున్నామన్నారు. రాష్ట్రప్రయోజనాల విషయంలో బీఆర్ఎస్, బీజేపీతో రాజీపడిందన్నారు. బడ్జెట్ పై చర్చ సంధర్భంగా తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని లేవనెత్తుతామన్నారు. తెలంగాణకు న్యాయం జరిగేంతవరకు పార్లమెంట్ లో పోరాటం చేస్తామన్నారు. తెలంగాణలోని పాత జిల్లాల్లో 9 జిల్లాలకు వెనుకబడిన ప్రాంత నిధులు ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఆ హామీ గురించి ఎటువంటి ప్రస్తావన లేదన్నారు. విభజన చట్టంలో ఇచ్చిన హామీలను కేవలం ఆంధ్రప్రదేశ్ కు మాత్రమే అమలు చేసేలా బడ్జెట్ లో హామీలు, కేటాయింపులు ఉన్నాయని అన్నారు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని బిజెపి ఎంపీలు వమ్ము చేశారని తెలిపారు. తెలంగాణ నుండి ఇద్దరు కేంద్ర మంత్రి వర్గంలో ఉన్నప్పటికీ న్యాయం జరగలేదన్నారు.

2014 నుంచి విభజన చట్టం లోని పలు అంశాలపై ఏనాడు లేని కేటాయింపులు ఈసారి బడ్జెట్ లోనే ఎందుకు చేశారు..!? అని ప్రశ్నించారు. ప్రధాని తన కుర్చీ కాపాడుకునేందుకే బడ్జెట్ లో నితీశ్, చంద్రబాబు రాష్ట్రాలకు న్యాయం చేశారు. లోకసభ ఎన్నికల్లో బిజెపికి సహకరించిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు కాంగ్రెస్ పై విమర్శలు చేస్తున్నారు. చిత్తశుద్ధి ఉంటే బిజెపి ఎం.పిలు తెలంగాణకు జరిగిన అన్యాయం పై పోరాటం చెయ్యాలని తెలిపారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామ రెడ్డి మాట్లాడుతూ.. బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే బిజెపి ఎం.పిలు కనీసం నిరసన కూడా తెలపకుండా ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని అన్నారు. తెలంగాణ బీజేపీ ఎం.పిలను ఊళ్ళల్లో ప్రజలు తిరగనివ్వద్దన్నారు. తెలంగాణ కు పూర్తి స్థాయిలో అన్యాయం జరిగింది . ఈ పోరాటంలో బీజేపీ ఎంపీలు కలసి రావాలన్నారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ.. నిన్నటి కేంద్ర బడ్జెట్ తెలంగాణ ప్రజలకు చీకటిరోజన్నారు. ఆంధ్ర కోడలు అయిన నిర్మలా సీతారామన్ తెలంగాణ పై బడ్జెట్ లో వివక్ష చూపారని తెలిపారు. భారతదేశం అంటే కేవలం ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాలే నా!? అని ప్రశ్నించారు. బడ్జెట్ లో తెలంగాణకు జరిగిన అన్యాయం పై బిజెపి ఎంపీలను, కేంద్ర మంత్రులను బీఆర్ఎస్ నేతలు ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. భారతదేశంలో రెండవ అతి పెద్దజాతర అయిన సమ్మక్క- సారక్క జాతరకు ఎందుకు జాతీయ హోదా ఇవ్వడం లేదన్నారు.

పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ఎందుకు జాతీయ హోదా ఇవ్వడం లేదని తెలిపారు. ప్రధాని, కేంద్రమంత్రులను సి.ఎమ్ రేవంత్ రెడ్డి కలిసి, అభ్యర్ధించినా కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ కు ప్రయోజనం లేదని తెలిపారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ మాట్లాడుతూ.. బడ్జెట్ లో తెలంగాణ కు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దేందుకు ఢిల్లీ వేదికగా ధర్నా చేద్దామన్నారు. కేసీఆర్ వస్తే, రేవంత్ రెడ్డి కూడా వస్తారన్నారు. జంతర్ మంతర్ లో ధర్నా చేసి కేంద్రాన్ని నిలదీద్దామన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు కూడా ధర్నా లో పాల్గొనాలని పిలువునిచ్చారు.




# విభజన చట్టంలోని హామీలు ఏపీకేనా?

తెలంగాణ బ్యూరో‌ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్-2024లో (-2024) తెలంగాణకు ఎలాంటి కేటాయింపులు లేకపోవడంతో టీ కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. కేంద్ర బడ్జెట్లో ఏపీ, బీహార్ మినహా మిగిలిన రాష్ట్రాలకు పెద్దగా ఒరిగిందేమీ లేదు. అది కేంద్ర బడ్జెట్ కాదని.. ఏపీ, బీహార్ బడ్జెట్ అని ఇప్పటికే తెలంగాణ నేతలు విమర్శలు గుప్పించారు. తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని నాగర్ కర్నూల్ లోక్సభ ఎంపీ మల్లు రవి అన్నారు. విభజన చట్టంలో ఇచ్చిన హామీలను కేవలం ఆంధ్రప్రదేశ్కు మాత్రమే అమలు చేసేలా బడ్జెట్లో హామీలు, కేటాయింపులు ఉన్నాయన్నారు. తెలంగాణలోని పాత జిల్లాలలో 9 జిల్లాలకు వెనుకబడిన ప్రాంత నిధులు ఇస్తామని హామీ ఇచ్చి దాని గురించి ఎటువంటి ప్రస్తావన లేదన్నారు. తెలంగాణకు బడ్జెట్లో జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్కి లేఖలు రాశామన్నారు. ఆంధ్రప్రదేశ్కు కేటాయింపులను మేము వ్యతిరేకించడం లేదు కానీ తెలంగాణకు కేటాయింపులు జరపమని కోరుతున్నామన్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో బీఆర్ఎస్ బీజేపీతో రాజీపడిందన్నారు. బడ్జెట్పై చర్చ సందర్భంగా తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని లేవనెత్తుతామన్నారు. తెలంగాణకు న్యాయం జరిగేంతవరకు పార్లమెంట్లో పోరాటం చేస్తామని మల్లు రవి అన్నారు. బడ్జెట్లో తెలంగాణ కు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దేందుకు ఢిల్లీ వేదికగా ధర్నా చేద్దామని ఎంపీ సురేష్ షెట్కర్ తెలిపారు. కేసీఆర్ వస్తే, రేవంత్ రెడ్డి కూడా వస్తారన్నారు. జంతర్ మంతర్ లో ధర్నా చేసి కేంద్రాన్ని నిలదీద్దామని తెలిపారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు కూడా ధర్నా కు కలసి రావాలని సురేష్ షెట్కర్ పిలువునిచ్చారు. తెలంగాణ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని బీజేపీ ఎంపీలు వమ్ము చేశారని భువనగిరి లోక్సభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రి వర్గంలో ఉన్నప్పటికీ న్యాయం జరగలేదన్నారు. విభజన చట్టం 2014లో ఉంటే అప్పటి నుంచి లేని కేటాయింపులు ఈసారి బడ్జెట్లోనే ఎందుకు చేశారని ప్రశ్నించారు. ప్రధాని కుర్చీ కాపాడుకునేందుకే బడ్జెట్లో నితీశ్, చంద్రబాబు రాష్ట్రాలకు న్యాయం చేశారని కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి సహకరించిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు కాంగ్రెస్ పై విమర్శలు చేస్తున్నారన్నారు. చిత్తశుద్ధి ఉంటే బీజేపీ ఎంపీలు తెలంగాణకు జరిగిన అన్యాయం పై పోరాటం చెయ్యాలని చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# ఇది అప్పుల బడ్జెట్

- ఇది బడాయి బడ్జెట్
- ఇది గొప్పల బడ్జెట్
- బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

తెలంగాణ బ్యూరో‌ప్రతినిధి: అరకొరగా ప్రణాళిక వ్యయం - కేవలం రూ.33 వేల కోట్లు ... ఇక అభివృాద్ధి ఎలా సాధ్యం .. ఇక అభివృాద్ధి ఎలా సాధ్యం ... ప్రగతి పట్టని, లక్ష్యం లేని బడ్జెట్ ... సరైన దిశా నిర్దేశం లేని బడ్జెట్ ... హామీల అమలుపై చిత్తశుద్ధి లేని బడ్జెట్ ... రాష్ట్రాన్ని దివాళా తీయించే బడ్జెట్ అని బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తరవున ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన ఈ విధంగా స్పందించారు. బడ్జెట్ నిండా అప్పులే కనిపించాయి రాష్ట్ర అప్పులను మరింత పెంచే బడ్జెట్ ఇది. అభివృాద్ధి మచ్చుకైనా కానరాలేదు. బడ్జెట్ ప్రసంగాలు విజనరీగా ఉండాలి. కానీ రాజకీయ ప్రసంగానికే బడ్జెట్ లో ప్రాధాన్యత ఇవ్వడం కాంగ్రెస్ దివాళాకోరుతనానికి నిదర్శనం. ఉద్యోగులకు ఒకటో తేదీన వేతనాలు ఇస్తున్నట్టు, అదే కాంగ్రెస్ సాధించిన పెద్ద ఘనత అన్నట్టుగా బడ్జెటులో చెప్పుకోవడం విడ్డూరం అని అన్నారు. బడ్జెట్ లో రూ.62 వేల కోట్ల అప్పులు చేస్తున్నట్టు గొప్పగా చెప్పుకున్నారు. ఇంత భారీగా అప్పు చేస్తున్న ప్రభుత్వం అభివృాద్ధికి ఖర్చు చేస్తున్నది కేవలం రూ.33 వేల కోట్లే. మరి దీన్ని అప్పుల బడ్జెటు అనకుండా అభివృాద్ధి బడ్జెట్ అంటారా అని ప్రశ్నించారు. బడ్జెటులో నిరుద్యోగ భృాతి ప్రస్తావనే లేదు. నెలకు నాలుగు వేలు ఇస్తామని కాంగ్రెస్ యూత్ డిక్లరేషనులో ప్రకటించింది. మరి ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగులకు ఈ ఏడాది జనవరి నుంచి భృాతి ఇవ్వాల్సి ఉండే. తెలంగాణలో సుమారు 35 లక్షల మంది నిరుద్యోగులు ఉంటారని అంచనా. వారికి నెలకు నాలుగు వేల చొప్పున నెలకు 14 వందల కోట్లు అవసరం. మరి ఆ నిధులేవీ బడ్జెటులో పెట్టలేదు. అంటే ఈ పథకాన్ని కాంగ్రెస్ ఎత్తేసినట్టేనా జనవరి నెల నుంచి నిరుద్యోగులకు ఇవ్వాల్సిన ఈ ఏడు నెలల బాకీలు కూడా చెల్లించాలి. అంటే నిరుద్యోగ భృాతికి సుమారు రూ.10 వేల కోట్లు ఈ బడ్జెటులో కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో పేద మహిళల కోసం నెలకు రెండున్నర వేలు ఆర్థిక సహాయం చేయడానికి మహాలక్ష్మీ పథకం కింద ఏటా 14 వేల కోట్లు అవసరమని అంచనా. కర్ణాటకలో గృాహలక్ష్మీ స్కీమ్ కోసం 17,500 కోట్లు కేటాయించారు. మరి ఈ మహాలక్ష్మీ పథకానికి నిధులేవీ. బడ్జెటు ప్రసంగంలో ఈ పథకం ఊసే లేదన్నారు. చేయూత పథకం కింద నెలకు నాలుగు వేల చొప్పున 44 లక్షల మంది పెన్షనుదారులకు ఏటా 21 వేల 120 కోట్లు కావాలని గణాంకాలు చెబుతున్నాయి. అయితే పంచాయతీ రాజ్ శాఖకు కేటాయించింది రూ.29,816 కోట్లు. ఈ నిధులు ఇటు గ్రామాల అభివృాద్ధికి, సామాజిక పెన్షన్లు కలిపి కేటాయించినవి. పెన్షన్ల మొత్తాన్ని పెంచితే, కేటాయించిన నిధులతో గ్రామీణభివృాద్ధి సాధ్యపడదు. అంటే ఈ ఏడాది కూడా పెన్షన్ల పెంపు లేనట్టే. సాగునీటి ప్రాజెక్టులకు ఓట్ ఆన్ అకౌంట్ ( అవుడు కేటాయించిన నిధులు రూ. 28 వేల కోట్లు) కంటే ఇవుడు పూర్తి స్థాయి బడ్జెటులో కోత పడింది. ఇవుడు కేటాయించింది రూ.22,301 కోట్లు. ఆరు నెలలకే ప్రభుత్వ ఆలోచనలో మార్పు వచ్చింది. ఇరిగేషన్ కు



ప్రాధాన్యత తగ్గింది. మరి అరకొర నిధులు ఇరిగేషన్ కు ఏమాత్రం సరిపోవు. గత ప్రభుత్వం చేసిన తప్పులనే ఈ ప్రభుత్వమూ చేస్తోంది. గత ప్రభుత్వంలో ఇరిగేషన్ కోసం చేసిన అప్పులకు చెల్లించాల్సిన కిస్తీలకే ఈ నిధులు సరిపోతాయేమో. 2024-25 బడ్జెట్ అంచనాలు ... మొత్తం వ్యయం రూ.2,91,159 కోట్లు ... బడ్జెటులో రాష్ట్ర ఆదాయాన్ని రూ, రెండు లక్షల 21 వేలకు పైగా చూపారు. గత ఏడాది వచ్చిన ఆదాయం రూ. లక్షా 69 వేల కోట్లు మాత్రమే. అంటే రూ.52 వేల కోట్ల అదనపు ఆదాయం ఎలా సాధ్యమో ఆర్థిక మంత్రి చెప్పాలన్నారు. ఇది కాకుండా రూ.62 వేల కోట్లు అప్పుగా తెస్తున్నారు. అంటే పెరిగే ఆదాయం, వచ్చే అప్పులు అన్నీ కలిపితే రాష్ట్ర వాస్తవిక బడ్జెట్ రెండు లక్షల 40 వేలకు మించదు. అంటే రూ.50 వేల కోట్ల మేరకు బడ్జెట్లో కోత విధించక తప్పదు. అంటే కేటాయింపులు బారెడు ఖర్చు మూరెడుగా బడ్జెట్ ఉండనుంది. దీన్ని బట్టి ఇది బోగస్ బడ్జెట్, అవాస్తవిక బడ్జెట్, అంకెల గారడి బడ్జెట్ అనక తప్పదు.

# నిర్ఘాంతపోయే నిజాలు

**స్కూళ్లలోనూ గంజాయి, డ్రగ్స్ ఆనవాళ్లు**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణలో డ్రగ్స్, గంజాయి వాడకంపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుంది. డ్రగ్స్ అరికట్టడమే లక్ష్యంగా వరుస దాడులు చేస్తోంది. డ్రగ్ పెడ్లర్స్ లో భయానక వాతావరణం సృాష్టిస్తుంది. అయినా నగరంలో ఏదో ఒక మూలన వాటి ఆనవాళ్లు కనిపిస్తూనే ఉన్నాయి. మొన్న ఆర్టీసీ బస్సులో తీసుకెళ్తున్న 7కోట్ల విలువ చేసే హెరాయిన్ పట్టుకోగా తాజాగా హైదరాబాద్లో మరోసారి డ్రగ్స్ కలకలం రేపింది. అంతర్జాతీయ డ్రగ్స్ ముఠా గుట్టురట్టైంది. ఇద్దరు డ్రగ్స్ ముఠా సభ్యులను అరెస్ట్ చేశారు పోలీసులు. వారి నుంచి 40 కిలోల పాపిస్ట్రా, 10 గ్రాముల ఎండిఎంఏ డ్రగ్స్ సీజ్ చేశారు. ఇదిలా ఉంటే డ్రగ్స్ వాడకంపై సంచలన ప్రకటన చేశారు తెలంగాణ పోలీసులు, తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో అధికారులు. నిర్ఘాంతపోయే నిజాలు వెల్లడించారు. కాలేజీలు, స్కూళ్లు, పబ్స్ అన్న తేడా లేకుండా ఎక్కడపడితే అక్కడ డ్రగ్స్, గంజాయి యథేచ్ఛగా యూత్ వాడేస్తోందని ప్రెస్ నోట్ రిలీజ్ చేశారు తెలంగాణ పోలీసులు, యాంటీ నార్కోటిక్ బ్యూరో అధికారులు. పలు కాలేజీల్లో స్టూడెంట్స్ డ్రగ్స్ సేవిస్తుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నట్లు తెలిపారు. ఉస్మానియా మెడికల్ కాలేజ్లో ఆరుగురు జూడాలు గంజాయితో పట్టుబడ్డట్లు చెప్పారు. వారిపై చర్యలు తీసుకోవాలని మెడికల్ కౌన్సిల్కు లేఖ రాసినట్లు తెలిపారు. అలాగే గురునానక్ ఇంజనీరింగ్ కాలేజీలో 15మంది గంజాయి తీసుకున్నట్లు ఎంక్వైరీలో తేలిందన్నారు. సింబయోసిస్ కాలేజీలో 25 మంది విద్యార్థులు గంజాయి సేవిస్తూ పట్టుపడ్డట్లు తెలిపారు. అంతేకాదు సీబీఐటీ కాలేజీలో ఓ విద్యార్థికి గంజాయి పాజిటివ్ వచ్చినట్లు చెప్పారు పోలీసులు. ట్రిబుల్ ఐటీ బాసర లాంటి సంస్థల్లో విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడినట్లు గుర్తించారు. ట్రిబుల్ ఐటీ బాసర కు నాందేడ్ నుండి గంజాయి వస్తున్నట్లు గుర్తించామన్నారు. జోగిపేట జేఎన్టీయూలో ముగ్గురు గంజాయితో పట్టుబడగా.. ఇండస్ స్కూల్తో పాటు సీబీఐటీకి చెందిన స్టూడెంట్స్ ఈ-సిగరేట్లకు అలవాటుపడ్డట్లు పోలీసులు తెలిపారు. డ్రగ్స్ నియంత్రణపై విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు పోలీసులు. స్కూల్స్, కాలేజీలు ఆవరణలో స్నిఫర్ డాగ్స్ తో తనిఖీ చేస్తున్నామని, స్కూల్ ఆవరణలో గంజాయితో పట్టుబడితే జువైనల్ ఆక్ట్ పెడుతున్నట్లు తెలిపారు. సెలబ్రిటీలు చిరంజీవి, సుమన్, పీవీ సింధు లాంటి వారితో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పబ్లో డీజేలపై ప్రత్యేక నిఘా పెట్టి.. మైనర్లకు మద్యం సరఫరా చేయకుండా కఠిన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు అధికారులు. డ్రగ్స్ అరికట్టడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, హ్యూమన్ ఇంటెలిజెన్స్ తో పాటు టెక్నికల్ సహకారంతో డ్రగ్స్ ముఠాల ను వెంటాడుతున్నామని తెలిపారు అధికారులు.

# వివేకా హత్యకేసులో దస్తగిరి సాక్షి మాత్రమే

- తేల్చి చెప్పిన సీబీఐ కోర్టు
- తనను సాక్షిగా పరిగణించాలంటూ దస్తగిరి పిటిషన్ వాదనను పరిగణనలోకి తీసుకున్న సీబీఐ
- నిందితుల జాబితా నుంచి తొలగించి సాక్షిగా పేర్కొనాలన్న ధర్మాసనం




హైదరాబాద్ : మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. నిందితుడిగా ఉన్న దస్తగిరిని సీబీఐ కోర్టు సాక్షిగా పరిగణించింది. ఈ మేరకు దస్తగిరి దాఖలు చేసిన పిటీషన్ను అనుమతిస్తూ నిందితుల జాబితా నుంచి ఆయన పేరును తొలగిస్తూ సీబీఐ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అప్రూవర్ దస్తగిరికి కోర్టు క్షమాభిక్ష : వైఎస్ వివేకా హత్య కేసులో దస్తగిరి 4వ నిందితుడిగా ఉన్నారు. తనను నిందితుల జాబితా నుంచి తొలగించి సాక్షిగా పరిగణనలోకి తీసుకోవాలంటూ షేక్ దస్తగిరి దాఖలు చేసిన పిటిషన్పై న్యాయమూర్తి డాక్టర్ టీ రఘురాం విచారణ చేపట్టి ఉత్తర్వులు జారీ చేశారు.

4వ నిందితుడిగా ఉన్న దస్తగిరిని సాక్షుల జాబితాలో 110వ సాక్షిగా పేర్కొన్నారన్నారని పిటిషనర్ తరవు న్యాయవాది కోర్టుకు తెలిపారు. సాక్షిగా ఉన్న వ్యక్తిని నిందితుల జాబితాలో ఉంచడం సరికాదని అన్నారు. దస్తగిరి అప్రూవర్గా మారడంతో కోర్టు క్షమాభిక్ష ప్రసాదించిందని గుర్తు చేశారు. దీన్ని సవాలు చేస్తూ ఇతర నిందితులు దాఖలు చేసిన పిటిషన్లను హైకోర్టు, సుప్రీం కోర్టులు సైతం కొట్టివేశాయని అన్నారు. అందువల్ల నిందితుల జాబితా నుంచి తొలగించాలని కోరారు. నిందితుల జాబితా నుంచి పేరును తొలగించండి : దస్తగిరి అప్రూవర్గా మారారని, అందువల్ల సాక్షిగా పరిగణనలోకి తీసుకున్నామని సీబీఐ తరవు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఆయనను నిందితుల జాబితా నుంచి తొలగించడానికి ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. ఈ వాదనలతో సీబీఐ కోర్టు ఏకీభవిస్తూ దస్తగిరి పిటిషన్ను అనుమతించింది.

దస్తగిరి పేరును నిందితుల జాబితా నుంచి తొలగించాలని ఆదేశించారు. దీనిపై ఇతర నిందితుల తరవు న్యాయవాదులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఒకసారి కాగ్నిజెన్స్ తీసుకుంటూ జారీ చేసిన ఉత్తర్వులను ఇదే కోర్టు పునఃసమీక్షించజాలదని, అంతేకాకుండా నిందితుడికి ఇచ్చిన క్షమాభిక్షను సవాలు చేస్తూ హైకోర్టులో రెండు పిటిషన్లు పెండింగ్లో ఉన్నాయని, అందువల్ల దస్తగిరి పిటిషన్ను కొట్టివేయాలని అన్నారు. ఈ వాదనలను సీబీఐ కోర్టు తోసివుచ్చింది.

## 33 రకాల వరి పంటలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయించాం: భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరో‌ప్రతినిధి: తెలంగాణలో వరిసాగు విస్తృాతంగా జరుగుతున్నదని, కానీ పండిన పంటలకు సరైన గిట్టుబాటు ధర రాక, పెట్టిన పెట్టుబడి కూడా మిగలక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇవాళ అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా ఆయన ప్రసంగించారు. 33 రకాల వరి పంటలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. తెలంగాణలో వరి సాగు చాలా విస్తృాతంగా జరుగుతున్నది. పండిన పంటకు సరైన ధర రాక, పెట్టుబడి కూడా దక్కక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రాష్ట్రంలో సన్న రకం వరి ధాన్యాల సాగును ప్రోత్సహించడానికి ప్రభుత్వం 33 రకాల వరి ధాన్యాలను గుర్తించి, వాటిని పండించిన రైతుకు క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లించాలని నిర్ణయించింది. దీనివల్ల సన్న రకం వరి సాగు విస్తీర్ణం పెరిగి, రైతులకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుంది

# బడ్జెట్‌లో ఏముంది?

- బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు దొందు దొందే
- కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పకోవడం తప్ప.. ఏమీ కనిపించలే
- ఎన్నికల హామీలన్నిటినీ తుంగలో తొక్కిన కాంగ్రెస్
- రేవంత్ రెడ్డి సర్కార్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్... అభూతకల్పన, అంకెల గారడి, ఆర్భాటం, సంతుష్టీకరణ తప్ప బడ్జెట్ లో ఏమి లేదని.. బడ్జెట్లో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప.. ఏమీ కనిపించలేదని.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నిటినీ తుంగలో తొక్కిందంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రేవంత్ రెడ్డి సర్కార్ పై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై స్పందించిన కిషన్ రెడ్డి.. ప్రతి సంవత్సరం రైతులకు సీజన్ ముందు ఇవ్వాల్సిన పంటపెట్టుబడి సాయం (రైతు బంధు/రైతు భరోసా)కు బడ్జెట్ లో ఎలాంటి కేటాయింపులు చేయలేదని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. బడ్జెట్ మొత్తంలో ఆసరా పెన్షన్ల ప్రస్తావనే లేదు. పెన్షన్లు పెంచుతామని మోసం చేశారన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారని.. కానీ బడ్జెట్లో మాత్రం ఆ ఊసే ఎత్తలేదన్నారు. దళిత సంక్షేమం కోసం కేటాయించాల్సిన బడ్జెట్ రూ.21,072 కోట్ల నుంచి.. రూ.7,638 కోట్లు తగ్గిపోయిందని.. గిరిజన సంక్షేమం కోసం కేటాయించాల్సిన బడ్జెట్ రూ. 4,365 కోట్ల నుంచి.. రూ. 3,969 కోట్లకు తగ్గిపోయిందని తెలిపారు. మొత్తం ప్రపంచం ఏమైపోయినా పర్వాలేదు. కానీ మైనారిటీల సంతుష్టీకరణ మాత్రమే మాకు కావాలనే కాంగ్రెస్ ఆలోచన మరోసారి ఈ బడ్జెట్లో మరోసారి బట్టబయలైందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

2023-24లో రూ.2వేలుగా ఉన్న మైనార్టీ సంక్షేమ నిధులను.. ఈ బడ్జెట్ లో ఏకంగా రూ.3,003 కోట్లకు పెంచారని.. అంటే ఒక్క ఏడాదిలోనే 30% ఈ కోటా బడ్జెట్ పెంచేశారన్నారు. మహిళలకు డ్వాక్రా రుణాలు అని ప్రస్తావించారు. అది ఇప్పటి వరకే ఉన్నది. కాలేజీకి వెళ్లే అమ్మాయిలకు స్కూటీలు అన్నారు దాని ఊసే లేదు. విద్యా నిధి పథకం కింద రూ.5 లక్షల సాయం అన్నారు.. దాని ప్రస్తావన లేదంటూ కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు.. అదీ లేదు. నిరుద్యోగులకు భృాతి ఇస్తామని చెప్పి మోసం చేశారు. ఆర్టీసీ ఉచిత బస్సు పథకం ద్వారా రోడ్డున పడ్డ ఆటో డ్రైవర్లకు రూ.12 వేలు ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. గత పదేండ్లలో బడ్జెట్ లో సరిపోను నిధులు కేటాయించకపోవడంతో తెలంగాణలో విద్యా వ్యవస్థ మొత్తం విధ్వంసమైందని.. దాన్ని బాగు చేయడానికి కనీసం 15 శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాల్సి ఉండగా..7 శాతమే నిధులు కేటాయించిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆదాయం పెంచే మార్గాలేమిటో.. నిధులు ఎలా సమకూర్చుకుంటారో ప్రభుత్వం బడ్జెట్లో చూపించలేదు. గత సర్కారు చేసినట్టే.. ప్రభుత్వ భూములన్నీ అమ్మాలని చూస్తే తెలంగాణ ప్రజలు ఊరుకోరంటూ కిషన్ రెడ్డి పేర్కొనారు.

గత సర్కారు విచ్చలవిడిగా చేసిన అప్పులు కట్టేందుకు, కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు మరిన్ని అప్పులు చేస్తున్నారు. రాష్ట్ర ప్రజలపై ఇప్పటికే ఉన్న రుణభారాన్ని తగ్గించడం లేదని.. పెంచుతున్నారంటూ మండిపడ్డారు. గత ప్రభుతం తెచ్చిన దానికంటే 17 వేల కోట్లు ఎక్కువ అప్పు తెచ్చుకుంటామని ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రతిపాదించారన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు దొందు దొందే అని నిరూపితమైందన్నారు.

## తెలంగాణ బడ్జెట్.. కేటాయింపుల వివరాలివే

తెలంగాణ బ్యూరో‌ప్రతినిధి: తెలంగాణ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క గురువారం అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్ను ప్రవేశపెట్టారు. తెలంగాణ పూర్తి స్థాయి బడ్జెట్ రూ. 2,91,191 కోట్లు. బడ్జెట్ ప్రసంగంలో భాగంగా రాష్ట్ర తలసరి ఆదాయం, అప్పులు, రెవెన్యూ వ్యయం, మూలధన వ్యయం వంటి వివరాలను వెల్లడించారు. అలాగే, బడ్జెట్లో ఏ పథకానికి ఎంత నిధులు కేటాయించారు.. ఈ శాఖకు ఎన్ని నిధులు కేటాయించారనే వివరాలను బడ్జెట్ ప్రసంగంలో వివరించారు ఆర్థిక మంత్రి భట్టి.


**తెలంగాణ బడ్జెట్ 2024-25 పూర్తి వివరాలివే :** తెలంగాణ పూర్తిస్థాయి బడ్జెట్ : రూ.2,91,191 కోట్లు. రెవెన్యూ వ్యయం - రూ.2,20,945 కోట్లు. మూలధన వ్యయం - రూ.33,487 కోట్లు, తెలంగాణ తలసరి ఆదాయం - రూ.3,47,299, తెలంగాణ ఏర్పాటు నాటికి అప్పు - రూ. 75,577 కోట్లు.

ఈ ఏడాది డిసెంబర్ నాటికి అప్పు - రూ. 6.71 లక్షల కోట్లు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రూ. 42 వేల కోట్ల బకాయిలు చెల్లింపు.

**వివిధ రంగాలకు కేటాయింపులు కోట్లలో..** వ్యవసాయం, అనుబంధ రంగాలకు- రూ. 72,659, హార్టికల్చర్ - రూ. 737, పశుసంవర్ధక శాఖ - రూ. 19,080, మహాలక్ష్మి ఉచిత రవాణా - రూ. 723, గృాహజ్యోతి - రూ. 2,418. ప్రజాపంపిణీ వ్యవస్థ - రూ. 3,836, పంచాయతీ రాజ్ - రూ. 29,816, మహిళా శక్తి క్యాంటిన్ - రూ. 50. హైదరాబాద్ అభివృాద్ధి- రూ. 10,000 జీహెచ్ఎంసీ - రూ. 3,000, హెచ్ఎండీఏ - రూ. 500, మెట్రో వాటర్ - రూ. 3,385, హైడ్రా - రూ. 200, ఏయిర్పోర్టు మెట్రో - రూ. 100. ఓఆర్ఆర్ - రూ. 200, హైదరాబాద్ మెట్రో - రూ. 500, ఓల్డ్ సిటీ మెట్రో - రూ. 500. మూసీ అభివృాద్ధి - రూ. 1,500, రీజినల్ రింగ్ రోడ్డు - రూ. 1,500, స్త్రీ, శిశు సంక్షేమం - రూ. 2,736, ఎస్సీ, ఎస్టీ సంక్షేమం - రూ. 17,000 మైనారిటీ సంక్షేమం - రూ. 3,000, బీసీ సంక్షేమం - రూ. 9,200, వైద్య ఆరోగ్యం - రూ. 11,468, విద్యుత్ - రూ. 16,410 అడవులు, పర్యావరణం - రూ. 1,064. ఐటి - రూ. 774, నీటి పారుదల - రూ. 22,301. విద్య - రూ. 21,292, హోంశాఖ - రూ. 9,564, ఆర్ అండ్ బి - రూ. 5,790.

## ఆంధ్రుల హస్తగతమైన గ్రూప్ 1, గ్రూప్ 2 ప్రవేశ పరీక్షలు

**జేఎన్టీయుహెచ్ జేఏసీ చైర్మన్ బొట్ల భిక్షపతి**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: జేయన్టీయుహెచ్ జేఏసీ చైర్మన్ బొట్ల బిక్షపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ 1,2 ప్రవేశ పరిక్షలను నిర్వహించే బాధ్యతను ఆంధ్ర ప్రొఫెసర్లకు అప్పచెప్పడం తెలంగాణ ప్రాంత సినియర్ ప్రొఫెసర్లను అవమానించి తెలంగాణకు ద్రోహం చేయడమేనని భావిస్తున్నాము. ఆంధ్ర ప్రొఫెసర్లు రిటైర్మెంట్ అయిన ఎమెరిటస్ ప్రొఫెసర్లుగా తీసుకోవడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్స్ పరిక్షల భాద్యతలు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. ఈమధ్యనే రిటైర్మెంటైన తెలంగాణ ప్రొఫెసరుకు ఎమెరిటస్ ప్రొఫెసర్ ఇవ్వలేదు తర్వాత రిటైర్మెంటైన ఆంధ్ర ప్రొఫెసర్లకు ఇవ్వడాన్ని యూనివర్సిటీ అధికారులు వునరాలోచించుకొవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

గత రెండుమూడేళ్లుగా జేఎన్టీయూలో తెలంగాణ ప్రాంతానికి చెందిన సీనియర్ ప్రొఫెసర్లను కాదని ఆంధ్రా ప్రాంతానికి చెందిన ప్రొఫెసర్లకు ప్రవేశ పరిక్షల కన్వీనర్, కోకన్వీనర్లుగా తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ నియామకాలకు, అకాడమిక్ ప్రవేశ పరీక్షలకు నిర్వహణ బాధ్యతలు ఆంధ్రోళ్లకు అప్పగించడాన్ని జేయన్టీయుహెచ్ జేఏసీ తరవున తీవ్రంగా ఖండిస్తున్నాము. జేయన్టీయుహెచ్ యూనివర్సిటీలో తెలంగాణ సీనియర్ ప్రొఫెసర్లు పోలీస్ రికట్మెంట్, ఈ సెట్, ఎప్ సెట్ పరిక్షలను ఏలాంటి అవకతవకలకు తావులేకుండా సమర్ధవంతంగా నిర్వహించారు. ఇకనైనా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు, ఇంచార్జీ వైస్ ఛాన్సలర్ బుర్ర వెంకటేశం ఐ.ఏ.యస్ తక్షణమే స్పందించి తెలంగాణ ప్రాంతానికి చెందిన ప్రొఫెసర్లకు సముచిత స్థానం కల్పించాలని వినమ్రంగా జేయన్టీయుహెచ్ జేఏసీ చైర్మనుగా, తెలంగాణ ఉద్యమకారునిగా, జేఏసీ కమిటీ తరవున విజ్ఞప్తి చేశారు.

## యువతలో నైపుణ్యాలు పెంచేందుకు

# స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు

తెలంగాణ బ్యూరో‌ప్రతినిధి: ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులను ఆకర్షించే అగ్రగామి గమ్యస్థానంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్ది.. స్థానికంగాను, విదేశాల్లోనూ సులభంగా ఉద్యోగాలు పొందడానికి కావాల్సిన ప్రపంచస్థాయి నైపుణ్యాలను తెలంగాణ యువకుల్లో పెంపొందించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఇవాల అసెంబ్లీలో బడ్జెట్ ప్రసంగంలో ఆయన ఈ విషయం చెప్పారు.

ఇదే ధ్యేయంతో తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే హైదరాబాద్లో పబ్లిక్-ప్రైవేటు భాగస్వామ్యంతో తెలంగాణ నైపుణ్యాల విశ్వవిద్యాలయం ను స్థాపించి, నడిపించాలని నిర్ణయించిందని భట్టి తెలిపారు. ఈ విశ్వవిద్యాలయంలో వివిధ పరిశ్రమలకు అవసరమైన 17 రకాల నైపుణ్యాలను నేర్పనున్నట్లు చెప్పారు. వీటిలో సర్టిఫికెట్, డిప్లమో, డిగ్రీ కోర్సులు ఉంటాయన్నారు.



# రైతుల తలరాతలు మార్చే చారిత్రక నిర్ణయం

**నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్న దాశరథి కవితతో శాసనసభ ముందుకు రాష్ట్ర బడ్జెట్ ను ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. గత పదేళ్లలో అస్తవ్యస్త పాలన సాగిందని అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఆశించిన అభివృద్ధి జరగలేదని అన్నారు. గత పదేళ్లలో అభివృద్ధి, సంక్షేమం సన్నగిల్లిందని తెలిపారు. రాష్ట్రం వచ్చాక అప్పు పదిరెట్లు పెరిగిందన్నారు. ఉద్యమ ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. అప్పులతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రమాదకరంగా మారిందని విమర్శించారు. గత ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ పాటించలేదని జీతాలు, పింఛన్ల చెల్లింపులకు కటకటలాడాల్సిన పరిస్థితన్నారు.**

గత ప్రభుత్వ విధానాలతో ప్రాజెక్టులు ఆశించిన ఫలితాలు ఇవ్వలేదని భట్టి అన్నారు. దిద్దుబాటు చర్యలు చేపట్టి మేలైన ప్రాజెక్టులు నిర్మిస్తామని తెలిపారు. ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు, పింఛన్లు చెల్లిస్తున్నామని తెలియజేశారు. రాష్ట్ర అప్పులు తీర్చేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఇప్పటివరకు రూ.34,579 కోట్లు వివిధ పథకాలకు ఖర్చు చేశామని తెలిపారు. కొత్త ప్రభుత్వ ఉద్యోగాల సృష్టి, నియామకాల్లో పారదర్శకతకు చర్యలు చేపట్టామని అన్నారు. త్వరలో నియామక ప్రణాళిక క్యాలెండర్ విడుదల చేస్తామని తెలిపారు. రైతుభరోసా సహా హామీలన్నీ త్వరలోనే అమలు చేసి తీరుతామన్నారు. బడ్జెట్ కేవలం అంకెల సమాహారం కాదని బడ్జెట్ అనేది విలువలు, ఆశల వ్యక్తీకరణ కూడా అని అన్నారు. జిల్లాల మధ్య ఆదాయ అంతరాలు తగ్గించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు.

అసమానతలు లేని సమసమాజ స్థాపన దిశగా అడుగుల వేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఏడాది నుంచి పీఎం ఫసల్బీమా యోజనలో చేరాలని నిర్ణయించామని తెలిపారు. రైతులు చెల్లించాల్సిన బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందని అన్నారు. రైతులకు పైసా ఖర్చు లేకుండా పంటలకు పూర్తి భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. వరి రైతులకు క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలని నిర్ణయించారు. కమిటీ అధ్యయనం తర్వాత ధరణి సమస్యలకు శాశ్వత పరిష్కారం చేస్తామని తెలిపారు. బడ్జెట్లో సింహభాగం వ్యవసాయానికే కేటాయించామన్నారు. రైతుల తలరాతలు మార్చే చారిత్రక నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. ఉచిత బస్సు పథకం సొమ్ము నెలవారీగా ఆర్టీసీకి ఇస్తున్నామని తెలిపారు. ఆర్టీసీ బిలియన్ డాలర్ కార్పొరేషన్గా అవతరణకు దోహదపడుతుందన్నారు.

### ‘తప్పుడు నిర్ణయాలు - నో రిజల్ట్స్’

‘గత పాలకులు తీసుకున్న తప్పుడు నిర్ణయాల కారణంగా సాగునీటి ప్రాజెక్టులు ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. అవినీతి సొమ్మును ఏ కాల్వల ద్వారా పారించాలని గత పాలకులు పని చేశారు. దీంతో మన నీళ్లను మనం సమర్థంగా ఉపయోగించుకోలేకపోయాం. దీన్ని సరిదిద్దేందుకు ఈసారి నిధులు కేటాయించాం. అప్పులు పెరగడంతో రాష్ట్ర ఆర్థిక స్థితి ప్రమాదకర స్థాయికి చేరుకుంది. సొంత జాగీరులా మార్చేయడంతో ఇబ్బందులు పడుతున్నాం. రాష్ట్రం ఏర్పడే నాటికి పరిపుష్టిగా ఉన్న రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా మార్చేశారు. ఉద్యోగులకు సరైన టైంలో జీతాలు ఇవ్వలేకపోతున్నాం. వాళ్లే కాకుండా ప్రభుత్వ పథకాలపై ఆధారపడిన వాళ్లు కూడా ఇబ్బంది పడుతున్నారు.’ అని భట్టి పేర్కొన్నారు.

## హైదరాబాద్‌పై వరాల జల్లు

హైదరాబాద్... రాష్ట్ర రాజధానిపై బడ్జెట్లో ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. హైదరాబాద్ మహానగరాభివృద్ధి కోసం ఎప్పుడు లేని విధంగా రూ.10వేల కోట్లు కేటాయించింది. దేశంలోని ప్రధాన నగరాల్లో ఒకటైన హైదరాబాద్ అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు నిధుల కేటాయింపుపై ప్రత్యేక దృష్టి సారించింది. పారిశుద్ధ్యం, మరుగు నీరు, తాగునీటి వ్యవస్థలు గత పదేళ్లలో అత్యంత నిర్లక్ష్యానికి గురైనట్లు విమర్శించిన ప్రభుత్వం మితిమీరిన కాలుష్యంతో మూసీ, హుస్సేన్ సాగర్ విషతుల్యంగా మారాయని తెలిపింది. అలాగే మురుగునీటి కాలువ నిర్వహణ లోపంతో చినుకు పడితే నగరం జలమయమై ప్రజాజీవనం అస్తవ్యస్థంగా మారే పరిస్థితి ఎదురైందని, దూరదృష్టి లేని ప్రణాళికలు, ఇబ్బడిముబ్బడిగా అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించకపోవడంతో నగరాభివృద్ధి కుంటుపడిందని ఆరోపించింది.

**హైడ్రాకు ప్రత్యేక నిధులు :** ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు జీహెచ్ఎంసీ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు రూ.3వేల 65 కోట్లు, హెచ్ఎండీఏకు రూ.500 కోట్లు, తాగునీరు, మురుగునీటి వ్యవస్థను మెరుగు పర్చడానికి జలమండలికి రూ.3వేల 385 కోట్లను ఈ బడ్జెట్లో ప్రతిపాదించింది. అలాగే



ఇటీవల ప్రభుత్వ ఆస్తులు, భూములు పరిరక్షణతోపాటు విపత్తుల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రాకు కూడా ప్రత్యేకంగా రూ.200 కోట్లను కేటాయించింది.

**మెట్రో విస్తరణ :** మెట్రో రైలు రెండో దశ విస్తరణలో భాగంగా ఎయిర్ పోర్టు వరకు మెట్రో విస్తరణకు రూ.100 కోట్లు, హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు రూ.500 కోట్లు, ఓల్డ్ సిటీలో మెట్రో విస్తరణకు రూ.500 కోట్లు, మల్టీ మోడల్ సబ్ అర్బన్ రైలు ట్రాన్స్ పోర్టు సిస్టమ్ కోసం రూ.50 కోట్లతో పాటు ఔటర్ రింగురోడ్డు అభివృద్ధి కోసం రూ.200 కోట్ల నిధులను కేటాయించింది.

**మూసీ నది ప్రక్షాళనకు** తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని పదే పదే చెబుతూ ఈసారి బడ్జెట్లో మూసీ రివర్ ఫ్రంట్ డెవల్మెంట్ ప్రాజెక్టు కోసం రూ.1500 కోట్లు కేటాయించింది. ఆ నిధులతో మూసీనది తీర ప్రాంత పర్యావరణ వ్యవస్థను పునరుద్ధరిస్తామని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రాజెక్టు వల్ల సుమారు 110 చదరపు కిలోమీటర్ల పట్టణ ప్రాంతం పునరుజ్జీవం అవుతుందని, అలాగే నదీ తీర ప్రాంతంలో కొత్త వాణిజ్య, నివాస కేంద్రాలు వెలిసి పాత చారిత్రక ప్రాంతాలు కొత్తదనాన్ని సంతరించుకుంటాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

**జాతీయ రహదారులతో అనుసంధానం :** ఉత్తర ప్రాంతాల్లోని 158.6 కిలోమీటర్లు పొడవున్న సంగారెడ్డి-తుప్రాన్- గజ్వేల్- చౌటుప్పల్ రోడ్డును, దక్షిణ ప్రాంతంలోని 189 కిలోమీటర్లు పొడవున్న చౌటుప్పల్- షాద్నగర్ - సంగారెడ్డి రోడ్డును జాతీయ రహదారులుగా ప్రకటించడానికి వీలుగా అప్గ్రేడ్ చేయాలని ప్రతిపాదించింది. అలాగే ఆర్ఆర్ఆర్ను హైదరాబాద్ నగర ఉత్తర, దక్షిణ ప్రాంతాలనూ, తూర్పు పశ్చిమ ప్రాంతాలనూ కలుపుతూ జాతీయ రహదారులతో అనుసంధానం చేయాలని భావిస్తుంది.

**పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా** తొలుత నాలుగు మార్గాలతో నిర్మించి దానిని 8 మార్గాల సామర్థ్యానికి విస్తరిస్తామని, ఈ ప్రాజెక్టు వల్ల ఓఆర్ఆర్కు, ఆర్ఆర్ఆర్కు మధ్య పలు పరిశ్రమలు, వాణిజ్య సేవలు, రవాణ పార్కులు అభివృద్ధి చెందుతాయని ప్రభుత్వం భావిస్తోంది. ప్రాథమిక అంచనాల ప్రకారం ఆర్ఆర్అర్ ఉత్తర ప్రాంతం అభివృద్ధికి రూ.13,522 కోట్లు, దక్షిణ ప్రాంతాభివృద్ధికి రూ.12,980 కోట్ల ఖర్చు అవుతాయని ప్రభుత్వం భావిస్తోంది.



### హైదరాబాద్ నగర అభివృద్ధి

రాష్ట్ర బడ్జెట్లో హైదరాబాద్ నగర అభివృద్ధికి రూ.10 వేల కోట్లు
జీహెచ్ఎంసీలో మౌలిక వసతుల కల్పన -రూ.3,065 కోట్లు
హెచ్ఎండీఏలో మౌలిక వసతుల కల్పన - రూ.500 కోట్లు
మెట్రో వాటర్ వర్క్స - రూ.3,385 కోట్లు
హైడ్రా సంస్థ - రూ.200 కోట్లు
విమానాశ్రయం వరకు మెట్రో విస్తరణ - రూ. 100 కోట్లు
ఔటర్ రింగ్ రోడ్డు - రూ. 200 కోట్లు
హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు - రూ.500 కోట్లు
పాతబస్తీ మెట్రో విస్తరణ -రూ.500 కోట్లు
మల్టీ మోడల్ సబర్బన్ రైల్ ట్రాన్స్పోర్ట్ సిస్టమ్ - రూ.50 కోట్లు
మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు - రూ.1500 కోట్లు
ఐటీఐల ఆధునీకరణ - రూ.300 కోట్లు

## ఆరు గ్యారెంటీలకు నిధుల కేటాయింపులు

**మహాలక్ష్మి - ఉచిత రవాణా పథకం:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణలోని మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు. ఇప్పటివరకూ 68.60 కోట్ల ప్రయాణాలను మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా చేశారు. పర్యవసానంగా వారికి రూ.2,351 కోట్లు ఆదా అయ్యింది. ఈ పథకానికి అయ్యే ఖర్చు ఆర్టిసికి ప్రభుత్వం నెలవారీగా చెల్లిస్తుంది.

**రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం..** ఈ పథకం ద్వారా ఇప్పటివరకూ 39,57,637 కుటుంబాలకు లబ్ది చేకూరింది. ప్రభుత్వం ఈ పథకానికి రూ.200 కోట్లు వెచ్చించగా.. ఈ బడ్జెట్లో రూ.723 కోట్లు ప్రతిపాదించారు.

**గృహజ్యోతి పథకం....** ఈ పథకాన్ని ఈ ఏడాది మార్చి 1 నుంచి అమలు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ పథకం జులై 15 నాటికి, 45,81,676 ఇళ్లల్లో వెలుగులు నింపిందని.. ఈ పథకం కింద డిస్కంలకు ప్రభుత్వం ఇప్పటివరకూ రూ.583.05 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఈ బడ్జెట్లో రూ.2,418 కోట్లు ప్రతిపాదిస్తున్నట్లు పేర్కొన్నారు.

**ఇందిరమ్మ ఇండ్ల పథకం ..** దీని ద్వారా పేదలు ఇండ్లను కట్టుకోవడానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించామని భట్టి తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రతీ నియోజకవర్గంలో కనీసం 3,500 ఇండ్ల చొప్పున, మొత్తం 4,50,000 ఇండ్ల నిర్మాణానికి సహకారం అందించాలని నిర్ణయించామన్నారు. ‘ఈ పథకం కింద నిర్మించే ఇండ్లు కనీసం 400 చదరపు అడుగుల విస్తీర్ణంతో, ఆర్.సి.సి కప్పుతో వంట గది, టాయిలెట్ సౌకర్యం కలిగి ఉంటాయి. 2 పడక గదుల ఇండ్ల పథకం క్రింద పూర్తైన ఇండ్లను త్వరలోనే కేటాయిస్తాం.’ అని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీల అమలుకు ప్రాధాన్యం ఇవ్వడ సహా వ్యవసాయం, నీటి పారుదల రంగం, విద్య, వైద్యం, పారిశ్రామిక, ఐటీ అభివృద్ధి, విద్యుత్ రంగం, స్త్రీ శిశు సంక్షేమం, పశు సంవర్ధకం వంటి రంగాలపై సర్కారు ఎక్కువ ఫోకస్ చేసింది.




## రూ.2,91,159 కోట్లతో రాష్ట్ర బడ్జెట్

రూ.2,91,159 కోట్లతో రాష్ట్ర బడ్జెట్ను మంత్రి భట్టి ప్రవేశపెట్టారు. దీనిలో
రెవెన్యూ వ్యయం - రూ.2,20,945 కోట్లు
మూలధన వ్యయం - రూ.33,487 కోట్లు
హెూంశాఖ - రూ.9,564 కోట్లు
పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి - రూ.29,816 కోట్లు
ఆర్ అండ్ బీ శాఖ - రూ.5,790 కోట్లు
నీటిపారుదల శాఖ - రూ. 22,301 కోట్లు
వ్యవసాయం - రూ.72,659 కోట్లు
విద్యా రంగం - రూ.21,292 కోట్లు
వైద్యం, ఆరోగ్యం - రూ. 11,468 కోట్లు
ట్రాన్స్ కో, డిస్కంలు - రూ.16,410 కోట్లు
అడవులు, పర్యావరణం - రూ.1,064 కోట్లు
స్త్రీ, శిశు సంక్షేమం - రూ.2,736 కోట్లు
ఎస్సీ సంక్షేమం - రూ.33,124 కోట్లు
ఎస్టీ సంక్షేమం - రూ.17,056 కోట్లు
బీసీ సంక్షేమం - రూ.9,200 కోట్లు
మైనార్టీ సంక్షేమం - రూ.3,003 కోట్లు
పరిశ్రమల శాఖ - రూ. 2,762 కోట్లు
ఐటీ రంగం - రూ.774 కోట్లు
ప్రజాపంపిణీ కోసం రూ.3,836 కోట్లు
పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి రూ.29,816 కోట్లు
ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు - రూ.1,525 కోట్లు
స్త్రీ, శిశు సంక్షేమం - రూ.2,736 కోట్లు
ఎస్సీ సంక్షేమం రూ.33,124 కోట్లు
ఎస్టీ సంక్షేమం రూ.17,056 కోట్లు
మైనార్టీ సంక్షేమం రూ.3,003 కోట్లు
బీసీ సంక్షేమం రూ.9,200 కోట్లు
వైద్యం, ఆరోగ్యం - రూ. 11,468 కోట్లు
ట్రాన్స్ కో, డిస్కంలు - రూ.16,410 కోట్లు
అడవులు, పర్యావరణం - రూ.1,064 కోట్లు
విద్యా రంగం రూ.21,292 కోట్లు
హెూంశాఖ రూ.9,564 కోట్లు
ఆర్ అండ్ బీ - రూ.5,790 కోట్లు
పరిశ్రమల శాఖ %-% రూ. 2,762 కోట్లు
ఐటీ రంగం - రూ. 774 కోట్లు
నీటిపారుదల శాఖ %-% రూ. 22,301 కోట్లు
ఉద్యానవనం - రూ.737 కోట్లు
పశుసంవర్ధకం - రూ.1,980 కోట్లు
ప్రజాపంపిణీ - రూ.3,836 కోట్లు
ఐటీఐల ఆధునీకరణ - రూ.300 కోట్లు
రూ.500 గ్యాస్ సిలిండర్ - రూ.723 కోట్లు
గృహజ్యోతి పథకం - రూ.2,418 కోట్లు
బడ్జెట్ స్వరూపం
రెవెన్యూ వ్యయం రూ.2,20,945 కోట్లు
మూలధన వ్యయం రూ.33,487 కోట్లు
వ్యవసాయం రూ.72,659 కోట్లు
ఉద్యానవనం రూ.737 కోట్లు
పశుసంవర్ధకం రూ.1,980 కోట్లు
రూ.500 గ్యాస్ సిలిండర్ పథకం రూ.723 కోట్లు
గృహజ్యోతి పథకం రూ.2,418 కోట్లు



## భారత కాలమానం ప్రకారం రాత్రి 11 గంటలకు ప్రారంభం

స్థానిక కాలమానం ప్రకారం జూలై 26న సాయంత్రం 7.30 గంటలకు ఒలింపిక్స్ ప్రారంభ వేడుకలు మొదలవుతాయి. భారత కాలమానం ప్రకారం రాత్రి 11 గంటలకు ప్రారంభమై అర్ధరాత్రి 2 గంటలు దాటేంత వరకు ఈ వేడుకలు కొనసాగనున్నాయి. ఒలింపిక్స్ ప్రారంభ వేడుకలను 6 లక్షల మంది ప్రత్యక్షంగా తిలకించేలా ఫ్రాన్స్ ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. మన దేశంలోని క్రీడాభిమానులు స్పోర్ట్స్ చానెళ్ల ద్వారా ఒలంపిక్స్ ఓపెనింగ్ సెర్మనీని లైవ్‌లో చూడొచ్చు.



# సరిగ్గా వందేళ్ల తర్వాత పారిస్‌లో ఒలంపిక్స్

- అప్పటిలో 27 అథ్లెటిక్స్ ఈవెంట్లు అన్నీ పురుషులకు మాత్రమే
- 2024 ఒలంపిక్స్‌లో 23 ఈవెంట్లు
- పురుషులతో సమానంగా 23 ఈవెంట్లలో మహిళలు



పారిస్‌ః విశ్వ క్రీడల సంరంభానికి అంతా సిద్ధమవుతోంది. పారిస్ ఒలంపిక్స్ 2024 లో సత్తా చాటేందుకు ప్రపంచ దేశాలకు చెందిన అథ్లెట్లు... ఫ్రాన్స్లో అడుగుపెట్టారు. విశ్వ క్రీడల్లో పతకం గెలిచి తమ దేశ కీర్తిని అంతర్జాతీయ వేదికపై రెపరెపలాడించాలని ఉత్సాహంతో ఉవ్విళ్లూరుతున్నారు. పారిస్లో చివరి ఒలంపిక్స్ గేమ్స్ 1924లో జరిగాయి. మళ్లీ ఇప్పుడు 2024లో జరుగుతున్నాయి. అంటే సరిగ్గా వంద సంవత్సరాల(100 ) తర్వాత పారిస్లో విశ్వ క్రీడలు నిర్వహిస్తున్నారు. ఈ వంద సంవత్సరాల్లో క్రీడల్లో గణనీయమైన మార్పులు వచ్చాయి. ఈ వందేళ్ల కాలంలో అథ్లెటిక్స్లో జరిగిన మార్పులు చేర్పులను మరోసారి నెమరు వేసుకుందాం.

**క్రీడల్లో భారీ మార్పులు..** మరికొద్ది గంటల్లో ఒలంపిక్ క్రీడలు ప్రారంభం కాబోతున్నాయి. సరిగ్గా 100 సంవత్సరాల తర్వాత పారిస్ మూడవసారి ఒలంపిక్సు ఆతిథ్యం ఇవ్వనుంది. గత 10 దశాబ్దాల కాలంతో విశ్వ క్రీడల్లో పెను మార్పులు సంభవించాయి. 1924 పారిస్లో జరిగిన ఒలంపిక్ క్రీడలలో 27 అథ్లెటిక్స్ ఈవెంట్లు జరిగాయి. ఈ 27 విభాగాలన్నీ పురుషులకు మాత్రమే నిర్వహించారు. 1928లో ఆమ్స్టర్డామ్లో జరిగిన ఒలంపిక్స్లో మహిళలను ఒలంపిక్ ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్లలోకి అనుమతించలేదు. కానీ పారిస్లో జరిగే 2024 ఒలంపిక్స్లో అథ్లెటిక్స్ ఈవెంట్లో మహిళలకు 23. పురుషులకు 23 విభాగాలు ఉన్నాయి. అంతే పారిస్లో వందేళ్ల క్రితం జరిగిన అథ్లెటిక్స్ విభాగంలో అసలు పోటీలోనే లేని మహిళ అథ్లెట్లు... ఇప్పుడు మాత్రం పురుషులతో సమానంగా 23 ఈవెంట్లలో పోటీ పడుతున్నారు. అయితే శతాబ్దం క్రితం పారిస్లో జరిగిన ఒలంపిక్స్లో కనిపించిన కొన్ని విభాగాలను తర్వాత తొలగించారు. క్రాస్ కంట్రీ వ్యక్తిగత విభాగం, టీం ఈవెంట్లు, 3000 మీటర్ల టీం రేస్, 10,000 మీటర్ల వాక్ అండ్ పెంటాథ్లాన్ ఈవెంట్లు తర్వాతి ఒలంపిక్స్ క్రీడల నుంచి తొలగించారు. దిగ్గజ అథ్లెట్ పావో నూర్మి తన ఐదు బంగారు పతకాలలో మూడు స్వర్ణ పతకాలను ఈ తీసేసిన ఈవెంట్లలోనే సాధించాడు.

**ఆస్పత్రికి అథ్లెట్లు..** పారిస్లో జరిగిన 1924 ఒలంపిక్స్లో 10,000 మీటర్ల క్రాస్ కంట్రీ రేస్లో 38 మంది పాల్గొన్నారు. అయితే 45 డిగ్రీల ఉష్ణోగ్రతలో సీన్ ఒడ్డున ఉన్న ఫ్యాక్టరీల సమీపంలో ఈ రేస్ నిర్వహించారు. అప్పుడు హానికరమైన పొగను పీల్చిన అథ్లెట్లు సొమ్మసిల్లి పడిపోగా వారిని ఆస్పత్రికి తరలించారు. మొత్తం 38 మంది రేస్లో పాల్గొనగా కేవలం 15 మందే ఆ రేస్ను పూర్తి చేశారు. ఆ ఒలంపిక్స్లో పెంటాథ్లాన్ 7.77 మీటర్ల లాంగ్ జంప్ చేసి అమెరికాకు చెందిన రాబర్ట్ లెజెండ్రె కాంస్య పతకాన్ని సాధించాడు. ఆ ఒలంపిక్స్లో వ్యక్తిగత ఒలంపిక్ బంగారు పతకాన్ని గెలుచుకున్న మొదటి నల్లజాతి క్రీడాకారుడిగా హబ్బర్డ్, రికార్డు సృష్టించాడు. అమెరికాకు చెందిన మోర్గాన్ టేలర్ 1924లో పారిస్లో జరిగిన 400 మీటర్ల హర్డిల్స్లో స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నాడు. ఇలా 1924 పారిస్ ఒలంపిక్స్లో పతకాలను అందించిన కొన్ని ఈవెంట్లు తర్వాత కాలగర్భంలో కలిసిపోయాయి.

# కోటి ఆశలతో భారత్




- నీరజ్‌పై భారీ అంచనాలు
- నిఖత్ జరీన్ పంచ్ అదిరేనా?
- గన్స్ గర్జిస్తే పతకాల పండుగే

పారిస్‌ః మహా క్రీడాసంగ్రామం ఒలంపిక్స్లో భారత్ భారీ అంచనాలతో బరిలోకి దిగుతోంది. టోక్యో విశ్వక్రీడల తర్వాత మన ఆటగాళ్లు, అభిమానుల్లో కొండంత ఆత్మవిశ్వాసం కనిపిస్తోంది. గత క్రీడల్లో నీరజ్ చోప్రా జావెలిన్ త్రో పసిడి పతకాన్ని కొల్లగొట్టడం కొత్త జోష్ నింపింది. మనోళ్లలోనూ ప్రపంచ స్థాయి ప్రతిభ దాగుందన్న నమ్మకం కలిగించింది. ఇక, 40 ఏళ్ల తర్వాత భారత హాకీ జట్టు పతకం (కాంస్యం) నెగ్గడం యావద్దేశాన్ని మురిపించింది. టోక్యోలో 7 పతకాలు సాధించిన భారత్పై అంచనాలు అమాంతం పెరిగి పోయాయి. 44 ఏళ్ల టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్న పారిస్ ఒలింపిక్స్లో పాల్గొనే భారత జట్టులో అత్యంత వృద్ధ అథ్లెట్. బోపన్న మూడోసారి ఒలింపిక్స్లో ఆడనున్నాడు. 14 ఏళ్ల ధినిధి దేశింగు భారత జట్టులో అతి పిన్న వయసు అథ్లెట్. బెంగళూరుకు చెందిన 14 ఏళ్ల స్విమ్మర్ ధీనిధి దేశింఘు 2024 పారిస్ ఒలింపిక్స్లో భారతదేశవు అతి పిన్న వయస్కురాలిగా చరిత్ర సృష్టించడానికి సిద్ధంగా ఉంది.

**అంచనాలను అందుకొనేనా?..** లండన్ ఒలింపిక్స్ నుంచి నిరాశపర్చకుండా పతకాలు అందిస్తున్న విభాగం బ్యాడ్మింటన్. 2012లో సైనా నెహ్వాల్ కాంస్యం తర్వాత.. రియో, టోక్యోల్లో పీవీ సింధు రజత, కంచు పతకాలను సాధించింది. అయితే, ఈసారి డబుల్స్ టాప్ జోడీ సాత్విక్ సాయిరాజ్–చిరాగ్ షెట్టి మెడల్ కొల్లగొడతారని లెక్కలు వేస్తున్నారు. రెండు ఒలింపిక్ మెడల్స్ సాధించిన సింధు ప్రస్తుతం అంతగా ఫామ్లో లేకపోయినా.. అత్యుత్తమ వేదికలపై అనూహ్య ప్రదర్శనలు చేయగల సత్తా ఆమెకు ఉంది. పురుషుల సింగిల్స్లో బరిలోకి దిగనున్న హెచ్‌ఎస్ ప్రణయ్, లక్ష్య సేన్ను అండర్ డాగ్స్గా అంచనా వేస్తున్నారు.

**నిఖత్ జరీన్ పైనే ఆశలు..** బాక్సింగ్లో భారత పతక ఆశలన్నీ రెండుసార్లు వరల్డ్ చాంపియన్ నిఖత్ జరీన్ (50 కిలోలు), టోక్యో కాంస్య పతక విజేత లవ్లీనా బోర్గొహైన్ (75 కిలోలు) పైనే ఉన్నాయి. నిఖత్కు సులువైన డ్రా ఎదురవడంతో ఆమె పతక రౌండ్కు చేరుకొనే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తుండగా.. లవ్లీనా పోరాడాల్సిన పరిస్థితి.

**గురి కుదిరితే..** భారీగా పతకాలు సాధిస్తుందనే అంచనాలున్న ఏకైక ఈవెంట్ షూటింగ్. అయితే, గత రెండు ఒలింపిక్స్లో మన గన్లు తుస్సుమన్నాయి. కానీ, ఈసారి 21 మందితో బరిలోకి దిగుతోంది. గత కొన్నేళ్లుగా ప్రపంచకప్ టోర్నీలలో రికార్డుల మోత మోగిస్తున్న మన షూటర్ల గురి కుదిరితే.. పతకాల పండుగే..! పిస్టల్ క్వీన్ మను భాకర్, రైఫిల్ 3 పొజిషన్లో వరల్డ్ రికార్డ్ సాధించిన షిఫ్ట్ కౌర్ పతకాలు తేగలరన్న అంచనాలు భారీగా ఉన్నాయి. హైదరాబాద్ షూటర్ ఇషా సింగ్ కూడా సంచలనాలు సృష్టించగలదు.

**వినేష్, అమన్కు చాన్సు ..** 2008 నుంచి వరుసగా పతకాలు అందిస్తున్న విభాగం రెజ్లింగ్. గత ఈవెంట్లో రవి దహియా రజతం, బజ్రంగ్ పూనియా కాంస్యం సాధించారు. అయితే, అంతర్గత విభేదాల కారణంగా రెజ్లింగ్ విభాగం కుదేలైంది. వినేష్ ఫొగట్ (50 కిలోలు), అంతిమ్ పంగల్ (53 కిలోలు), అమన్ సెహ్రావత్ (57 కిలోలు)పై పతక ఆశలున్నాయి.

**పక్కా అంటే పక్కా..** పక్కాగా పతకం లభిస్తుందని చెప్పగలిగే విభాగం జావెలిన్ త్రో. గతంలో ట్రాక్ అండ్ ఫీల్డ్లో పతకం అంటే.. కలలో ఊహించని విషయం. అయితే, బల్లెం వీరుడు నీరజ్ చోప్రా అందరి అంచనాలను తలకిందులు చేస్తూ.. 2020 ఒలింపిక్స్లో ఏకంగా స్వర్ణం అందించాడు. డిఫెండింగ్ చాంప్గా బరిలోకి దిగుతున్న చోప్రా మళ్లీ పతకం సాధిస్తాడనే అంచనాలు భారీగా పెరిగాయి. చోప్రాతోపాటు మెగా ఈవెంట్కు అర్హత సాధించిన కిశోర్ జనా కూడా పోడియం ఫినిష్ చేయగలడేమో చూడాలి.

**మీరాబాయి సింగిల్గా..** వెయిట్ లిఫ్టింగ్లో బరిలో ఉన్న ఏకైక అథ్లెట్ మీరాబాయి చాను. టోక్యోలో రజతం సాధించిన మీరా (49 కిలోలు) ఈసారి స్వర్ణం పట్టేయాలన్న పట్టుదలతో ఉంది. అయితే, గాయాలతో ఇబ్బందులు పడిన చానుకు ఈసారి గట్టిపోటీ ఎదురుకానుంది.

**హాకీలో పోటీ తీవ్రం..** ఎట్టకేలకు హాకీలో పతక దాహం తీరింది. నాలుగు దశాబ్దాల తర్వాత గత క్రీడల్లో భారత జట్టు కంచు మోత మోగించింది. ఆ తర్వాత ఆసియా క్రీడల్లో స్వర్ణంతో పారిస్ బెర్త్ పట్టేసింది.



## వరుసగా మూడో పతకంపై

# సింధు దృష్టి

- చైనా ఆటగాళ్ల లెక్క తేల్చాలంటున్న పరిశీలకులు
- పరిస్థితులను అనుకూలంగా మార్చుకుంటే పతకం ఖాయమే



ఆదివారం ప్రారంభం కానున్న సింధూ ఆట పారిస్ ఒలింపిక్స్ 2024 లో వరుసగా మూడో పతకంపై భారత స్టార్ షట్లర్ పీవీ సింధు కన్నేసింది. ఇప్పటికే ఒక రజత పతకం... మరో కాంస్య పతకంతో వరుసగా రెండు పతకాలు తన ఖాతాలో వేసుకున్న సింధు.. మూడో పతకం సాధించి చరిత్ర సృష్టించాలని పట్టుదలతో ఉంది. ఒలింపిక్స్లో పీవీ సింధు పతక వేట ఆదివారం ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్లో మాల్దీవులకు చెందిన ఫాతిమత్ నబాహా అబ్దుల్ రజాక్తో సింధు తలపడనుంది.

2016లో రజత పతకం సాధించిన సింధు... 2021టోక్యో ఒలిపింక్స్లో కాంస్యం సాధించింది. ఇక పారిస్లోనూ పతకం సాధిస్తే వరుసగా మూడు పతకాలు సాధించిన తొలి అథ్లెట్గా సింధు రికార్డు సృష్టించనుంది.గత అక్టోబరులో మోకాలి గాయం తర్వాత కొంత కాలం పాటు సింధు ఆటకు దూరంగా ఉన్నారు. సింధు 2024 సీజన్లో మలేషియా మాస్టర్స్ ఫైనల్లో ఓడిపోయింది. 2024 సీజన్లో సింధు 15 విజయాలు, తొమ్మిది పరాజయాలు నమోదు చేసింది. సింధుకు ఈ ఒలింపిక్స్లో పతకం అంత తేలిగ్గా కనిపించడం లేదు. మహిళల సింగిల్స్లో 10వ ర్యాంకింగ్లో ఉన్న సింధుకు ప్రధాన అవరోధాలను అధిగమిస్తే పతకం చేరినట్లే. మరి సింధుకు సవాల్ విసిరే ఆటగాళ్లు, ప్రధాన ప్రత్యర్థులు ఎవరో చూసేద్దామా..?

**హి బింగ్ జియావో...** గ్రూప్ లో ఉన్న సింధు తన తొలి మ్యాచ్లో 111వ ర్యాంక్లో ఉన్న మాల్దీవుల ఫాతిమత్ నబాహా అబ్దుల్ రజాక్తో తలపడుతుంది. ఈ మ్యాచ్లో సింధు విజయం లాంఛనమే. అయితే ఈ గ్రూప్లో చైనాకు చెందిన హి బింగ్ జియావో నుంచి సింధుకు సవాల్ ఎదురుకానుంది. టోక్యోలో ఒలింపిక్స్ కాంస్య పతక పోటీలో సింధు 21–13, 21–15 తేడాతో హి బింగ్ జియావోపై సునాయస విజయాన్ని సాధించింది. మరోసారి వీరిద్దరూ తలపడనున్నారు. అయితే గతంతో పోలిస్తే హీ బింగ్జియావో బలంగా ఉంది. 2022 అయితే బింగ్ జియావోపై సింధుకు మంచి రికార్డు ఉంది. వీరిద్దరి పోరులో సింధు 11–9 రికార్డుతో మెరుగ్గా ఉంది.

**చెన్ యు ఫీ ..** ఈ ఒలింపిక్స్ క్వార్టర్ ఫైనల్లో సింధు... చైనాకు చెందిన చెన్ యు ఫీతో తలపడే అవకాశం ఉంది. బింగ్జియావోతో జరిగే మ్యాచ్లో సింధు గెలిస్తే... క్వార్టర్ ఫైనల్లో చెన్ యు ఫీతో తలపడనుంది. చెన్ యు ఫీ ఇండోనేషియా ఓపెన్ను గెలుచుకుని మంచి ఫామ్లో ఉంది. ప్రపంచ ఛాంపియన్ యాన్ సె యంగ్ను కూడా ఓడించి చెన్ యు ఫీ మంచి ఫామ్లో ఉంది. ఫ్రెంచ్ ఓపెన్లో సింధుపై క్వార్టర్ ఫైనల్లో చెన్ యు ఫీ విజయం సాధించింది.

**కరోలినా మారిన్ ..** సింధుకు చిరకాల ప్రత్యర్థి ఎవరైనా ఉన్నారంటే అది కరోలినా మారినే. ఒక వేళ చైనా అడ్డంకులను సింధు అధిగమిస్తే కరోలినా మారిన్ ఎదురు కానుంది. సెమీ ఫైనల్స్లో సింధు.. మారిన్తో తలపడే అవకాశం ఉంది. 2016 ఒలింపిక్స్ ఫైనల్లో పరాజయానికి సింధు బదులు తీర్చుకుంటే మరో పతకం ఖాయమైనట్లే. స్పెయిన్ క్రీడాకారిణి 2018 ప్రపంచ ఛాంపియన్షిప్ ఫైనల్ సహా గత ఆరు మ్యాచుల్లోనూ సింధును ఓడించింది. మారిన్ను ఓడిస్తే సింధు ఖాతాలో పతకం చేరినట్లే. అయితే ఇప్పటికే ఆసాధారణ ఆటతీరుతో ఎన్నో చిరస్మరణీయ విజయాలు సాధించిన సింధు మరోసారి అలాంటి ప్రదర్శనలు చేసి భారత్కు పతకం అందించడం గ్యారెంటీగా కనిపిస్తోంది.

# భారత నిధి– ఈ ధినిది

- భారత్‌కు విశ్వ క్రీడల్లో ప్రాతినిథ్యం వహిస్తోందన్న బాలిక
- 14 ఏళ్లకే ఒలింపిక్స్‌కు వెళ్లిన చిన్నారి
- నీటి కొలనులో దూసుకుపోయే చిచ్చరపిడుగు

ఒలింపిక్స్... ఒక్కసారైనా పాల్గొనాలని... దిగ్గజ ఆటగాళ్ల ప్రదర్శలను కళ్లారా చూడాలని... తమ దేశానికి ప్రాతినిథ్యం వహించాలని ఎందరో అథెట్లు అహోరాత్రులు కనే కల. అయినా ఎన్నో అడ్డంకులు దాటితే కానీ ఒలింపిక్స్లో దేశానికి ప్రాతినిథ్యం వహించడం సాధ్యం కాదు. ట్రయల్స్ అనీ... ఒలింపిక్స్ అర్హత పోటీలనీ.. ఇలా చాలా అడ్డంకులను దాటి ఒలింపిక్స్ కలను సాకారం చేసుకోవాల్సి ఉంటుంది. కానీ ఓ 14 ఏళ్ల బాలిక.. ఇప్పుడు భారత్కు విశ్వ క్రీడల్లో ప్రాతినిథ్యం వహిస్తోంది. నీటి కొలనులో సొర చేపలా దూసుకుపోయే ఈ చిచ్చరపిడుగు ఇప్పుడు పారిస్ ఒలింపిక్స్లో భారత్కు ప్రాతినిథ్యం వహిస్తోంది. పతకం ఆశలు లేకపోయినా.. ఇంత పిన్న వయసులో స్విమ్మింగ్లో ఒలింపిక్స్లో పాల్గొంటున్న ధీనిధి దేశింగు చరిత్ర సృష్టిస్తుందేమో చూద్దాం...

**అతి పిన్న వయస్కురాలు...** పారిస్ గేమ్స్లో భారత్ తరవున బరిలోకి దిగుతున్న అతి పిన్న వయస్కురాలిగా 14 ఏళ్ల ధినిధి దేశింగు రికార్డు సృష్టించింది. టీనేజ్ స్విమ్మింగ్ సంచలనం ధీనిధి దేశింగు... పారిస్ ఒలింపిక్స్లో అరంగేట్రం చేయనుంది. 14 ఏళ్ల ధీనిధి యూనివర్సాలిటీ కోటాలో మహిళల 200 మీటర్ల ఫ్రీస్టైల్ విభాగంలో ఒలింపిక్స్లో భారత్ తరవున బరిలోకి దిగనుంది. అసలు స్విమ్మింగ్ అంటేనే ఇష్టం లేని అమ్మాయి... ఇప్పుడు అదే స్విమ్మింగ్లో భారత్కు ప్రాతినిథ్యం వహించడం వెనక ఎన్నో ఏళ్ల కష్టం ఉంది. అసలు తనకు చిన్నతనంలో స్విమ్మింగ్ పూల్ అంటేనే ఇష్టం ఉండేది కాదని... ఆ తర్వాత అదే లోకంగా మారిపోయిందని ధీనిధి వెల్లడించింది. తనకు స్విమ్మింగ్ పూల్ నీరు నచ్చలేదని, అసలు అందులోకి దిగాలని అనుకోలేదని... తలను నీళ్లలో ముంచాలంటే ఆరంభంలో భయమేసిందని... కానీ వాటన్నింటినీ అధిగమించానని ధీనిధి చెప్పింది. ఆరేళ్ల వయసులో ప్రారంభమైన తన శిక్షణ ఇప్పటికీ ఓ గాడిన పడిందని తెలిపింది. తనను స్విమ్మింగ్ పూల్లోకి దించేందుకు అమ్మానాన్న కూడా అందులోకి దిగారని... వారితో పాటే తాను ఈత కొట్టానని ఆనాటి రోజులను ధీనిధి దేశింగు గుర్తు చేసుకుంది. బెంగుళూరులోని డాల్ఫిన్ ఆక్వాటిక్స్లో శిక్షణ పొందిన ధినిధి.. మొదట తనకు ఈ స్విమ్మింగ్ రూల్స్ ఏమీ అర్థం కాలేదని చెప్పింది. బ్యాక్స్ట్రోక్, బ్రెస్ట్స్ట్రోక్, బటర్ ఫ్లై ఇవేమీ ఆరంభంలో తనకు తెలీదని అన్నారు.

**తక్కువేం కాదు...** జాతీయ క్రీడల్లో ధీనిధి చరిత్ర సృష్టించింది.



అతి పిన్న వయసులోనే రికార్డులపై రికార్డులు సృష్టించింది. నేషనల్ గేమ్స్లో ఏకంగా ఏడు గోల్డ్ మెడల్స్ సాధించి ఆ ఘనత సాధించిన అతి పిన్న వయస్కురాలుగా రికార్డ్ సృష్టించింది. 200 మీటర్ల ఫ్రీస్టైల్ లో ధీనిధి దేశింగు నేషనల్ రికార్డును నెలకొల్పి ఔరా అనిపించింది. గతేడాది జరిగిన ఆసియా క్రీడల్లో కూడా సత్తా చాటి తన ప్రతిభను చాటింది. ఆమె పారిస్ ఒలింపిక్స్లో 200 మీటర్ల ఫ్రీస్టైల్లో కూడా ధీనిది దేశింగు పాల్గొంటుంది.

# ఒలింపిక్స్‌లో తెలుగు తేజం శ్రీజ ఆకుల

- సింగిల్ టైటిల్‌ను గెలుచుకున్న తొలి భారతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణిగా చరిత్ర



ఓ వైపు చదువు, మరోవైపు టేబుల్ టెన్నిస్. ఇలా రెండింట్లోనూ రాణించింది ఓ తెలుగమ్మాయి. ఫిట నెస్ కోసం టీటీలోకి అడుగుపెట్టిన ఆ యువతి ప్రస్తుతం భారత్ తరఫున పారిస్ ఒలింపిక్స్ లో పాల్గొననున్నారు. మరెందుకు ఆలస్యం తెలుగు తేజం ఆకుల శ్రీజ గురించి ఆమె తక్కువగా మాట్లాడుతారు. కానీ ఎప్పుడూ ఆమె విజయాలే ఎక్కువ మాట్లాడతాయి. తెలుగమ్మాయి ఆకుల శ్రీజ డబ్ల్యూటీటీ కంటెండర్ సింగిల్ టైటిల్ను గెలుచుకున్న తొలి భారతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది. ప్రస్తుతం భారత్ తరఫున పారిస్ ఒలింపిక్స్కు పాల్గొననుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో తన గురించి చెప్పుకున్న విశేషాలు ఆమె మాటల్లోనే.

**ఆ ఆత్మవిశ్వాసంతో పారిస్ ఒలింపిక్స్లోకి..**

మా నాన్న ప్రవీణ్ కుమార్ ఇన్సూరెన్స్ సంస్థలో, అమ్మ సాయిసుధ ఎల్ఐసీలో పనిచేస్తున్నారు. అక్క రవళికి రెండేళ్ల క్రితం వివాహం జరిగింది. ప్రస్తుతం ఆమె అమెరికాలో ఉంటోంది. నేను టేబుల్ టెన్నీస్ను ఎనిమిదేళ్లప్పుడు మొదలుపెట్టాను. నిజానికి నాన్నకి ఈ ఆటంటే చాలా ఇష్టం. పాఠశాల స్థాయిలో ఆడేవారు. కానీ ఆర్థికంగా మద్దతు లేక ముందుకు వెళ్లలేకపోయారు. మా అక్క చిన్నప్పుడు చాలా యాక్టివ్గా ఉండేది. దాంతో తనని టీటీలో ప్రోత్సహించారు. మా అక్క రవళి రోజూ ప్రాక్టీస్కు వెళ్లేది. మెడల్స్ గెలిచేది. నేనూ ఆడుతానన్నాను. దానికితోడు నేను చిన్నప్పుడు చాలా నిరసంగా ఉండేదాన్ని. వ్యాధినిరోధక శక్తి కూడా తక్కువే. స్ట్రాంగ్ అవుతాననీ, ఫిట్నెస్ ఉంటుందని, గ్లోబల్ అకాడమీలో మా నాన్న జాయిన్ చేశారు. అలా ఈ క్రీడలోకి ఎంట్రీ ఇచ్చాను. అని శ్రీజ తెలిపారు.

**ఆ రెండింటి మధ్య డైలమా..**

చదువా? ఆటా అనే రెండింటి మధ్య నాకు ఓ డైలమా ఉండేది. పదోతరగతి వరకూ అది అలాగే కొనసాగింది. అయితే 2009లో తొలిసారి నేషనల్ మెడల్ వచ్చినప్పటి నుంచి ఆటవైపు మొగ్గు చూపాను. అమ్మానాన్నలిద్దరూ జాబ్స్ చేయడం వల్ల చాలా కష్టం అయ్యింది. నాన్నకి చాలాసార్లు బదిలీ అయ్యేది. అప్పుడు అమ్మ అన్నీ చూసుకోవాల్సి వచ్చేది. ఆఫీసు మధ్యలో ఇంటికి వెళ్లడం, రావడం జరిగేది. మాకోసం బైక్ నడపడం నేర్చుకుంది. మా అమ్మే టీటీ ప్రాక్టీస్ కు తీసుకెళ్లేది. ఆమె తీసుకొచ్చేది. మా ఇంట్లో తాతయ్య, నానమ్మ ఉండేవారు. అమ్మ మాతో ఉంటే నానమ్మ ఇల్లు చూసుకొనేది.

**కొందరు మమ్మల్ని అలా అనేవారు..**

అమ్మాయిలకు చదువుంటే చాలు ఆటలెందుకని కొందరు అనేవారు. కానీ అక్కా, నేను బాగా చదివేవాళ్లం. మాకు ఏది ఇష్టమో అదే చేయాలని అనుకునేవారు అమ్మానాన్న. మా అమ్మ అయితే మేం చదువులో ఎక్కడా వెనకబడకుండా ఉండేలా చూసుకొనేది. రైల్వేస్టేషన్, ఎయిర్ పోర్టులో కూడా మేము చదువుకొనేవాళ్లం. ఇండియాలో ఎక్కడ టోర్నమెంట్ జరిగినా అమ్మ తోడుగా ఉండేది. నాకు చదువు, టీటీ తప్ప మరో వ్యాపకం లేదు. మా గేమ్స్, చదువు కోసమే అమ్మానాన్నలు తాప త్రయపడేవారు.

**ఆ గేమ్ ఫుల్ ఛాలెంజింగ్..**

2022 కామన్ వెల్త్ గేమ్స్ ఫస్ట్ టైమ్ లైవ్ టెలికాస్ట్ అయిన సమయంలో చాలా భయం వేసింది. ఆ సమయంలో మా ట్రైనర్ గాయత్రి నాకు మానసికంగా ఇచ్చిన శిక్షణ ఎంతో ఉపయోగపడింది. చిన్నప్పటి నుంచి పోడియంపై ఎంతోమందిని చూసేదాన్ని. నేనూ అలా మెడల్ అందుకోవాలని అనుకొనేదాన్ని. టేబుల్ టెన్నిస్లో నా రోల్మోడల్ శరత్ కమల్. అలాగే సచిన్ తెందూల్కర్ , సైనా నెహ్వాల్ అంటే నాకు చాలా ఇష్టం. సోమాజిగూడలో ఉంటూనే కేపీహెచ్బీలో ఉండే కోచింగ్ సెంటర్కు ప్రయాణిస్తుంటారు. లంచ్ తర్వాత మళ్లీ మెట్రో, ఆటోలోనో అకాడమీకి వెళ్తుంటాను. రాత్ర వరకూ ప్రాక్టీస్ చేస్తాను. ఫ్యాషన్, సోషల్ మీడియా పట్ల నాకు పెద్దగా ఇంట్రెస్ట్ లేదు.

**అన్నీ అక్కతో చెప్పుకుంటా..**

తనకు సంబంధించిన అన్ని విషయాల గురించి అక్కతో చెప్పుకుంటా అని శ్రీజ తెలిపింది. వీలుచిక్కినప్పుడల్లా ఇంట్లో వాళ్లతో కూర్చుని మాట్లాడుతుందట. ఇంకా టైమ్ ఉంటే మైథలాజికల్ స్టోరీస్ చదువుతుందట. భజనలు అంటే కూడా శ్రీజకు ఇష్టమట.

**టీవీ చూడటం ఇష్టం లేదు కానీ..**

చిన్నప్పటి నుంచి టీవీ తక్కువ చూసేదాన్ని. 'చక్ దే ఇండియా', 'మేరీకోమ్', 'ఉరీ' లాంటి సినిమాలు చూడటం నాకు చాలా ఇష్టం. అలాగే స్పోర్ట్స్ సినిమాలు కూడా బాగా చూస్తాను. బీకామ్ పూర్తయ్యాక 2017లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఉద్యోగం వచ్చింది. సీనియర్ కేటగిరీలో ఆడటానికి కాస్త బెరుకుగా ఉండేదాన్ని. అయితే కోచ్ సోమనాథ్ ఘోష్ నాకు చాలా సపోర్ట్ చేశారు. డ్రీమ్స్ స్పోర్ట్స్ ఫౌండేషన్ వాళ్లు మెంటల్ ఫిట్నెస్ ట్రైనర్, డైటీషియన్ వంటి సదుపాయాలను నాకు అందించారు.

## మెగా వేలం: కొత్త రూల్స్ ఇవే!




క్రికెట్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐపీఎల్ మెగా వేలంలో కొన్ని నిబంధనలు దాదాపు ఖరారయ్యాయి. జులై 31న ఫ్రాంచైజీలతో ఐపీఎల్ నిర్వాహకులు సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ మీటింగ్ అనంతరం అధికారికంగా కొత్త రూల్స్ను ప్రకటిస్తారు. అయితే మునపటిలా కాకుండా ఈ సారి మెగా ఆక్షన్ భిన్నంగా సాగుతుందని సమాచారం. ప్రముఖ జాతీయ మీడియా ప్రకారం.. కొన్ని ఫ్రాంచైజీలు ఊహించని విధంగా డిమాండ్లు చేశాయి. కనీసం ఆరుగురు ప్లేయర్లకు రైట్ టూ మ్యాచ్ కార్డ్ ఉపయోగించుకునే వెసులుబాటు కల్పించాలని కోరింది. దాంతో పాటు నలుగురు నుంచి ఆరుగురు ఆటగాళ్లను రిటైన్డ్ చేసుకునేలా అవకాశం ఇవ్వాలని పేర్కొంది. అయితే దీనిపై బీసీసీఐ సానుకూలంగా స్పందించలేదు. అలా చేస్తే వేలం చప్పగా సాగుతుందని భావిస్తుంది. కానీ ఫ్రాంచైజీలకు అనుకూలించే కొత్త నిబంధనలు చేర్చనున్నారు. రూ.90 కోట్ల శాలరీ క్యాప్ను రూ.130 నుంచి రూ. 140 కోట్లకు పెంచనున్నారు.

అంటే ఫ్రాంచైజీల పర్సు వ్యాల్యూ భారీగా పెరగనుంది. మెగా వేలాన్ని ప్రతి అయిదేళ్లకు ఒకసారి నిర్వహించాలని కొన్ని ఫ్రాంచైజీలు కోరుతున్నాయి. దీని గురించి సమావేశంలో చర్చించి సానుకూలంగా నిర్వాహకులు స్పందించే అవకాశం ఉంది. అయితే మూడు నుంచి నాలుగేళ్లకు మాత్రమే పెంచే ఛాన్స్ ఉంది. ఇక అయిదుగురు ప్లేయర్లను ఫ్రాంచైజీలు రిటైన్డ్ చేసుకునే అవకాశం ఇవ్వాలని బీసీసీఐ భావిస్తుంది. కానీ రైట్ టూ మ్యాచ్ కార్డ్ (ఆర్టీఎమ్) గురించి ఇప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీని వల్ల కొన్ని సానుకూలతలు, ప్రతికూలతలు ఉండటంతో ఆలోచిస్తోంది. ఆర్టీఎమ్లో పాజిటివ్ ఏంటంటే.. మార్కెట్ విలువకు తగ్గట్లుగా ప్లేయర్కు ధర పలుకుతుంది. ఇక నెగిటివ్ విషయానికొస్తే..కీలకమైన ఆటగాళ్లను తమ జట్టుతో నిలువుకోవాలని ఓ ఫ్రాంచైజీ భావించిన పరిస్థితుల్లో.. ఇతర ఫ్రాంచైజీలు ఉద్దేశపూర్వకంగా ఆ సదరు ప్లేయర్ల ధరను అమాంతం పెంచే అవకాశం ఉంది. 2021 మెగా వేలంలో ఆర్టీఎమ్లు లేవు. కాగా, ఈ నెలాఖరున మీటింగ్ గురించి ఫ్రాంచైజీలకు ఐపీఎల్ సీఈవో హేమింగ్ అమిన్ గురువారం ఉదయం మెసేజ్లను పంపారు.

# క్రైమ్ థ్రిల్లర్.. 'సింబా' ట్రైలర్

'ప్రపంచంలో ఎయిర్ పొల్యూషన్ వల్ల 65 శాతం మంది చనిపోతున్నారు.. అంటే దమ్ము, మందు కంటే.. దుమ్ము వల చనిపోయేది పాతిక రెట్లు ఎక్కువ'.. 'వస్తువులు మనతో మాత్రమే ఉంటాయి.. కానీ మొక్కలు మనతోనే ఉంటాయి..మనతో పాటు పెరుగుతాయి.. మన తరువాత కూడా ఉంటాయి'.. అంటూ అద్భుతమైన డైలాగ్స్‌తో సాగిన సింబా ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంటోంది.



అనసూయ, జగపతి బాబు ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'సింబా'. సంపత్ నంది టీం వర్క్స్, రాజ్ దాసరి ప్రొడక్షన్స్ బ్యానర్ల మీద సంపత్ నంది, దాసరి రాజేందర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. సంపత్ నంది అందించిన ఈ కథకు మురళీ మనోహర్ దర్శకత్వం వహించారు. బుధవారం నాడు ఈ మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. నిర్మాత దాసరి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. 'సంపత్ నంది గారు చెప్పిన పాయింట్ నాకు చాలా నచ్చింది. మా ఇద్దరిదీ ఒకే ఊరు. ఆయన చెప్పిన కథ నచ్చడంతో ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకొచ్చాం. జగపతి బాబు గారు కథ నచ్చడంతో ఓకే అన్నారు. అనసూయ గారు ఎంతో బిజీగా ఉన్నారు. అయినా మా సినిమాను ఓకే చేశారు. సినిమాలో నటించిన నటీనటులందరికీ థాంక్స్. కృష్ణ సౌరభ్ ప్రాణం పెట్టి మ్యూజిక్ ఇచ్చారు. మురళీ గారు ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు. సినిమాకు పని చేసిన టెక్నీషియన్లందరికీ థాంక్స్. లవ్ స్టోరీస్‌తో సినిమాలు వస్తూనే ఉంటాయి. మా సినిమాకు కథే హీరో. ప్రతీ కారెక్టర్ హీరోలానే ఉంటుంది. ప్రకృతిని జాగ్రత్తగా కాపాడుకోవాలి. ముందు తరాల గురించి ఆలోచించండి. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకునేలా ఉంటుంది. ఆగస్ట్ 9న రాబోతోన్న మా చిత్రాన్ని అందరూ థియేటర్లో చూసి సక్సెస్ చేయండి' అని అన్నారు.

# "ఆపరేషన్ రావణ్" అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది

పలాస, నరకాసుర వంటి చిత్రాలతో హీరోగా మంచి పేరు తెచ్చుకున్న రక్షిత్ అట్లూరి నటిస్తున్న కొత్త సినిమా "ఆపరేషన్ రావణ్". ఈ సినిమాలో రాధిక శరత్ కుమార్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని ధ్యాన్ అట్లూరి నిర్మాణంలో న్యూ ఏజ్ సస్పెన్స్ థ్రిల్లర్ గా దర్శకుడు



వెంకట సత్య తెలుగు మరియు తమిళ బాషల్లో రూపొందిస్తున్నారు. సంగీర్తన విపిన్ హీరోయిన్ గా నటిస్తోంది. "ఆపరేషన్ రావణ్" సినిమా ఈ నెల 26వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ ను ప్రముఖ దర్శకుడు మారుతి అతిథిగా హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లిరిసిస్ట్ ప్రణవం మాట్లాడుతూ - మా డైరెక్టర్‌గారు ఈ ఫంక్షన్‌లో ఏదైనా మాటల్లో కాకుండా పాటల్లో చెప్పమన్నారు. ఈ సినిమాలో నేను రాసిన పాటల్లో కొన్ని లైన్స్ మీ ముందు ప్రస్తావిస్తాను. మాటల్లో ఉన్న రీతి బ్రతుకు తీరు ఉంటుందా, చేసిది ఎవ్వరంట చేయించేది ఎవరంట.. ఇలాంటి పదాలతో పాటలు రాశాను. కథలోని సారాన్నే నా పాటలు వ్యక్తీకరించాయి. "ఆపరేషన్ రావణ్" పాటల్లాగే సినిమా కూడా హిట్ కావాలని కోరుకుంటున్నా అన్నారు. డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ - "ఆపరేషన్ రావణ్" సినిమా ఎప్పుడు రిలీజ్ చేస్తున్నారని వెంకట సత్యగారిని అడిగేవాడిని. ఆయన మంచి టైమ్ చూసుకుని చేయాలని అనుకుంటున్నామని అనేవారు. ఈ నెల 26న మంచి డేట్‌కు రిలీజ్‌కు వస్తున్నారు. నేను ఆరు నెలల కిందట ఈ సినిమా చూశాను. చాలా బాగుంది. వాళ్ల అబ్బాయిని హీరోగా పెట్టి వెంకట సత్య గారు థ్రిల్లర్ సినిమాను రూపొందించడం మామూలు విషయం కాదు.

# "క" తెలుగు రైట్స్ ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి సొంతం

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమా "క" తెలుగు స్టేట్స్ రైట్స్ సొంతం చేసుకున్నారు సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి. ఆయన ఈ సినిమాను 12 కోట్ల రూపాయలకు ఎన్ఆర్ఐ బేసిస్ లో హక్కులు తీసుకున్నారు. ఈ సినిమా ఇతర భాషల థియేట్రికల్ నాన్ థియేట్రికల్ రైట్స్ డీల్ దాదాపు 18



కోట్ల రూపాయల దగ్గర క్లోజ్ అయ్యేలా ఉంది. దీంతో 30 కోట్ల రూపాయలపైనే "క" సినిమా ప్రీ రిలీజ్ బిజినెస్ జరగడం విశే షం. "క" సినిమా పట్ల ట్రేడ్ సర్కిల్స్‌లో ఏర్పడిన క్రేజ్ కు ఈ డీల్ నెంబర్స్ నిదర్శనంగా నిలుస్తు న్నాయి. కంటెంట్ ఈజ్ కింగ్ అనే విషయాన్ని ఈ సినిమా మరోసారి ప్రూవ్ చేస్తోంది. "క" సినిమాలో నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచ క్రాస్ ఎంటర్ టైన్ మెంట్స్‌తో బ్యానర్‌పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో నిర్మిస్తు న్నారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ విలేజ్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ కథతో "క" సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమా త్వరలో తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకురాబోతున్నారు.

# 'యావరేజ్ స్టూడెంట్ నాని' రొమాంటిక్ మెలోడీ

మెరిసే మెరిసే సినిమాతో దర్శకుడిగా అరంగేట్రం చేసిన పవన్ కుమార్ కొత్తూరి సక్సెస్ అందుకున్నారు. పవన్ కుమార్ తన రెండో సినిమా 'యావరేజ్ స్టూడెంట్ నాని'తో హీరోగా కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. శ్రీ నీలకంఠ మహదేవ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై పవన్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా ఆగస్ట్ 2న విడుదల కాబోతోంది. పీవీఆర్ ఐనాక్స్ పిక్చర్స్ ద్వారా ఈ చిత్రం థియేటర్లోకి రానుంది.



ఆర్రెడీ సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. గతంలో విడుదల చేసిన కాన్సెప్ట్ పోస్టర్, మోషన్ పోస్టర్, ఫస్ట్ లుక్ పోస్టర్, ఫస్ట్ సింగిల్‌కు సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్‌లోనే తన ఎక్స్ ప్రెషన్స్, పెర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకున్నారు పవన్ కుమార్. ఈ రోజు సెకండ్ సింగిల్ 'ఏమైందో మనసే' అనే పాటను రిలీజ్ చేశారు. పూర్తి రొమాంటిక్ మోడ్‌లో సాగే ఈ మెలోడీ పాటకు కార్తీక్ బి కొడకండ్ల మంచి బాణీని అందించారు. శక్తిశ్రీ గోపాలన్‌గానం వినసొంపుగా ఉంది. కృష్ణవేణి మల్లవజ్జల సాహిత్యం ఆకట్టుకునేలా ఉంది. ఈ పాటలో పవన్, సాహిబా భాసిన్ స్టీమీ కెమిస్ట్రీ అదిరిపోయింది. ఈ చిత్రానికి సజీష్ రాజేంద్రన్ సినిమాటోగ్రఫీ అందించారు.

# రెప్పల్ డప్పుల్ అంటున్న 'మిస్టర్ బచ్చన్'

మాస్ మహారాజా రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'మిస్టర్ బచ్చన్' మ్యూజిక్ ప్రమోషన్లు ఫస్ట్ సింగిల్ సితార్‌కు అద్భుతమైన రెస్పాన్స్ తో చార్ట్ బస్టర్ నోట్‌లో ప్రారంభమయ్యాయి. మేకర్స్ సెకండ్ సింగిల్ రెప్పల్ డప్పుల్‌ను విడుదల చేశారు, ఇది ఫస్ట్ సింగిల్‌కి చాలా డిఫరెంట్‌గా వుంది. రెప్పల్ డప్పుల్ హైలీ ఎనర్జిటిక్ బీట్‌లతో కూడిన



కంప్లీట్ మాస్ నంబర్. మ్యూజిక్ కంపోజిషన్, ట్యూన్‌లో ఈ మాస్ నంబర్‌ను మ్యాసీ బ్లాక్‌బస్టర్‌గా మార్చేలా కంపోజ్ చేశారు మిక్కీ జె మేయర్. ఆర్కెస్ట్రేషన్ అద్భుతంగా వుంది. సింగర్స్ అనురాగ్ కులకర్ణి, మంగ్లీ తమ స్పెషల్ వోకల్స్ తో ఎక్స్ట్రార్డినరీగా పాడారు. కాసర్ల శ్యామ్ లిరిక్స్ ఈ ఎలక్ట్రిఫైయింగ్ డ్యాన్స్ నంబర్ బీట్‌లను పెర్ఫెక్ట్ గా మ్యాచ్ చేశాయి. ఇది ప్రతి మాస్ పార్టీ ప్లేలిస్ట్‌లో ఉండబోతోంది. రవితేజ, భాగ్యశ్రీ బోర్సే డ్యాన్స్ ఫ్లోర్‌ని ఆదర గొట్టారు. ఇన్ఫెక్షియస్ ఎనర్జీతో, వైబ్రెంట్ స్పేస్‌లో సెట్ చేయబడిన డ్యాన్స్ నంబర్ డైనమిక్ బీట్ లతో అదిరిపోయింది. రవితేజ స్మార్ట్‌గా కనిపిం చగా, భాగ్యశ్రీ బోర్సే తన మాస్ స్టెప్పులు, గ్లామ ర్‌తో ఆకట్టుకుంది. ఈ మాస్ బ్లాక్ బస్టర్ కు భాను మాస్టర్ అమెజింగా కొరియోగ్రఫీ చేశారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. అయాంక బోస్ సినిమాటోగ్రాఫర్ కాగా, ప్రొడక్షన్ డిజైన్ బ్రహ్మ కడలి. ఉజ్వల్ కులకర్ణి ఎడిటర్. మిస్టర్ బచ్చన్ ఆగస్ట్ 15న విడుదల కానుంది.



# 'తిరగబడరసామీ' టైటిల్ సాంగ్

యంగ్ అండ్ ప్రామెసింగ్ హీరో రాజ్ తరుణ్ హీరోగా, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎ ఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'తిరగబడర సామీ'. మాల్వి మల్హోత్రా కథానాయికగా నటిస్తోంది. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్ పై మల్కాపురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. యూత్ ని ఆకట్టుకునే రోమాన్స్ తో పాటు ఫ్యామిలీని ఆకర్షించే సెంటిమెంట్, మాస్‌ని అలరించే హై వోల్టేజ్ యాక్షన్, ఎమోషనల్ ఎలిమెంట్స్ తో ఈ చిత్రాన్ని రూపొందించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు మంచి బజ్ క్రియేట్ చేసి సినిమాపై క్యురియాసిటీని పెంచాయి. తాజాగా 'తిరగబడరసామీ' టైటిల్ సాంగ్ ని రిలీజ్ చేశారు మేకర్స్. కంపోజర్ జెబి ఈ సాంగ్ ని పవర్ ఫుల్ గా ట్యూన్ చేశారు. సాయి చరణ్, లోకేశ్వర్ ఈదర, చైతు సత్సంగి వోకల్స్ ఎనర్జిటిక్‌గా వున్నాయి. సుద్దాల అశోక్ తేజ చాలా పవర్ ఫుల్ లిరిక్స్ అందించారు. ఈ సాంగ్‌లో తరుణ్ తరుణ్ మాస్ యాక్షన్ ప్యాక్డ్ అవతార్‌లో కనిపించారు. సెన్సేషనల్ బ్యూటీ మన్నారా చోప్రా ఈ చిత్రంలో ఓ డిఫరెంట్ క్యారెక్టర్‌తో పాటు ఒక స్పెషల్ సాంగ్‌లో అలరించబోతుంది.

# ఆకాష్ జగన్నాథ్‌గా పేరు మార్చుకున్న ఆకాష్ పూరి

డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాధ్ తనయుడిగా పలు సూపర్ హిట్ సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్ట్ గా నటించారు ఆకాష్ పూరి. హీరోగా మారి ఆంధ్రా పోరి, మెహబూబా, రొమాంటిక్, చోర్ బజార్ వంటి విభిన్నమైన సినిమాలతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ యంగ్ హీరో తన పేరు



మార్చుకుంటున్నట్లు సోషల్ మీడియా ద్వారా తెలిపారు. ఇకపై తన పేరును ఆకాష్ జగన్నాథ్ గా పెట్టుకుంటున్నట్లు ఆయన పోస్ట్ చేశారు. కంటెంట్ ఉన్న మంచి కథలతో ప్రస్తుతం పలు క్రేజీ ప్రాజెక్ట్స్ లైనప్ చేసుకుంటున్నారు ఆకాష్ జగన్నాథ్. త్వరలోనే ఆ సినిమాల వివరాలను ఆయన వెల్లడించనున్నారు. ఈ మధ్య ఆర్ సీ ట్రెండ్ సెట్టర్స్ అనే క్లోత్ బ్రాండింగ్‌కు అంబాసిడర్‌గా వ్యవహరించారు ఆకాష్ జగన్నాథ్.

# 'సుందరకాండ' నారా రోహిత్ బర్త్ డే స్పెషల్

హీరో నారా రోహిత్ ప్రస్తు తం వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వంలో తన ల్యాండ్‌మార్క్ 20వ చిత్రం 'సుందరకాండ' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ బ్యానర్‌పై సంతోష్ చిన్నపోళ్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి ఈ ఫన్ ఫిల్డ్ రోమ్-కామ్‌ను నిర్మిస్తున్నారు. నారా రోహిత్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ మేకర్స్ స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌లో నారా రోహిత్ ఇన్నోసెంట్ లుక్స్‌లో కూల్ డ్రెస్‌లో క్లాసీ, ఛార్మింగ్ గా కనిపించారు. బ్యాక్ గ్రౌండ్ చాలా బ్యూటీఫుల్ గా కనిపిస్తోంది. """%చీశీ ఎషశీ వాశీజవ కాశీతీఱవం ాతీవ ఎష్ట్రవ ఝఎవ%" అని పోస్టర్ పై ఉంది. సుందరకాండలో ప్రేమకథ చాలా కొత్తగా ఉంటుంది. పోస్టర్ ద్వారా రివిల్ చేసినట్లుగా ఈ చిత్రం టీజర్‌ను త్వరలో విడుదల చేయనున్నారు. నారా రోహిత్ సరసన విర్తి వాఘని హీరోయిన్‌గా నటిస్తుండగా, శ్రీ దేవి విజయ్ కుమార్, నరేష్ విజయ కృష్ణ, వాసుకి ఆనంద్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# "పురుషోత్తముడు"లో అమ్ములుగా ఆకట్టుకుంటా

రాజ్ తరుణ్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా "పురుషోత్తముడు". ఈ చిత్రాన్ని శ్రీ శ్రీదేవి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై డా.రమేష్ తేజావత్, ప్రకాష్ తేజావత్ ప్రతిష్టాత్మకంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో హాసిని సుధీర్ హీరోయిన్‌గా పరిచయమవుతున్నారు. "ఆక తాయి", "హమ్ తుమ్" చిత్రాలతో ప్రతిభావంత మైన దర్శకుడిగా పేరు తెచ్చుకున్న రామ్ భీమన "పురుషోత్తముడు" సినిమాను రూపొందిస్తు న్నారు. ప్రకాష్ రాజ్, మురళి శర్మ, రమ్యకృష్ణ, బ్రహ్మానందం, ముకేష్ ఖన్నా వంటి స్టార్ కాస్టింగ్‌తో రూపొందిన ఈ సినిమా ఈ నెల 26వ తేదీన ప్రపంచవ్యాప్తం గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. జరిగిన ప్రెస్ మీట్ లో "పురుషోత్తముడు" చిత్ర విశేషాలు తెలిపారు హీరోయిన్ హాసినీ సుధీర్. నేను మహారాష్ట్ర అమ్మాయిని. హీరోయిన్ కావా లనేది నా చిన్నప్పటి కల. ముంబైలో మోడలింగ్ చేశాను. తెలుగు సినిమాలు బాగా చూస్తూ పెరిగాను. అలా తెటలుగు నేర్చుకున్నాను. నాని నా ఫేవరేట్ యాక్టర్. డైరెక్టర్ రామ్ భీమనగారు పురుషోత్తముడు సినిమా ఆడిషన్‌కు పిలిచారు. ఆడిషన్ తర్వాత నన్ను సెలెక్ట్ చేశారు. ఈ సినిమాలో సెలెక్ట్ అయ్యాక ఏడాది పాటు వర్క్ షాప్ లో పాల్గొన్నాను. పురుషోత్తముడు చిత్రంలో నేను అమ్ములు అనే



క్యారెక్టర్ చేశాను. అంతా అమ్ము అని పిలుస్తారు. తనొక బబ్లీ గర్ల్. అందరితో పని చేయిస్తుంటుంది. హీరోతో కూడా పని చేయిస్తుంది. ఈ క్యారెక్టర్‌లో నటించడాన్ని ఎంజాయ్ చేశాను. నాకు తెలుగు మాట్లాడటం వచ్చినా చదవడం రాదు. రాజమండ్రి షెడ్యూల్ కోసం వెళ్లి ఫస్ట్ డే షూట్ లో పాల్గొన్నప్పుడు ఇబ్బంది పడ్డాను. సినిమాలో అంతా సీనియర్స్ కాబట్టి సపోర్ట్ చేశారు. రాజ్ తరుణ్‌తో కలిసి నటించడం హ్యాపీగా ఉంది. సెట్స్‌లో తన సపోర్ట్ అందించేవారు. మా డైరెక్టర్ రామ్ భీమనగారికి థ్యాంక్స్ చెబుతున్నా. మా ప్రొడ్యూసర్స్ మమ్మల్ని అందరినీ ఒక ఫ్యామిలీ మెంబర్స్ లా చూసుకున్నారు. నా మొదటి చిత్రంలోనే చాలా మంది పెద్ద ఆర్టిస్టులతో కలిసి పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నా. ప్రకాష్ రాజ్, రమ్యకృష్ణ లాంటి స్టార్స్ కళ్లతోనే నటిస్తారు. నేనూ అలా నటించాలని అనుకునేదాన్ని. పురుషోత్తముడు సినిమా కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్. మీరంతా కుటుం బంతో వెళ్లి చూడండి. ఈ సినిమాను ఒక ఆడియెన్‌గా చూసినప్పుడు హోల్ సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అనే ఫీల్ కలిగింది. తెలుగు సినిమాల్లో తెలుగు హీరోయిన్స్ తక్కువ మంది ఉన్నారు. తెలుగమ్మాయిని కాకున్నా తెలుగు మాట్లాడుతున్నందువల్ల నన్ను ఇక్కడి అమ్మాయిలాగే చూస్తున్నారు. తెలుగు సినిమాల్లో హీరోయిన్స్‌ను అందంగా చూపిస్తారు. అందుకే నాకు తెలుగు సినిమాలంటే ఇష్టం.

# 'విరాజి' ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది

మహా మూవీస్ మరియు ఎమ్ 3 మీడియా పతాకంపై వరుణ్ సందేశ్ ప్రధాన పాత్రలో ఆద్యంత్ హర్ష దర్శకత్వంలో మహేంద్ర నాథ్ కూండ్ల నిర్మించిన చిత్రం "విరాజి". ఈ చిత్రం ఆగస్టు 2న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈరోజు జరిగిన ఇంటర్వ్యూలో సినిమా హైలైట్స్ తెలిపారు నిర్మాత మహేంద్ర నాథ్ కూండ్ల - మా సంస్థలో నిర్మించిన రెండో చిత్రం విరాజి. వరలక్ష్మి శరత్ కుమార్ తో శబరి సినిమా చేశాం. ఇది పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేశాం. ఇప్పుడు వరుణ్ సందేశ్ హీరోగా విరాజి నిర్మించాం. సినిమా టైటిల్ అనౌన్స్ మెంట్ నుంచి విరాజికి మంచి రెస్పాన్స్ వస్తోంది.



- వరుణ్ సందేశ్ లుక్‌తో పాటు ట్రైలర్‌కు ప్రేక్షకుల ఆదరణ దక్కుతోంది. మా స్నేహితుడు సుకుమార్ ద్వారా దర్శకుడు ఆద్యంత్ హర్ష పరిచయం అయ్యారు. ఆయన కథ చెప్పిన విధానం నన్ను ఆకట్టుకుంది. ప్రతి సీన్ ఆకట్టుకునేలా చెప్పాడు. చెప్పడమే కాదు సెట్‌లో కూడా అంతే బాగా తెరకెక్కించాడు. వరుణ్ సందేశ్ గత సినిమా నింద మంచి రెస్పాన్స్ తెచ్చు కుంది. అది మా విరాజి సినిమాకు అడ్వాంటేజ్ అవుతుందని భావిస్తున్నాం. ముందు హీరో క్యారెక్టర్‌కు ఇద్దరు ముగ్గురు ఆప్షన్స్ అనుకున్నాం. అయితే నాకు హీరోగా నటించి వెళ్లిపోయే వారు మాత్రమే కాకుండా నాకు సినిమా మొత్తం సపోర్ట్ చేసే హీరో కావాలని అనుకున్నాను.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.